
WWW.ninadam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, మార్చి 21, 2025 | సంపుటి - 21 | సంచిక 184 | వెల - 7 | పేజీలు -12 + 8
Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్
### నేటి నుంచి టెన్త్ పరీక్షలు
- ఉదయం 9.30 నుంచి ప్రారంభం
- పక్కాగా ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

వివరాలు 10లో..

# చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్



చత్తీస్ గడ్ రాష్ట్రంలోని దండకారణ్యంలో మరో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గురువారం పొద్దుపోయే నాటికి ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు జరిగిన ఎన్‌కౌంటర్ లో 22మంది మావోయిస్టులు మృతి చెందారు.

- 22 మంది మావోలు హతం
- ఓ జవాను సైతం
- కొనసాగుతున్న కాల్పులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లోని దండకారణ్యంలో గురువారం వేర్వేరుగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీజాపూర్ జిల్లాలో జరిగిన ఘటనలో 18 మంది నక్సల్స్ మృతి చెందగా ఒక జవాను, మరో ఇద్దరు డీఆర్జీ జవాన్లకు గాయాలు కాగా ఓ జవాన్ కూడా మృతి చెందినట్లు వార్తలు వస్తున్నాయి. కాంకేర్ జిల్లాలో కోరోస్ కోడో గ్రామ సమీపంలో జరిగిన మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్– దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు సమావేశమయ్యారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో నక్సల్స్ ఎదురుపడి కాల్పులు చేపట్టగా భద్రతా బలగాల ఎదురు కాల్పులల్లో మావోయిస్టులు హతమయ్యారు. అదే విధంగా కేంకేర్ జిల్లాలోని అడవుల్లో సైతం జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. కాగా ఎదురుకాల్పులు ఇంకా జరుగుతున్నాయని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు అక్కడి భద్రతా అధికారులు తెలిపారు.



### నక్సల్స్ ఏరివేతే లక్ష్యం.. అమిత్ షా

నక్సల్స్ రహిత భారత్ ధ్యేయంగా బలగాలు ఆపరేషన్ చేపట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా చత్తీస్ గడ్ ఎన్‌కౌంటర్‌లో 22మంది మావోయిస్టులు మృతి చెందినట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చిలోగా ముక్త్ భారత్ సాధించే లక్ష్యాన్ని చేరుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

2



## మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

- మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు
- తెలంగాణ ఖ్యాతి.. పర్యాటకానికి మహర్దశ
- ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి వెల్లడి

**హైదరాబాద్, నినాదం:**
హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు.



## బెట్టింగ్ కేసులో టాలీవుడ్ ప్రముఖులు..

2

### రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

- మంచు లక్ష్మి, నిధి అగర్వాల్ పైనా..
- మొత్తం 25 మందిపై మియాపూర్ పీఎస్‌లో కేసు నమోదు
- బెట్టింగ్ ప్రమోషన్ కేసులో కీలక పరిణామం

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

### జిహెచ్ఎంసి ఎన్నికల కేసు కొట్టివేత



2

## పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

- టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు
- తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి.

4



సీఎం పదవి చేపట్టడం కన్నా..

జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు.

- కారుణ్యనియామకాలపై గతంలో నిర్లక్ష్యం చేశారు

## నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి

### జాబ్ క్యాలెండర్‌తో పాటు..కారుణ్య నియామకాలు

- ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మాది
- మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్‌కు పేరుతో పాటు బిజినెస్
- బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,మార్చి20(నినాదం):**

కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు.

▸▸తరువాయి 2లో

## అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు

- విషప్రచారంతోనే బీఆర్ఎస్ అధికారం కోల్పోయింది
- అభివృద్ధి పనుల ముందు విషప్రచారమే గెలిచింది
- ప్రజల పక్షాన కొట్లాడుతున్న కార్యకర్తలు వీరులు
- సూర్యాపేట సభలో కెటిఆర్ ప్రసంగం

2




## హరీష్ రావు,మాజీ డీసీపీ రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత

### ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

2

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.




ప్రతి సందర్భానికి సరిపోయే మిరుమిట్లు గొలిపే ఆభరణాలు

ప్రతి శైలికి మరియు ప్రతి సందర్భానికి అనుగుణంగా అద్భుతంగా రూపొందించబడిన స్టడ్స్ & డ్రాప్స్ మరియు చెవిపోగుల యొక్క అద్భుతమైన సేకరణలను సందర్శించండి. బంగారం, వజ్రాలు మరియు విలువైన రత్నాలను కూర్చి, కాలాలకు అతీతంగా నిలిచిపోయే ఆకర్షణీయమైన సాంప్రదాయ డిజైన్లు మరియు సొగసైన సమకాలీన ఆభరణాలు, బహుముఖ శ్రేణిలో లభిస్తున్నాయి. ప్రతి క్షణాన్ని ప్రకాశింపచేయడానికి మీకు నచ్చినవి ఎంచుకోండి.

ఇంటికి తీసుకెళ్లండి ఉచిత* వెండిని బంగారం బరువుకి సమానంగా
ఆఫర్ ఏప్రిల్ 06, 2025 వరకు మాత్రమే

MALABAR GOLD & DIAMONDS
CELEBRATE THE BEAUTY OF LIFE

*షరతులు వర్తిస్తాయి

హైదరాబాద్: సోమాజిగూడ | కె.పి. హెచ్. బి కాలనీ పిల్లర్ నెం: A 734 | దిల్‌సుఖ్‌నగర్ | ఎ.ఎస్. రావు నగర్ | మెహిదిపట్నం | చందానగర్ | హిమాయత్ నగర్ | కొండాపూర్ | హబ్సిగూడ | కొంపల్లి | చార్మినార్ | కూకట్‌పల్లి పిల్లర్ నెం: A 767 | వనస్థలిపురం | మేడిపల్లి, పీర్జాదిగూడ | ఇప్పుడు టోలిచౌకిలో | 09562 916 916

BUY ONLINE AT: malabargoldanddiamonds.com | ఇండియా | ఆస్ట్రేలియా | కెనడా | యూ కె | యు ఎస్ ఎ | సింగపూర్ | మలేషియా | యు ఎ ఇ | ఖతర్ | కె ఎస్ ఎ | ఒమాన్ | కువైట్ | బహ్రెయిన్

# నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి

మొదటిపేజీ తరువాయి




నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడి పోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడిర చారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండిరగ్ పెట్టొద్దని ఆదే శాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్‌-1, గ్రూప్‌-2, గ్రూప్‌-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటు న్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుం డానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నార న్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొల గొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టి నోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు.. వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకు లాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులో కోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు.

మిస్ ఇండియా పోటీలతో 3వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే..నేను ఇసుక డెలివరీ చేస్తున్నా..జానారెడ్డి లాంటి వారిని అవమా నించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

IN THE COURT OF THE HON`BLE III ADDL. JUNIOR CIVIL JUDGE –CUM - III ADDL METROPOLITAN MAJISTRATE
At: MALKAJGIRI
O.S. No . 233 OF 2025

**Between**:
1. Kasturi Anuradha
2.Kasturi Vineel
3.Kasturi Anudeep
4. Kothakonda Shireesha
... Plaintiffs no. 1 to 4

**AND**
1.The Tahsildar, Kapra Mandal, Medchal-Malkajgiri Dist.
2. ALL CONCERNED.
...Defendants 1 & 2

To,
**All CONCERNED (D2)**

Please take notice that above name plaintiffs have filed the above suit to declare them as Legal Heirs of Late Kasturi Rajanarsaiah, who died intestate on 14-01-2015.The case posted on **08-04-2025**. If anybody having any objection, they are hereby directed to appear before the above mentioned court on the above date i.e **08-04-2025 at 10.30am** either in person or through an Advocate. If failed to appear before the court the matter will be decided as per law.

**//By Order of the Court//**
**LAKSHMI LAW CHAMBERS,**
**Smt. RVSM. LAKSHMI,**
**ADVOCATE & ASSOCIATES**
Flat no.G-1, Road no.4,
Vivekananda Puram Colony,
Sinikpuri,Post –Neredmet
Picode-500094,
PH NO-9550837797

IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L B NAGAR
O.S.No. 231 OF 2025

BETWEEN:
Smt. Nune Sharada & Ors
...PLAINTIFFS
AND
The Tahsildar, Saroor Nagar and Anr.
...DEFENDANTS

To,
Defendant No. 2
All Concerned

NOTICE

Please take notice that, the Plaintiffs, Smt. Nune Sharada & Ors has filed a suit bearing O.S. No. 231 of 2025 on the file of the Hon'ble II Addl. Senior Civil Judge, R.R. Dist. At L.B.Nagar, to declare them as the Legal Heirs of Late Sri. Nune Chandrashekar.
Please take notice that the said matter is posted to 01-05-2025 for appearance and counter, of any interested parties and they are hereby directed to appear either in person or through counsel along with relavant documents, if any, at 10.30 A.M before the Hon'ble II Additional Senior Civil Judge, R.R. Dist. At L.B. Nagar on 01.05.2025, failing which the matter will be heard and decided ex-parte.

SCHEDULE OF PROPERTY

All that residential house bearing H.No. 8-8-246, comprising of Ground + 1 Upper Floor, each admeasuring 1400 Sq. Yds., total admeasuring 2800 Sq.Ft., built on Plot No. B/64 (Southern Part) admeasuring 200Sq.Yds.,equivalent to 167.23 Sq. Mtrs., in Sy. Nos. 250 to 260, 263 to 304, of Karmanghat Village, Saroornagar Mandal, Under L.B.Nagar Municipality, Rangareddy District, Telangana and bounded by:

NORTH: Plot No. B-64/Part
SOUTH: Plot No. 8
EAST: Plot No. 63
WEST: 40'Wide Road

**(By Order of the Hon'ble Court)**
[Counsel For Plaintiffs]
**Sri G. BHARATH REDDY**
Advocate
First floor, Plot. No. 33, Road No.2, Vasthu Colony, Siris Road, L.B.Nagar Hyderabad



## బెట్టింగ్ కేసులో టాలీవుడ్ ప్రముఖులు..

**హైదరాబాద్, నినాదం:**

బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దాదాపు 25 మందిపై సైబారా బాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

## బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట

హైదరాబాద్ :



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు హైకోర్టులో భారీ ఊరట లభించింది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల ప్రచార సమయంలో మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగించారనే ఆరోపణలపై సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ఆయనపై ఛార్జ్‌షీట్ కూడా దాఖలైంది. అయితే, తగిన ఆధారాల్లే వన్న కారణంతో హైకోర్టు ఈ కేసును కొట్టివేసింది. జీహెచ్ఎంసీ ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మత విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారని కొందరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో స్పందించిన సికింద్రాబాద్ మార్కెట్ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి, విచారణ అనంతరం ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేశారు. బండి సంజయ్‌పై నమోదైన కేసు హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా బండి సంజయ్ తరపున న్యాయవాది కోర్టులో వాదనలు విని పించారు. బండి సంజయ్ మత విద్వేషాలను రెచ్చగొట్టారని నిరూపించే ఆధారాలు లేవని న్యాయవాది వాదించారు. ఆధారాలు లేకుండా రాజకీయం చేయడానికి కేసు నమోదయ్యిందని కోర్టుకు వివరించారు. కేవలం రాజకీయ కారణాల రీత్యా ఈ కేసును పెట్టారని, న్యాయపరంగా దీని ఆధారభూతతను పరిశీలించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వాదనలను పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి, బండి సంజయ్‌పై నమోదు చేసిన కేసులో తగిన ఆధారాలు లేవని తేల్చారు. ఎలాంటి నేరపూ రిత ప్రకటనలు లేకుండా కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు వ్యాఖ్యా నించింది.అన్ని వాదనలు పరిశీలించిన తర్వాత, బండి సంజయ్‌పై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. తగిన ఆధారాల్లేకుండా నేరపూరిత ఉద్దేశంతో కేసు నమోదు చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పుపై బండి సంజయ్ అనుచరులు హర్షం వ్యక్తం చేశారు. ఇది రాజకీయ కక్ష సాధింపుకు నిదర్శనమని, న్యాయం గెలిచిందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన మంత్రి సీతక్క

మహబూబాబాద్ : కొత్తగూడ మండలంలో బాలికల గురుకుల పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు వినియోగించు కుని ఉన్నత స్థాయికి ఎదగాలని సీతక్క సూచించారు. వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు- పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కొత్తగూడ మండలకేంద్రంలో చలివేంద్రం ప్రారంభించారు. కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# చత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి

**అడవుల్లో రక్తపుటేరులు**
**భయం గుప్పిట్లో అటవీ గ్రామాలు**

పచ్చని అడవులు రక్తపుటేరులతో ఎరుపెక్కాయి. తుపాకుల తూటాలతో దద్దరిల్లుతున్నాయి. తూటాల చప్పుళ్లు మరోసారి మారుమ్రోగాయి. నెల రోజుల తర్వాత మళ్లీ దండకారణ్యం దద్దరి ల్లింది. రెండు జిల్లాల్లో వేర్వేరుగా జరిగిన ఎన్‌కౌంటర్‌లలో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లోని దండకారణ్యంలో గురువారం వేర్వేరు ఎన్‌కౌంటర్‌లు జరిగాయి. బీజాపూర్- దంతేవాడ జిల్లాల సరిహద్దులోని గంగలూరు ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు సమావేశమయ్యారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలో నక్సల్స్ ఎదురుపడి కాల్పులు చేపట్టగా భద్రతా బలగాల ఎదురుకాల్పులల్లో మావోయి స్టులకు బారీ నష్టం జరిగినట్లు తెలిసింది. అయితే ఈ ఏడాది మావోయిస్టులకు కలిసి రావడం లేదనే చర్చ జరుగుతోంది. ఏడాది మొదటి నుంచి ఇప్పటి వరకు తరచూ దండకారణ్యంలో ఎన్‌కౌం టర్‌లు జరుగడం మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకో వడం జరుగుతోంది. గత నెల రోజుల నుంచి దండకారణ్యంలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకపోవడంతో అటవీ గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.తాజాగా జరిగిన రెండు ఎన్‌కౌం టర్‌లతో మళ్లీ భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటున్నారు. అయితే మావోయిస్టు అగ్రనేతలే టార్గెట్‌గా భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టిన క్రమంలోతరచూ ఎన్‌కౌంటర్‌లు జరుగుతూనే ఉన్నాయి. దండకారణ్యం నుంచి సేఫ్ జోన్‌లోకి అగ్రనేతలు వెళ్లినట్లు గతంలో విస్తృత ప్రచారం కూడా జరిగింది. మళ్లీ ఎన్‌కౌంటర్ జరుగడంతో మావోయిస్టులు ప్రతీకారం కోసమే దండకారణ్యంలో సమావేశం అయ్యారా అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.



# అధికారం పోయినా ప్రజల్లో అభిమానం పోలేదు



**సూర్యాపేట :**

ఓ సింగర్ చెప్పినట్లుగా...అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడిరటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే.. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు.. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచా యతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు.. కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్టు- తిట్టి విషప్ర చారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్.. ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. బండెనక బండి కట్టి.. ఏప్రిల్ 27న వరంగల్ సభకు ప్రజలు కదిలి రావాలి.. అసెంబ్లీ లో జగదీష్ రెడ్డి మంట్లడిరదాంట్లో తప్పులేదు.. స్పీకర్ కు కులం ఆపాదించడం దురదృష్టకరం.. గడ్డం ప్రసాద్ స్పీకర్ కావాలని బీఆర్ఎస్ పోటీ కూడా పెట్టలేదు.. అసెంబ్లీని గాంధీభవన్ తో పోల్చిన ఎంఐఎంపై చర్యలు తీసుకునే దమ్ము కాంగ్రెస్ కు లేదు అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను, జగదీశ్ రెడ్డి పదేండ్లు మంత్రిగా పని చేశాం. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం.. తెలంగాణకు చారిత్రక అవసరం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారు అని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావు, మాజీ డిసిపి రాధాకిషన్ రావుల కేసు కొట్టివేత

పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా.. ఈరోజు హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయిన విషయం తెలిసిందే. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన రెండో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ తెలంగాణ హైకోర్టులో హరీష్ రావు, రాధాకిషన్‌రావు వేసిన పిటిషన్‌పై సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్ట పోలీసులు చేసిన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఎఫ్ఐఆర్‌లో హరీష్‌రావుతో పాటు- రాధాకిషన్‌రా వును నిందితులుగా చేర్చారు. ఇప్పటికే ఇరు వాదనలు పూర్తవడంతో తీర్పును వెలువరించింది న్యాయస్థానం. ఇద్దరిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు కీలక తీర్పును వెల్లడిరచింది. అధికారంలో ఉన్న సమయంలో తన ఫోన్‌ను ట్యాప్ చేసి.. తనను ఇబ్బందులకు గురిచేశారని.. వారి వల్ల తనకు ప్రాణహానీ ఉందంటూ రియల్‌ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ కొంతకాలం క్రితం మీడియాతో మాట్లాడారు. చక్రధర్ ఇచ్చిన సమాచారం, ఆయన ఇచ్చిన ఎవిడెన్స్‌ను ఆధారంగా చేసుకుని పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. కానీ అందులో సరైన ఆధారాలు లేవని హరీష్ రావు తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏక భవించిన హైకోర్టు.. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

## హమాస్‌కు మద్దతుగా సోషల్ మీడియా ప్రచారం

**- అమెరికాలో భారత విద్యార్థి బాదర్ ఖాన్ అరెస్ట్**

వాషింగ్టన్: పాలస్తీనా ఉగ్రవాద సంస్థ హమాస్ తరపున సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్న ఆరోపణలతో భారతీయ విద్యార్థి బాదర్‌ఖాన్ సూరిని అమెరికా భద్రతా అధికారులు అదుపులోకి తీసుకున్నారు. బాదర్ ఖాన్ వాషింగ్టన్‌లోని జార్జ్‌టౌన్ విశ్వవిద్యాలయంలో రీసెర్చర్‌గా ఉన్నారు. సోమవారం అర్ధరాత్రి వర్జీనీ యాలోని ఆయన నివాసం వద్ద ఫెడరల్ ఏజెంట్లు- ఆయన్ని అరెస్టు చేశారు. ఆయన వీసాను కూడా రద్దు చేసినట్లు- యుఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీ-స్ (డిహెచ్ఎస్) తెలిపింది. సోషల్ మీడియాలో హమాస్‌కు మద్దతు ప్రచారం చేయడంతో.. అతన్ని అదుపులోకి తీసుకున్నామని, ఆయన్ని భారత్‌కు పంపించే ప్రయత్నాలు చేస్తున్నట్లు- డిహెచ్ఎస్ స్పష్టంచేసింది. కాగా, తన అరెస్టు, బహిష్కరణపై బాదర్‌ఖాన్ ఇమ్మిగ్రేషన్ కోర్టులో సవాల్ చేశారు.

# మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం

మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వ హించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరు గుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహిం చేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో



చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపం చానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంత రంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగు తుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగ లమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టు-బడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని..మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీ-ల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పెరు ప్రఖ్యాతులతో పాటు- ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నా మని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు, ప్రపంచ స్థాయి పెట్టు-బడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీ-లను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఇవాళ జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారత దేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువ లను బోధిస్తుందని.. భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీ-లు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరి గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శిం చడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీ-లను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL, SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT IBRAHIMPATNAM
O.S.No. 351 of 2025

**Between:**
1. Sirigireddy Varuna Kumari
2. Sirigireddy Lakshmi Prasanthi rep by her G.P.A. Holder S. Sainath Reddy
3. Sirigireddy Sudeepthi
4. Sirigireddy Sainath Reddy

...Plaintiffs No.1 to 4

**AND**
1. The M.R.O. Maheswaram
2. All Concerned

...Defendants.

Whereas the above-named plaintiffs 1 to 4 have filed the above suit for declaration to declare them as legal heirs of the deceased Late Sirigireddy Prabhakar Reddy in respect of suit schedule properties of A and B.

**SCHEDULE OF PROPERTY-A**
All that open plot No.198 admeasuring 200 Sq. yards and Plot No. 199 admeasuring 500 Sq. yards total extent of both plots admea-suring 700 Sq. yards or 585.2 Sq. metres in Survey No. 172/అ, 172/అ/అ, 172/ఇ, 172/ఈ, 172/ఉ situated at Tooprakurdh village and Gram Panchayat Maheswaram Mandal, Ranga Reddy District, Telangana State under the jurisdiction of S.R.O. Maheswaram and Man-dal bounded by: NORTH: Plot No. 197, SOUTH : Layout Road, EAST, Layout Road, WEST Plot Nos. 204 and 205

**SCHEDULE OF PROPERTY-B**
All that property in Survey No. 168 dry land admeasuring Ac. 2.77 cents situated at Vel-durthi village under the jurisdiction of S.R.O. Muddanur, Veerapunayunipalli Mandal, Ka-malapuran Taluk, Kadapa District, Andhra Pradesh State bounded by: NORTH: Land of Sudha Ramamohan Reddy, SOUTH: Land of Sirigireddy Ashok Kumar Reddy EAST: Land of Chanda Sunkamma WEST: Land of Sirigipalli Sulochanamma The person/s who are interested in the above case/matter hereby summoned to appear before the Hon'ble Court in person or by pleader duly instructed and able to answer all the material questions on 24.03.2025 at 10.30 A.M. to answer, sup-port or object the claim of the plaintiffs. Take notice that in default of your appearance the suit will be decided on merits and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Place: Ibrahimpatnam, Date: 15.03.2025
C. VENKATA RAMI REDDY
D. VIJAYA LAKSHMI
Advocates
Flat No.403, Joyash Apartment
Pearl village Road, Masjid Banda,
Kondapur, Hyderabad-500084
Cell No. 9030065635


# త్యాగానికి ప్రతీక రంజాన్...

- మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 20 (నినాదం):** పవిత్ర రంజన్ పండుగ త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని బిఎల్ఎం గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. స్థానిక ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించి, అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఐక్యత, ప్రేమ, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పర్వదినమని అన్నారు. నెల రోజుల పాటు ముస్లిం సోదరులు కఠోర ఉపవాస దీక్షలు చేస్తారని, రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, ముస్లిం సోదరుల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ముస్లిం మత పెద్దలు, పాల్గొన్నారు.




**Muthoot Money**

MUTHOOT MONEY LIMITED
CIN: U65910KL1994PLC008454,
41 4108 A 18, Opp. Saritha Theatre,
Banerji Road, Ernakulam,
Kerala, India, 682018

**GENERAL NOTICE FOR RELOCATION/ SHIFTING OF REGISTERED OFFICE OF THE COMPANY**

This is to notify the General public, Customers, vendors and all stakeholders of Muthoot Money Limited ("the Company"), that the registered office of the Company presently situated at "**41 4108 A 18, Opp. Saritha Theatre, Banerji Road, Ernakulam, Kerala, India, 682 018**" will be shifted or relocated to "**Kurian Towers, 58/1101, 3rd Floor, Banerji Road, Kochi - 682018, Kerala, India**" upon completion of 90 days of this intimation and subject to receipt of approval of the Board of Directors of the Company.

For Muthoot Money Limited
Sd/-
Vishnu K N
Company Secretary

Place : Ernakulam
Date : 20/03/2025


# ఇందిరమ్మ ఇండ్లకు మోకాలడ్డుతున్న కేంద్రం

**కేంద్రం మెలికతో చిక్కు - కేంద్రం రూపొందించిన యాప్ తో సర్వే చేయాలి - జాబితాను తోసి పుచ్చిన కేంద్రం - ఆమోదించాలంటున్న రాష్ట్ర ప్రభుత్వం**

**కోదాడ, నినాదం:**
రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు గ్రహణం పట్టుకున్నది. ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆ ఇండ్ల నిర్మాణాలకు కేంద్రం మోకాలడ్డుతున్నది. ఇప్పటికే ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం.. ప్రధాన మంత్రి ఆవాస్ యోజనపథకం నిధులపై భారీ ఆశలు పెట్టుకున్నది. కానీలబ్ధిదారుల ఎంపిక విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం, చేపట్టిన ప్రక్రియను కేంద్రం అంగీకరించడం లేదు. దీంతో రాష్ట్రంలో పేదల ఇళ్లకు సంబంధించిన ఇందిరమ్మ పథకం అమలు విషయంలో కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మళ్లీ పేచీ నెలకొంది. గ్రామీణ ప్రాంత ఇళ్లకోసం అందిన సుమారు 30 లక్షల దరఖాస్తులపై సర్వే చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. 23 లక్షల దరఖాస్తుదారులను అర్హులుగా గుర్తించి, జాబితా సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో ఒక్కొక్క నియోజకవర్గానికి మొదటి విడతగా 3500 గృహాలను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తుల తో పాటు ఆ తర్వాత వచ్చిన దరఖాస్తులను కూడా విచారణ చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. .

**కేంద్రం తీరుతో అయోమయంలో రాష్ట్ర ప్రభుత్వం...**
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 గృహాల చొప్పున మంజూరు చేసిన సంగతి తెలిసిందే. పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా గ్రామాలను ఎంపిక చేసి ధ్రువీకరణ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 71 మండలాలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు, నల్లగొండ జిల్లాలో 31 మండలాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలు ఉన్నాయి. గ్రామాల విషయానికొస్తే సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామాలు ఉన్నాయి. ఒక్కొక్క మండలంలో ఒక్కొక్క గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి గాను లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వము ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి సంబంధించి మెలిక పెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వము డిఫెన్స్ లో పడింది. కేంద్ర ప్రభుత్వము రూపొందించిన యాప్ తో సర్వే చేస్తేనే వివరాలు తీసుకుంటామని స్పష్టం చేసింది. తిరిగి సర్వే చేసి వివరాలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. కేంద్రం నిబంధనల మేరకే సర్వే చేశామని రాష్ట్ర ప్రభుత్వము అంటుంది. పంపిన జాబితాను ఆమోదించాలని కోరుతుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం మెలిక పెట్టి కూర్చోవడంతో ఒకవైపు ప్రభుత్వము మరోవైపు లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు.

**కేంద్రం నిధులు ఇవ్వకుంటే పనులు ముందుకు సాగినట్లే...**
కేంద్ర ప్రభుత్వము ఇవ్వాల్సిన నిధులు మంజూరు చేయకపోతే రాష్ట్రమే భరించాలి. రాష్ట్ర ప్రభుత్వము ఒక్కొక్క ఇందిరమ్మ గృహానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. కానీ కేంద్ర నిధులు రాకుంటే పథకం ముందుకు సాగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వము దరఖాస్తుదారులను పలు కేటగిరీలుగా విభజించారు. స్థలం ఇల్లు లేనివారు ఎల్1, సొంత భూమి లేని వారు ఎల్2, అద్దె ఇంట్లో ఉన్న వారిని ఎల్3 గా నిర్దేశించారు. మొదట ఎల్ 1 వారిలో అర్హులను ఎంపిక చేయాలి. వారి వద్దకు ఎంపీడీవో తాసిల్దార్ పురపాలక కమిషనర్ వివిధ అధికారులు నేరుగా వెళ్లి మరోసారి వివరాలు సేకరించాలి. నేటికీ ఈ అంశంపై ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ఎంపికైన ఎల్1 జాబితాలో ఉన్న లబ్దిదారులు స్పష్టత కోసం ఎదురుచూస్తున్నారు.



**జిల్లా వ్యాప్తంగా 3,09,062 మంది దరఖాస్తు...**
సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు 23 మండలాలు 475 గ్రామాలు ఉన్నాయి. ప్రజా పాలనలో 3,09,062 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామ సభల్లో 28,225 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కొక్క మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా 23 మండలాల్లో 4,140 మంది లబ్దిదారులను ఎంపిక చేశారు. అదేవిధంగా నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో కూడా లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగింది. ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వము పెట్టిన మెలికతో ఇందిరమ్మ గృహాల పరిస్థితి ముందుకు సాగుతుందా ఈ విషయంలో ప్రభుత్వము చొరవ తీసుకొని నమస్య పరిష్కారానికి కృషిచేసి లబ్దిదారులకు న్యాయం జరిగేలా చేస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్)**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**పేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ కృషి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, (నినాదం):** మెదక్ జిల్లాకు చెందిన రామ గౌడ్ గుండె సమస్యపై పద్మావతి హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి గారితో కలిసి తార్నాక లోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో రామ గౌడ్ గారికి అందజేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు సహాయం అందజేయడం జరుగుతోంది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి అందేలా కృషి చేస్తాం. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదలకు అవసరమైన సమయంలో తగిన సహాయం చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది" అని పేర్కొన్నారు.


## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**మండల విద్యాధికారి మంతెన హేమలత**

జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్): జమ్మికుంట మండల కేంద్రంలో నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నందున అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు. జమ్మికుంట మండల కేంద్రంలో 10వ తరగతి విద్యార్థులు నేటి నుండి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారని ఆరు సెంటర్లలో1048 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు. జడ్.పి. హెచ్.ఎస్ బాయ్స్ స్కూల్లో 240 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో190, ఆబాది జమ్మికుంట లో 180 మంది, శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయంలో 230 మంది, మాస్టర్స్ ఎస్వి ఇంగ్లీష్ మీడియం లో165, వావిలాల ఉన్నత పాఠశాలలో 43 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు త్రాగునీటి వసతి ,విద్యుత్ సౌకర్యం, వైద్య సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని విద్యార్థులందరూ సకాలంలో పరీక్షలకు హాజరై పరీక్షలు బాగా రాయాలని ఆమె కోరారు.

# ప్రత్యేక గ్రామపంచాయతీగా అజ్మీర తండా

- గత ప్రభుత్వంలో ఏర్పడ్డ కొత్త గోల్ తండా, పాలవరం తండాలు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నూతనంగా ఏర్పడ్డ అజ్మీర్ తండా
- కొన్ని ఏండ్లు గిరిజన కల నెరవేర్చిన కాంగ్రెస్ సర్కార్
- ప్రభుత్వం నిర్ణయంతో ప్రత్యేక పాలన దిశగా అజ్మీర తండా
- ప్రస్తుతం అనంతగిరి మండలం గ్రామాల సంఖ్య 20




**కోదాడ,నినాదం:**
మా పాలన మేము కొనసాగిస్తాం మాకు అధికారం ఇవ్వండి అని వాళ్ళు పలుమార్లు విజ్ఞప్తులు చేసిన గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ కాలం మారింది కొట్లాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో తమ పాలన తాము కొనసాగించుకునేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేసి గిరిజన బిడ్డలు స్వయంపాలన కొనసాగించే దిశగా అడుగులు వేయిస్తున్నాడు. గత ప్రభుత్వంలో ప్రత్యేక తండాలుగా అనంతగిరి మండలంలోని,కొత్త గోల్ తండా, పాలవరం తండా లు ప్రత్యేక పాలనలో అభివృద్ధి పథంలో ఈ తండాల దూసుకెళుతూ ఉండడంతో గిరిజనులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ప్రస్తుతం ఈ తండాలకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ప్రత్యేక చొరవ చూపి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు, ప్రభుత్వం నుండి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయిస్తున్నారు.ఎమ్మెల్యే కోటాలో, ఎన్ఆర్ఈజీఎస్ వచ్చే నిధులలో సదరు తండా సర్పంచులకు ప్రత్యేక చొరవ చూపుతో తండాలను మరింత అభివృద్ధి చేస్తున్నారు. నూతన తండాలతోపాటు గతంలో ఉన్నటువంటి తండాలు బోజ్జగూడెం తండా, కొత్తగూడెం తండా ల పై కూడా ప్రత్యేకమైన దృష్టి సారించి మరింత అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకున్నారు.

**నెరవేరిన గిరిజనుల కల...**
గత కొంతకాలంగా అజ్మీర్ తండా ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడాలని ప్రతిపాదనలను గిరిజనలు కలగన్నారు. గత ప్రభుత్వంలో కూడా పలుమార్లు గిరిజనులు విన్నవించుకున్నప్పటికీ వారికి ప్రత్యేక గ్రామపంచాయతీగా అవకాశం దక్కలేదు. గత ప్రభుత్వంలో మండలంలో రెండు తండాలు ఏర్పడిన నేపథ్యంలో అజ్మీర్ తండాను కూడా గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తారని అందరూ అనుకున్నారు. కానీ ప్రభుత్వం అజ్మీర తండా ప్రజల ప్రతిపాదనను పక్కకు పెట్టేసింది. దీంతో ఇప్పట్లో ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు కాదేమోనని గిరిజనలు అనుకున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి కల నెరవేరింది. ఖానాపురం గ్రామపంచాయతీ నుండి వీడి ప్రస్తుతం అజ్మీర తండ స్వతంత్ర గ్రామపంచాయతీగా ఏర్పడింది. ప్రస్తుతం అజ్మీర తండా జనాభా 450కు పైగా ఉంది.అజ్మీర తండా నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడడంతో ప్రస్తుతం అనంతగిరి మండలంలో 20 గ్రామాలకు సంఖ్య చేరింది. ప్రత్యేక గ్రామ పంచాయతీగా అజ్మీర్ తండా ఏర్పడడంతో ప్రస్తుతం ఖానాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి అక్షయ తేజ అజ్మీర్ తండాకు ఇన్చార్జి కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని ఖానాపురం గ్రామం నుండి ఒకరిని ప్రస్తుతానికి నియమించారు. ప్రభుత్వం నుండి మంజూరయ్యే నిధులను అజ్మీర తండాకు ప్రత్యేకంగా కేటాయిస్తున్నారు. త్వరలోనే నూతన అంగనవాడి భవనాన్ని ఏర్పాటు చేయనున్నారు. తను స్థానిక సంస్థల ఎన్నికల ముగిసిన తర్వాత నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన అనంతరం పూర్తిస్థాయిలో కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి.

**ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్న ఆశావహులు...**
ప్రభుత్వం త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో తండాలలో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంది. మిగతా గ్రామాలలో రిజర్వేషన్ ఖరారు కానపటికి తండాలలో మాత్రం రిజర్వేషన్ తప్పనిసరిగా ఎస్టీ రిజర్వేషన్ అవుతుంది. కాబట్టి తండాలలో ఆశావాహులు ఇప్పటికే తమ ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. నూతనంగా ఏర్పడిన అజ్మీర తండాలో కూడా ఎన్నికల కొలహలం ప్రారంభమైంది. ఎన్నికలలో గెలవాలంటే ప్రధాన పార్టీల నుండి సహకారం తప్పనిసరి. ఇప్పటికే కొంతమంది నాయకులు ప్రధాన పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం

**మహేశ్వరం, మార్చి 20 (నినాదం న్యూస్)**




రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన పాలాది పంతుల మురళయ్య నిన్న రాత్రి మృతి చెందారు తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ & తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ గారు జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ అన్న దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే రూ.3 వేలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొక్తాల జంగయ్య గౌడ్, మాజీ సర్పంచ్ బేగరి రాములు, యాదవ సంఘం అధ్యక్షులు నిదురం యాదయ్య, శేఖర్ యాదవ్, కటికేల మల్లేష్ యాదవ్,వనం నరసింహ, నిదురం అశోక్ యాదవ్, బంగరిగళ్ల అఖిల్, వడ్డే గురువయ్య పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ బిల్లును ఆమోదించడం అభినందనీయం: పొన్నం దేవరాజ్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయం వద్ద న్యాయవాదుల సంబురాలు**

**ఎల్బీనగర్, నినాదం:**



బీసీలకు 42 శాతం బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, ఆమోదించడం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడాన్ని హర్షిస్తూ గురువారం ఎల్బీనగర్ లోని రంగారెడ్డి జిల్లా కోర్టుల సముదాయాల ప్రాంగణంలో న్యాయవాదులు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం దేవరాజ్ గౌడ్ మాట్లాడుతూ 42 శాతం బీసీలకు విద్య, ఉద్యోగ, రంగాల్లో అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. అందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా రమేష్, బొడ్డు భిక్షపతి గౌడ్, శంకరయ్య, భిక్షమయ్య, బర్ల సునీత, కేరిత్, అనసూయ, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


**बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda** — **సికింద్రాబాద్ బ్రాంచ్**
నెం. 1, గ్రౌండ్ ఫ్లోర్ నందనవనం ఛాంబర్స్, 2-64/1, పార్క్ లేన్, సిటిసి ఎదురుగా, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003.

**సంక్షిప్త వాహన ఇ-వేలము ప్రకటన**
దిగువ తెలియజేయబడిన రుణగ్రహీతల వైఫల్యము కారణముగా పార్టీలచే అమలు చేయబడిన కుదువ ఒప్పందం ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, దిగువ తెలియజేసిన కుదువ పెట్టబడిన మోటార్ వాహనమును బ్యాంక్ వారు తిరిగి స్వాధీనము చేసుకోవడమైనది/జప్తు చేయడమైనది మరియు అట్టి వాహనమును "ఏది ఎక్కడ ఏలా ఉన్నదో అది అక్కడ అలా" మరియు "ఏది ఏలా ఉన్నదో అది అలా" ప్రాతిపదికన వేలము వేయబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు & చిరునామా/రుణ ఖాతా నెం. | మొత్తం బకాయి | వాహనము వివరణ | రిజర్వు ధర | బయానా మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | బానోత్ సంతోషి చిరంజిలాల్, ఇం.నెం. 2-9-125, సమాద్ చౌరస్తా, బాలయ్య క్లినిక్ ప్రక్కన, భువనగిరి, నల్గొండ-508116. | మొత్తం బకాయిలు: రూ. 11,36,328.96 + వడ్డీ, ఇతర అనుషంగిక ఖర్చులు వగైరా. (రికవరీ ఏవైన ఉంటే అది తీసివేయగా) | Vehicle Type: MOTOR CAR (MUV) Vehicle Make & Model: KIA CARENS SMART STREAM G1.5 6MT PRESTIGE 7 STR BSVI FUEL: PETROL REG. NO. TS30K0979 CH. No: MZBGC814LNN063874L E. No: G4FLNV441086 Model/Date of Registration: 07/01/2023 Colour: SPARKLING SILVER MFG Month/Year: 11/2022 | రూ. 10,00,000/- (రూపాయలు పది లక్షలు మాత్రమే) | రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే) |
| | | | | కనీస బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే) | |

ఖాతా పేరు: న్యూ ఇంటర్మీడియటరీ అకౌంట్, ఖాతా నెం. 66550015181219, IFSC కోడ్: BARB0SECUND (Fifth letter- ZERO), బ్యాంక్ & బ్రాంచ్ పేరు: బ్యాంక్ ఆఫ్ బరోడా, సికింద్రాబాద్ బ్రాంచ్.

ఆన్‌లైన్ విధానం ద్వారా వాహనము వేలము: https://bob.auctiontiger.net/ఇ-వేలము తేదీ/రోజు/సమయం: 22.04.2025, మంగళవారము మ. 02.00 గం.ల నుండి సా. 04.00 గం.ల వరకు, బిడ్ దాఖలు కొరకు ఆఖరి తేది: 21.04.2025, సోమవారము సా. 04.00 గం.లలోగా, ఔత్సాహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు వాహనమును తేది: 20.04.2025, ఆదివారము ఉ. 10.30 గం.ల నుండి సా. 05.00 గం.లలోగా (మెస్సర్స్ బ్రైట్ సెక్యూరిటీస్ అండ్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ లిమిటెడ్, ప్లాట్ నెం. 480, రోడ్ నెం. 5ఎ, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, 9989894455 పార్కింగ్ యార్డు వద్ద) తనిఖీ చేసుకొనవచ్చును. ఆన్‌లైన్ వేలం ప్రాసెస్ కొరకు అధీకృత అధికారి, ఫోన్ నెం. +91 7993316567 వారిని సంప్రదించవలెను.

**ఇ-వేలము అమ్మకము యొక్క నియమనిబంధనలు:**
1) ఎటువంటి కారణము తెలపకుండా అన్ని లేదా కొన్ని ఆఫర్(లు) లేదా బిడ్(లు)లను స్వీకరించవచుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 2) ఎటువంటి కారణము తెలపకుండా ఇ-వేలమును నిర్వహించుటకు/వాయిదావేయుటకు/రద్దుచేయుటకు బ్యాంక్ ఆఫ్ బరోడా వారికి పూర్తి హక్కులు కలవు. 3) అధీకృత అధికారి తెలిపిన సమాచారం మేరకు వాహనముపై ఎటువంటి ఇతర భారములు లేవు అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు వాహనముపై తాకట్టు రుణములు, టైటిల్‌కు సంబంధించి వారంతటా వారే క్షుణ్ణంగా విచారించుకొని & తనిఖీ చేసుకొని & తృప్తి చెందవలెను (వివరణాత్మక నియమనిబంధనల కొరకు https://bob.auctiontiger.net కు రిఫర్ చేయవలెను).

తేది: 20.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



**TATA** — **టాటా క్యాపిటల్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: 11వ అంతస్తు, టవర్-ఎ, పెనిన్సుల బిజినెస్ పార్క్, గణపత్‌రావ్ కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013, ఇండియా
CIN No. U65990MH1991 PLC060670

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద దిగువ తెలిపిన తేదీ గల డిమాండ్ నోటీస్ ఇప్పటికే [illegible] ఇచ్చిన వివరాల ప్రకారం సంబంధిత నోటీసు ఇచ్చిన తేదీ నుండి 60 రోజులలోగా రుణగ్రహీత(ల)/సహ-రుణగ్రహీత(ల)/హామీదారు(ల)ను (వీరందరు సింగులర్‌గా లేదా కలిపి "ఒబ్లైజర్స్")ను సంబంధిత డిమాండ్ నోటీస్‌లో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా కోరారు. సదరు నోటీసుల యొక్క కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ A.D. ద్వారా పంపబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద లభిస్తాయి మరియు సదరు ఒబ్లైజర్(లు) వారికి అవసరమైతే సంబంధిత కాపీని దిగువ సంతకందారు నుండి ఏ పనిరోజునైనా సాధారణ కార్యాలయ పనివేళలలో పొందవచ్చును.
పైన తెలిపినదానికి సంబంధించి మరోసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా సదరు ఒబ్లైజర్(లు) సంబంధిత నోటీసుల తేదీ నుండి 60 రోజులలోగా వారిపేర్లకు ఎదురుగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని సదరు ఒబ్లైజర్(ల)చే అమలుచేయబడిన రుణ ఒప్పందం మరియు ఇతర డాక్యుమెంట్లు/రైటింగ్స్ ఏమైనా ఉంటే వాటితో చదవబడుతూ చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా వసూళు అయ్యే తేదీ వరకు దిగువ కాలం (డి) లో పేర్కొన్న సంబంధిత తేదీల నుండి దిగువ వివరించిన విధంగా తదుపరి వడ్డీతో పాటు TCL కు చెల్లించవలసిందిగా కోరడమైనది. రుణం తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/లను వరుసగా సదరు ఒబ్లైజర్(ల)చే TCL కు తనఖా పెట్టడం జరిగింది.

| రుణ ఖాతా నెం. (ఎ) | ఒబ్లైజర్(ల)/చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) పేరు (బి) | దిగువ తెలిపిన తేదీ నాటికి* రావాల్సిన పూర్తి బకాయి మొత్తాలు (రూ.) (సి) | డిమాండ్ నోటీస్ తేదీ మరియు ఎన్‌పిఎ తేదీ (డి) | తనఖా ఆస్తుల వివరణ (ఇ) |
|---|---|---|---|---|
| ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ లోన్ సంప్రదించు నెం. 21862299 | 1. మెస్సర్స్ విధిట్రానిక్ ఐఎన్‌సి (రుణగ్రహీత/తనఖాదారు) 2. శ్రీ పంకజ్ గుప్త (ప్రొప్రైటర్/ అధీకృత సంతకందారు) | తేది: 28.02.2025 నాటికి రూ. 64,67,972.10 (రూపాయలు అరవై నాలుగు లక్షల అరవై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు మరియు పైసలు పది మాత్రమే) | 18.03.2025 & 08.01.2025 | (క్రింద షెడ్యూల్ ఎలో మరింత వివరముగా తెలిపినారు) |

* పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీస్‌లలో మరింత వివరంగా పేర్కొన్న విధంగా రేటు వంతున అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా వసూళు అయిన తేదీ వరకు ఖర్చు చేసిన అనుషంగిక వ్యయాలు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. ఒకవేళ సదరు ఒబ్లైజర్(లు) పైన తెలిపిన విధంగా TCLకు చెల్లించడంలో విఫలమైతే సదరు ఒబ్లైజర్(లు) చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రతినిధులు, వ్యయాలు మరియు పరిణామాలపై పూర్తి రిస్క్‌పై వర్తించు రూల్స్ మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(ల)/స్థిరాస్తి(ల)పై TCL వారు ముందుకు సాగుతారు.
TCL యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(ల)/ స్థిరాస్తి(ల)ను బదిలీ చేయుట నుండి సదరు చట్టం క్రింద సదరు ఒబ్లైజర్(లు)/చట్టబద్ధ వారసుడు(లు)/చట్టబద్ధ ప్రతినిధి(ల)లు నిషేధించబడినారు. చట్టంలోని నిబంధనలు మరియు అందులో చేయబడిన రూల్స్‌ను ఉల్లంఘించిన లేదా ఉల్లంఘించుటకు ప్రయత్నించిన ఏ వ్యక్తికి అయినా చట్టం క్రింద తెలిపిన విధంగా కారాగార శిక్ష విధించబడును మరియు/లేదా జరిమానాకు బాధ్యులు అవుతారు.

**షెడ్యూల్**
తేది: 28 నవంబర్, 2022న ఎక్విప్‌మెంట్ ఫైనాన్స్ కొరకు తనఖా ఒప్పందం సహిత రుణము క్రింద మెస్సర్స్ విధిట్రానిక్స్ ఐఎన్‌సి ద్వారా తనఖాపెట్టిన ఆస్తుల/ మెషినరీల వివరణ

| క్ర. సం. | వర్కింగ్ క్యాపిటల్/ కొనుగోలు కొరకు అవసరమైన ఫైనాన్స్‌కు సంబంధించి | తయారీ/ మోడల్ | సీరియల్ నెం. | తయారీ సం॥ | మీటర్ రీడింగ్ గంటలు | అమ్మకందారు పేరు & చిరునామా | ఆస్తుల ధరలు | డెలివరీ చేయుటకు అంచనా తేది |
|---|---|---|---|---|---|---|---|---|
| | 78.35 లక్షలు | మెస్సర్స్ కట్టింగ్ సిస్టమ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్/ ఫైబర్‌లైట్ 3015 | CHD/ 22000078 | 31.01.2023 | | మెస్సర్స్ కట్టింగ్ సిస్టమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్/ ప్లాట్ నెం. 58, ఫేజ్-3, ఎపిఐఐసి ఇండస్ట్రీయల్ పార్క్, చర్లపల్లి, హైదరాబాద్ | 97.94 లక్షలు | |

తేది: 19.03.2025 — టాటా క్యాపిటల్ లిమిటెడ్ కొరకు
ప్రదేశము: ముంబయి — సం/- అధీకృత అధికారి



**ADITYA BIRLA CAPITAL** PROTECTING INVESTING FINANCING ADVISING — **ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్ : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వీరవల్, గుజరాత్-362266
కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లన్ కాంప్లెక్స్, హబ్ మాల్ దగ్గర, గోరేగావ్(ఈస్ట్), ముంబయి-400063 ఎంహెచ్.

**డిమాండ్ నోటీసు**
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో (ది రూల్స్)తో చదువబడుతూ సెక్షన్ 13(2) క్రింద
**ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ (ABFL)** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదువబడుతూ చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(ల)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులను జారీ చేయడమైనది. సదరు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్‌ను నివారిస్తున్నారని దిగువ సంతకందారుకు తెలిసింది. అందువలన రూల్స్ ప్రకారం నోటీసు సర్వీస్‌ను అతికించడం జరిగింది మరియు పత్రికలో ప్రచురించడమైనది. డిమాండ్ నోటీసు(ల) యొక్క అంశాలు దిగువ తెలుపబడియున్నవి.
పైన తెలిపిన దానికి సంబంధించి సదరు రుణగ్రహీతలచే అమలు చేయబడిన ఏవేని ఇతర డాక్యుమెంట్లు/ రైటింగ్స్ మరియు రుణ ఒప్పందంతో చదువబడుతూ కాలం (డి)లో దిగువ తెలిపిన సంబంధిత తేదీల నుండి చెల్లింపు మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు దిగువ వివరించబడిన విధంగా తదుపరి వడ్డీతో పాటు వారి సంబంధిత పేర్లకు ఎదురుగా పేర్కొన్న మొత్తాన్ని సంబంధిత నోటీసు/ల తేది నుండి 60 రోజులలోగా ABFLకు చెల్లించవల్సిందిగా సదరు రుణగ్రహీత(లు)/ చట్టబద్ధవారసు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరోసారి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది. రుణము తిరిగి చెల్లింపునకు సెక్యూరిటీగా సదరు రుణగ్రహీతలచే ABFLకు దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు) తనఖా పెట్టబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(ల) పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు తేది & ఎన్‌పిఎ తేది | స్థిరాస్తి యొక్క వివరణ |
|---|---|---|---|
| 1. | **1. శ్రీ ప్యార్సాని భరత్ కుమార్** తండ్రి చంద్ర శేఖర్ ప్యార్సాని, ఇం.నెం.1-2-116/1/ఎ/11, శ్రీ కృష్ణ కాలనీ, బుద్వేల్, రాజేంద్రనగర్, కృష్ణ దేవాలయం దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి- పిన్‌కోడ్- 500030 సిటీ- హైదరాబాద్. **మరియు** 1-2-116/1/ఎ/11, శ్రీ కృష్ణ కాలనీ, బుద్వేల్, రాజేంద్రనగర్, రాజేంద్రనగర్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ - 500030. **2. మెస్సర్స్ లక్ష్మి వెజిటబుల్స్ సప్లయర్,** దాని ప్రొప్రైటర్ ప్యార్సాని భరత్ కుమార్, ఇం.నెం.1-2-116/1/ఎ/11, శ్రీ కృష్ణ కాలనీ, బుద్వేల్, రాజేంద్రనగర్, కృష్ణ టెంపుల్ దగ్గర, హైదరాబాద్, -పిన్‌కోడ్-500030 సిటీ-హైదరాబాద్. **3. శ్రీమతి ప్యార్సాని లత** భర్త ప్యార్సాని శేఖర్, ఇంటి నెం. 1-2-116/1/ఎ/11, శ్రీ కృష్ణ కాలనీ, బుద్వేల్, రాజేంద్రనగర్, కృష్ణ ఆలయం దగ్గర, హైదరాబాద్, -పిన్‌కోడ్- 500030 నగరం- హైదరాబాద్. అలాగే, 1-2-116/1/ఎ/11, శ్రీ కృష్ణ కాలనీ, బుద్వేల్, శ్రీ కృష్ణ ఆలయం, రాజేంద్రనగర్, కె.వి. రంగారెడ్డి రాజేంద్రనగర్, తెలంగాణ- 500030 **Loan Ac No.: ABFLHYDDSB0000104890 and ABHYDSTS000000512551** | 11.03.2025 & 05.03.2025 — రావల్సిన బకాయి మొత్తం — తేది : 11.03.2025 నాటికి రూ. 41,67,003.46 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ సర్కిల్, జిహెచ్ఎంసి బుద్వేల్ గ్రామంలో గల 100 చ.గ.లు లేదా 83.6 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంలో సర్వే నెం.430లో ఖాళీ ప్లాట్ నెం.11/భాగము (తూర్పు భాగము) యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 15' వెడల్పు రోడ్, దక్షిణం :ప్లాట్ నెం.8, తూర్పు :ప్లాట్ నెం.10, పడమర : ప్లాట్ నెం.11/ భాగము (పడమటి భాగము. ఆస్తి యజమాని: పి.లత |

పైన తెలిపిన తేదీ గల సంబంధిత డిమాండ్ నోటీసులో మరింత వివరముగా తెలిపిన విధంగా రేటు వంతున తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతో పాటు చెల్లింపు తేది మరియు/ లేదా వసూలయ్యే తేది వరకు అయిన ఖర్చుచేసిన అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన వాటితో చెల్లించవలెను. పై తెలిపిన విధంగా రుణగ్రహీత ABFL కు చెల్లించడంలో విఫలమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు రూల్స్ క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధవారుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల) యొక్క వ్యయములు మరియు పరిణామముల నష్టపూచికి లోబడి పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) పై ABFL ముందుకు సాగుతుంది.
ABFL ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా అమ్మకము, లీజు ద్వారా, ఇతర విధంగా పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి(లు)/ స్థిరాస్తి(ల) బదిలీ చేయకుండా సదరు చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు/ చట్టబద్ధ వారసుడు(లు)/ చట్టబద్ధ ప్రతినిధి(ల)ను నిషేధించడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(2) క్రింద ఇది తుది నోటీసుగా గమనించవలెను. రుణగ్రహీత(ల) యొక్క నష్టపూచి, బాధ్యత & వ్యయాలపై పైన తెలిపిన హక్కులలో దేనినైన లేదా అన్నింటిని వినియోగించుకునే హక్కు ABFL కలిగి ఉందని చెప్పనవసరం లేదు.

సం/-
అధీకృత అధికారి
ప్రదేశం: రంగారెడ్డి, తెలంగాణ
తేది: 21.03.2025
ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్


## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్: కొమ్ముల చిన్నారెడ్డి

**మల్లాపూర్, జులై 20 (నినాదం న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బుధవారం బడ్జెట్ ప్రవేశపెట్టారని మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి అన్నారు. వ్యవసాయ రంగానికి రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీట వేసి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని తెలిపింది అని కొమ్ముల చిన్నారెడ్డి తెలిపారు.



# రాజకీయ సంస్కరణలు రావాలి !

రాజకీయ సంస్కరణలు లేకుండా భారత్మనుగడ సాధ్యం అయ్యేలా కనిపించడం లేదు. ఎంతసేపు సీట్లు, ఓట్లు,నాయకుల జీతాలు, భత్యాలు, పెన్షన్లు, ఉచిత పథకాలు వంటివాటి చుట్టే రాజకీయం సాగుతోంది. దీనికి ఎక్కడో ఒక చోట ముగింపు రావాల్సి ఉంది. చైనా లాంటి దేశాలు ఆర్థికంగా పురోగమిస్తుంటే భారత్ మాత్రం కేవలం రాజకీయ నాయకుల స్వార్థం కారణంగా కుంటుతోంది. ఇంకా సీట్లు పెంచుకోవాలి...తమకు అవకాశాలు పెంచుకోవాలన్న దురాలోచన తప్ప ప్రజల సమస్యలు తీర్చడం, ఆకలి బాధలు తీర్చడం, సౌకర్యాలు పెంచడం వంటివన్నీ పక్కకు పోతున్నాయి. ప్రజల ఎజెండా ముందుకు రావడం లేదు. డీలిమిటేషన్‌తో తమ సీట్లు తగ్గుతాయని గొడవ చేస్తున్న స్టాలిన్ లాంటి వారు దీనికి సమాధానం చెప్పాలి. ఆయనకు వ్తాసు పలుకుతున్న వారు కూడా సమాధానం చెప్పాలి. అలాగే పదేళ్లుగా అధికారంలో ఉన్ మోడీ ముందుగా సమాధానం చెప్పాలి. ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందా లేదా..ధరలు అదుపులోకి వచ్చాయా లేదా..నిరుద్యోగం తగ్గిందా లేదా అన్నది చట్టసభల్లో చర్చించడం లేదు. ప్రజలకు అవసరం లేని ఎజెండాలు తెరపైకి తెచ్చి, తమ పబ్బం గడుపుకునే రాజకీయాలు సాగుతున్నాయి. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. ఇంకా జనాభా పెరగాలని కొందరు ప్రాంతీయ పార్టీల నేతలు ముఖ్యంగా స్టాలిన్, చంద్రబాబు లాంటి వారు ప్రచారం చేయడం సిగ్గుచేటు. ఉన్న ప్రజలకు సరైన ప్రాథిమిక సౌకర్యాలు కలిగించకుండా తమ రక్షణ కోసం వందల కోట్లు వెచ్చిస్తున్న వీరు ప్రజలను రక్షిస్తారనుకోవడం అత్యాశే కాగలదు. మారుతున్న కాలానుగుణంగా పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఇకపోతే ఒకే పార్టీలో ఉంటున్న కొందరు రాజకీయ గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో వారు, వారి కుటుంబ సభ్యులే నిరంతరంగా ఉండే విధంగా రాజకీయాలను తమకు అనుకూలంగా మార్చేసుకుంటున్నారు. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో మార్పులు రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా కేవలం రెండు టర్మ్‌ల కాలాన్ని మాత్రమే నియంత్రించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు తీసుకుని రావాల్సి ఉంది. ప్రజలు ఈ ఎజెండాతో ముందుకు రావాలి. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. మువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. పాలకుల నిర్లక్ష్యం,విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేయడం,ఉచిత పథకాలను ప్రవేశ పెట్టడం వంటివన్నీ తగ్గాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటుతో గెలిచిన నేతలు సక్రమంగా పనిచేస్తున్నారా లేదా అన్నది కూడా ప్రజలే ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారు చేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. మనం ఓటుకు అమ్ముడు పోవడం వల్లనే ఇలా జరుగుతోందని గుర్తించాలి. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎల్లవేళలా ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సంస్కరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాలను, పాలనను అడ్డం పెట్టుకుని అడ్డగోలుగా కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. రాజకీయ నేతల అవినీతిపై తక్షణం లోక్‌పాల్ ఏర్పాటు అత్యావశ్యకం. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడిరది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది.

## పక్కా ఓటర్ కార్డుకు
# అడుగు పడాలి

### ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి ✱ ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి పెట్టాలి

**ఏటా ఓటరు దినోత్సవం జరుపు కుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. తాజాగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఆధార్‌తో ఓటును అను సంధానం చేస్తామని ఎన్నికల సంఘం ప్రకటించింది. నిజానికి ఈ పని ఎప్పుడో చేయాలి. ఓటు అన్నది ప్రజాస్వామ్య ప్రక్రియలో ఎంతో విలువైనది. దీనిపై నిర్లక్ష్యం తగదు. ఓటర్ల నమోదు నుంచి దొంగ ఓట్ల వరకు ..ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలో చించడం లేదు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అను సంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగిం చారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి.**



తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది.

**ఏటా జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసు కోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి.**

ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి.

**రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దు తారన్న భరోసా లేదు.**

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగుతోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై



శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడుతుంది.

**ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.**

# పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

**టెలీఅవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు**

**తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా**


ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్‌అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు– స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు– వెల్లడిరచారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటు–ందని పేర్కొన్నారు. మరోవైపు.. నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్‌అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు– దానికి దక్కింది. మంగళవారం గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా.. అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువ మంది ఉన్నారు. ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటు–ందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండిరచింది. టెల్‌అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

### బ్యాంకులకు వరుసగా నాలుగు రోజులు సెలవులు యధావిధిగా ఆన్‌లైన్ సేవలు

బ్యాంకులు వరుసగా నాలుగు రోజుల పాటు మూత పడనున్నాయి. వారాంతంతో పాటు బ్యాంకుల సమ్మె ఇందుకు కారణం. వచ్చే వారం దేశవ్యాప్తంగా బ్యాంకులు సమ్మెబాట పట్టనున్నాయి. తమ డిమాండ్ల పరిష్కారం కోసం యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ సమ్మెకు పిలుపునిచ్చింది. మార్చి 23వ తేదీన అర్ధరాత్రి నుంచి మార్చి 25 వరకు సమ్మె కొనసాగనుంది. దీంతో ఆ రెండు రోజుల పాటు బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు విఫలమవడంతో యూఎఫ్‌బీయూ సమ్మెకు పిలుపునిచ్చింది .

# స్వార్థం పతన హేతువు !

స్వార్థం ఎంతటికైనా పురిగొల్పుతుంది. మానవుడిలో పశుప్రవృత్తి కనిపిస్తుంది. మృగంగా తయారు చేస్తుంది. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. ఏ విధమైన వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు.ఆస్తి కోసం తల్లిదండ్రులను, అన్నదమ్ములను కడతేర్చేలా చేస్తుంది. తనకు మాత్రమే అన్న ధోరణి వాంఛనీయం కాదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతిమించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు.



తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలు పెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లి దండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు.పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. శ్రీమహావిష్ణువే మరోచోట పుట్టి పెరుగుతున్నాడన్న సమాచారం తెలియగానే.. ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట. అతడి స్వార్థమే అతడి సర్వనాశనానికి దారి తీసింది.

# పథకాల పేర్లు మార్పులు

### రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు

ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ– ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొలగించడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చవేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు. దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు– పథకాలకు..ఇటు– కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడుతోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపునిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్‌ఆర్ జిల్లా పేరును వైయస్‌ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ– పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్‌ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్‌ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ– పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్‌ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్‌ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

## ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం

**-ఎమ్మెల్యే దొంతి**



**నర్సంపేట, మార్చి 20(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల్లో ఆనందం నింపడానికి ఇందిరమ్మ ఇండ్లు మం జూరు చేసిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి భూమి పూజ చేసి ముగ్గుల పోయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడారు.ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని సూచించారు.ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండ్యాల హరిప్రసాద్,ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలి

**-బీఎస్పీ ఇంచార్జ్ పార్వతి రమేష్ నాయక్**



**దోర్నకల్/మరిపెడ మార్చి 20(నినాదం న్యూస్):**
బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజక వర్గ ఇన్చార్జి పార్వతి రమేష్ నాయక్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనే పురం రెవెన్యూ గ్రామ పంచా యతీ యలమంచిలి తండా లో ఇటీవల స్వర్గస్తులు అయిన బానోత్ లాలమ్మ దశ దిన కర్మకు హాజరు అయి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి చిత్ర పటానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబానికి సద్గురువు సేవాలాల్ మహారాజ్ మరియు సప్త భవాని మాతల మనో ధైర్యం ప్రసాదించాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్,బహుజన్ సమాజ్ పార్టీ మరిపెడ మండల సెక్రటరీ గుగులోత్ మోహన్ నాయక్,తండా నాయకులు భీమా నాయక్,సిరి నాయక్,లాలు నాయక్,కీరు నాయక్,చందు నాయక్, రామ నాయక్,ప్రవీణ్ నాయక్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**మంగపేట, మార్చి 20 ( నినాదం న్యూస్ ) :**



మండలంలో నేటి ( శుక్రవారం ) నుండి జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాశాఖ అధికారిణి ( ఎంఈఓ ) పొదెం మేనక తెలిపారు. గురువారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఈఓ పొదెం మేనక మాట్లాడుతూ మండలంలోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో చదువుతున్న 380 మంది స్టూడెంట్స్ కు గాను మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కమలాపురం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 150 మంది, మంగపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 131 మంది, రాజుపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 99 మంది స్టూడెంట్స్ పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ పొదెం మేనక తెలిపారు. కమలాపురం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం వద్ద తొమ్మిది మంది ఇన్విజిలేటర్లను, ఒక్క సిఎస్, ఒక డీవో, మంగపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం వద్ద తొమ్మిది మంది ఇన్విజిలేటర్లను, ఒక్క సిఎస్, ఒక డీవో, రాజుపేట హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం వద్ద ఏడుగురు ఇన్విజిలేటర్లను, ఒక్క సిఎస్, ఒక డీవోను నియమించినట్లు, పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడానికి అవసరమైన అన్ని వసతులు కల్పించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద ఫర్నిచర్, ట్యూబ్ లైట్లు. సిలింగ్ ఫ్యాన్లు, మంచినీటి సౌకర్యం, మూత్రశాలలు తదితర ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓ పొదెం మేనక తెలిపారు. పరీక్షలు జరిగే అన్ని రోజులు పరీక్ష సమయాలలో పరీక్ష హాలుకు కిలోమీటర్ దూరం లోపు ఉన్న జిరాక్స్ సెంటర్లు, వెబ్ సెంటర్లు మూసి వేయించాలని తెలిపినట్లు, విద్యార్థులందరూ సమయపాలన పాటించి పరీక్ష హాలుకు చేరుకుని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ఎంఈఓ పొదెం మేనక తెలిపారు.

## అందరి సహకారంతోనే ఓటరు జాబితా రూపకల్పన

**- అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జీ**



**ములుగు ప్రతినిధి, (నినాదం):**
ఓటరు జాబితా రూపకల్పన, నవీకర ణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18 వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తు లు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో .1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా . 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 20, నినాదం న్యూస్.:**
ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనులో పని చేస్తూ 2024 సం.రంలో 100 లోపు మస్టర్ చేసి గైరుహాజరు ఉద్యోగులు 45 మందికి మరియు 2025 సం.రంలో ఇప్పటి వరకు జీరో హాజర్లు ఉన్న 44 మంది ఉద్యోగులకు వకిల్ పల్లి గని నందు గని మేనేజర్ రవి కిరణ్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రతి ఉద్యోగి బార్య బిడ్డల పోషణను భాద్యత నెరిగి వారి వారి ఉద్యోగాలను చక్కగా నిర్వర్తించాలని ఏదైనా సమస్య వుంటే వెంటనే అధికారులను కలిసి నివృతి చేసుకొని గైర్హాజరు లేకుండా విధులు నిర్వర్తించాలని గని మేనేజర్ రవి కిరణ్ అన్నారు.
14 మంది వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఇకపై సక్రమంగా విధులకు హాజరౌతామని అంగికార పత్రంతో హామీ ఇచ్చారు.

## సమగ్ర ప్రణాళికలతో సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలి

- పుష్కర సమాచార యాప్‌తో విస్తృత ప్రచారం నిర్వహించాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్





**మహాదేవపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):**
కాళేశ్వర మహా క్షేత్రంలో జరుగబోయే సరస్వతీ పుష్కరాల్లోభక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమగ్ర ప్రణాళికలతో ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. గురువారం కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు జరగనున్న సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే తదితర అధికారులతో ఆమె గురువారం ఈఓ కార్యాలయంలో సమీక్షించారు. పుష్కరాల సంద ర్భంగా భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని పరిశీలించారు. సరస్వతి విగ్రహం ఏర్పాటుకు స్థలం నిర్ణయించడం, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి నిర్మాణం, పురుషులు, మహిళల కోసం శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. గోదావరి హారతికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే, విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు చేపట్టనున్న రహ దారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్క రాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పూర్తిచేయా ల్సిన శాశ్వత, తాత్కాలిక పనులకు ముందుగానే షెడ్యూల్ తయారు చేసుకోవాలని, సిబ్బందిని పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. అంచనాల్లో వ్యత్యాసాలు చేపట్టే పనులపై నివేదికలు రెండు రోజుల్లో అందజేయాలని సూచించారు. పుష్కర సమాచారం తెలిసేలా ప్రత్యేకంగా యాప్ తయారు చేయాలని, విస్తృత ప్రచారానికి అంబాసిడర్ ను నియమించాలని తెలిపారు. పుష్కర 12 రోజుల కార్యక్రమాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయాలని ఈఓను ఆదేశించారు. ఎండ వేడి దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం గోదావరిలో చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరిలో నీటి నిల్వలను పరిశీలించాలని తెలిపారు. సత్రం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రముఖ ప్రాంతాలలో ప్రసాదాల కౌంటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. గోదావరిలోకి భక్తులు వెళ్ళకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతకు ముందు విఐపి ఘాట్, గోదావరి ఘాటు వద్ద చేపట్టనున్న పనులను, సత్రం పనులను పరిశీలించారు. అనంతరం ఈఓ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంజినీరింగ్ శాఖల ద్వారా చేపట్టనున్న పనుల ప్రగతిని వివరించారు.

కెనరా బ్యాంక్
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
రికవరీ సెక్షన్, రీజనల్ ఆఫీస్, హైదరాబాద్ సౌత్, ఎస్ఎస్ రోడ్ బ్రాంచ్, 5-3-1062, వీర్జి టవర్స్, హోటల్ జ్యువెల్ రెసిడెన్సీ ఎదురుగా, ఉస్మాన్‌గంజ్, నిజాం షాహి రోడ్, హైదరాబాద్-500012. ఫోన్: 040-23208655/8332940061
Ref: HYD/13000/HEPS/REDEMP NOT/Mar2025 తేది: 15.03.2025

**విడిపించుకొనుటకు నోటీసు**
దిగువ వారికి: రుణగ్రహీత(లు): మెస్సర్స్ హైటెక్ ఎలక్ట్రో పవర్ సిస్టమ్స్, ప్లాట్ నెం. 207/సి, వెస్ట్రన్ హిల్స్, అడ్డగుట్ట సొసైటీ, జెఎన్‌టియు రోడ్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. శ్రీమతి ప్రతాపగిరి స్రవంతి (భాగస్వామి) తండ్రి రాజారాం, భర్త ప్రతాపగిరి ప్రవీణ్ కుమార్, నివాసం: 8-3-16, రైల్వే గేట్, పాత బీట్ బజార్, మహేంద్ర స్ట్రీట్, వరంగల్-506002. శ్రీ కనితి ఉదయ భాస్కర్ (భాగస్వామి), ప్లాట్ నెం. 207/సి, వెస్ట్రన్ హిల్స్, అడ్డగుట్ట సొసైటీ, జెఎన్‌టియు రోడ్ ఎదురుగా, కూకట్‌పల్లి, హైదరాబాద్-500085. శ్రీమతి ప్రతాపగిరి చైతన్య తండ్రి రేపాల సదానందం భర్త ప్రతాపగిరి సూర్య నారాయణ, నివాసం: 8-3-16, రైల్వే గేట్, పాత బీట్ బజార్, మహేంద్ర స్ట్రీట్, వరంగల్-506002.
సర్/మేడమ్,
విషయం: SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం విడిపించుకొను హక్కు వినియోగించుకొనుట కొరకు నోటీసు.
తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రముల కొరకు హైదరాబాద్‌లోని గౌరవనీయ హై కోర్టు ఆఫ్ జ్యూడికేచర్ నిర్దేశించిన విధి విధానాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు తనఖాదారుకు అమ్మకము నోటీసు ప్రచురణకు ముందుగా 30 రోజుల గడువిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది.
కెనరా బ్యాంక్, ఎస్ఎస్ రోడ్ బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీస్ తేది: 03.10.2019 ప్రకారం రూ. 5,03,06,098.17 (రూపాయలు ఐదు కోట్ల మూడు లక్షల ఆరు వేల తొంభై ఎనిమిది మరియు పైసలు పదిహేడు మాత్రమే) దానిపై 03.10.2019 నుండి పూర్తిగా చెల్లింపు తేది వరకు వడ్డీ మరియు వగైరాలతో చెల్లించమని మిమ్మల్ని కోరుతూ జారీ చేసిన విషయము మీకు విదితమే.
కాని సదరు డిమాండ్ నోటీసులో పైన తెలిపిన బకాయి మొత్తము చెల్లించుటలో మీరు విఫలమైనందున, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది: 21.12.2019 నాటి స్వాధీనతా ప్రకటనలో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను లాంఛనముగా/భౌతికముగా స్వాధీనము చేసుకొని మరియు ప్రజాశక్తి (తెలుగు) & ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్) దిన పత్రికలలో యాక్ట్ లోని నిబంధనల క్రింద తేది: 24.12.2019న స్వాధీనతా ప్రకటన ప్రచురించడం జరిగింది.
కావున ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి మొత్తం రూ. 6,59,78,475.21 (రూపాయలు ఆరు కోట్ల యాభై తొమ్మిది లక్షల డెబ్బ ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై ఐదు మరియు పైసలు ఇరవై ఒక్కటి మాత్రమే) + తేది: 12.03.2025 నుండి పూర్తిగా విడిపించుకునే తేది వరకు వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాతో పూర్తిగా చెల్లించవలసిందిగా కోరుతూ, ఇదియే అఖరి మరియు తుది అవకాశముగా భావించమని మరియు బ్యాంక్ ద్వారా స్వాధీనము చేసుకున్న ఆస్తులను విడిపించుకోవలసిందిగా మిమ్ములను కోరడమైనది, విఫలమైనచో క్రింద తెలిపిన ఏదైన ఒక విధానములో దినపత్రికలలో అమ్మకపు నోటీసును ప్రచురించబడును.
ఎ) ఆస్తులతో వ్యవహరించు వ్యక్తుల నుండి కొటేషన్లు కోరుట ద్వారా లేదా ఆసక్తిగల వారి నుండి ఆస్తులను కొనుగోలు చేయుట ద్వారా లేదా బి) ప్రజానీకము నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా సి) ఇ-వేలము విధానము ద్వారా బహిరంగ వేలము నిర్వహించుట ద్వారా లేదా డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా
SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం దినపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురణకు పూర్వమే ఏ సమయములోనైనా మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కు కలదు. విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను హక్కులు నిలిపివేయబడును.
ఆస్తి వివరములు: వరంగల్ సిటీ, పాత బీట్ బజార్, మహేంద్ర వీధి (మేదరి వాడ)లో 160 చ॥గ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ప్లస్ రెండు అంతస్తులు కలిగిన నివాస భూమి మరియు భవనము ఇం.నెం. 8-3-16 దక్షిణ భాగము యావదాస్తి (ప్రతాపగిరి చైతన్య మరియు ప్రతాపగిరి స్రవంతిల పేరున ఉన్నది). సరిహద్దులు: ఉత్తరం: ఈశ్వరయ్య ఉమ్మడి గోడ నెం. 8-3-16 భాగము, దక్షిణం: పి రాజయ్య మరియు పి గణేష్ రావ్‌ల ఇల్లు, తూర్పు: పి భాగ్య లక్ష్మీ ఖాళీ భూమి, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్డు.
సదరు చట్టము క్రింద లేదా ఏదైనా ఇతర అమలులో గల చట్టం క్రింద బ్యాంక్‌కు లభించు ఇతర హక్కులతో జారీ చేయుటయే తప్ప మరే దురుద్దేశ్యము లేదని పరిగణించగలరు.
తేది: 15.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

MANAPPURAM HOME FINANCE LTD.
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ఇంతకముందు మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN: U65923KL2010PLC039179
యూనిట్ 301 -315, 3వ అంతస్తు, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, సంప్రదించు నెం.: 022-68194000/022-66211000. బ్రాంచ్: వరంగల్

**వేలం సహిత అమ్మకపు ప్రకటన**
ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద క్ర.సం. 1 అయిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు తెలియజేయునది ఏమనగా ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా బకాయి పూర్తిగా చెల్లించమని కోరుతూ, విఫలమైనచో బకాయి వసూలు కొరకు క్రింద తెలిపిన తేదీన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని రూల్ 8 సబ్ రూల్ 6 యొక్క సెక్షన్ 13(4)లోని నిబంధనల క్రింద వివరణాత్మకముగా తెలిపినట్లు క్రింద తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని ఈ అమ్మకపు నోటీసు జారీచేయుచున్నాము. మరియు సదరు చట్టం క్రింద క్ర.సం. 1లోని రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు వేలం నోటీసుగా కూడా జారీచేయుచున్నాము.

| క్ర. సం. | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు & హామీదారు/లు ల పేరు | స్థిరాస్తి వివరణ | స్వాధీనతా తేది | రావలసిన బకాయి మొత్తం రూ.లలో | రిజర్వు ధర మరియు ధరావత్తు సొమ్ము రూ.లలో | ఆస్తి తనిఖీ తేది | వేలం తేది & సమయం |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NHL0072 0010445 | దారం శేఖర్ రెడ్డి, దారం మెర్సీ రెడ్డి & మేకల పవన్ కళ్యాణ్ | తెలంగాణ, పిన్: 506132, వరంగల్, నర్సంపేట పి.ఓ, వరంగల్, గవర్నమెంట్ కాలేజి దగ్గర, వరంగల్, నర్సంపేట గ్రామం మరియు రెవెన్యూ మండలం, ఇ.నెం. 18-295/3-3తో గల యావదాస్తి. | 19-02-2025 | Rs. 11,04,085/- | Rs.17,80,750/- & Rs.4,45,188/- | 27-03-2025 | 23.04.2025 న మ॥ 3.00గం॥ల వరకు |

వేలం ప్రదేశము: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, బిల్డింగ్ నెం. 1-8-525/ఎ, సాయి ఆర్కేడ్ బిల్డింగ్, 1వ అంతస్తు, బస్టాండ్ రోడ్, హన్మకొండ, వరంగల్ పిన్: 506001.
నియమ నిబంధనలు: (1) వేలంలో పాల్గొనుటకు ఔత్సాహిక బిడ్డర్లు ధరావత్తు సొమ్మును "మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున డిడి తీసి డిపాజిట్ చేయవలెను. (2) విజేత బిడ్డరు బిడ్డు మొత్తములో 25%ను అతను/ఆమె పేరున అమ్మకం నిర్ణయించిన తరువాత ధరావత్తు సొమ్మును మినహాయించి డిపాజిట్ చేయవలెను మరియు అమ్మకంలోని బ్యాలెన్స్ మొత్తమును అమ్మకం ముగిసిన తేది నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. (3) విజేత బిడ్డరు అమ్మకం రిజర్వు ధర అనుసరించి మిగిలిన మొత్తమును చెల్లించుటలో విఫలమైనచో అతను/ఆమె అంతకు ముందు చెల్లించిన డిపాజిట్లు అన్నియూ రద్దగును మరియు రద్దు అయిన మొత్తముపై ఎటువంటి క్లయిములకు హక్కు లేదు. (4) ఏదైనా కారణం చేత బహిరంగ వేలం రోజున రిజర్వు ధరకు మించి అమ్మకం కానిచో అనంతరం సంబంధిత ఆస్తిపై సౌకర్యవంతమైన తేదిన రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారు/లకు మరియు సాధారణ ప్రజానీకమునకు ఎటువంటి తదుపరి నోటీసు లేకుండా ప్రైవేట్ ఒప్పందం/ టెండర్లు కోరుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు. (5) సదరు అమ్మకం "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల వ్యక్తులు ఆస్తికి సంబంధించి ప్రభుత్వ/ ప్రభుత్వ రంగ శాఖల నుండి ఏవైనా క్లయిములు/బకాయిలపై మరియు ఆస్తి యొక్క టైటిల్ గురించి వారంతటవారే క్షుణ్ణముగా విచారించుకోవలెను. సదరు ఆస్తులపై ఏవైనా చట్టబద్ధ లేదా ఇతర బకాయిలను కొనుగోలుదారులు/ బిడ్డర్లు మాత్రమే భరించవలెను. స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ ఛార్జీలు, బదిలీ ఫీజు మొ॥గు॥ వంటి వాటితో కలుపుకొని ఏవైనా అన్ని వ్యయములను కొనుగోలుదారు మాత్రమే చెల్లించి మరియు ఆస్తిని బదిలీ చేయించుకోవలెను మరియు వాటికి సంబంధించి కంపెనీ వారు బాధ్యత వహించరు. (6) ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా అన్ని లేదా ఏవైనా బిడ్డను స్వీకరించుటకు లేదా నిరాకరించుటకు లేదా వేలం రద్దు చేయుటకు/ వాయిదా వేయుటకు అధీకృత అధికారికి పూర్తి హక్కులు కలవు మరియు ఎటువంటి నోటీసు లేకుండా అమ్మకం ఈ ప్రకటనలోని నియమ నిబంధనలలో ఏవైనా తీసివేయుటకు లేదా కలుపుటకు అధీకృత అధికారి విచక్షణ మేరకు అతనిదే బాధ్యత. (7) ఔత్సాహిక బిడ్డరు ధరావత్తు చెల్లింపు సమయంలో వేలం తేదీ కంటే ముందుగా కార్యాలయ పనివేళలలో కంపెనీ వద్ద గల ఆస్తి పత్రముల కాపీలను తనిఖీ చేసుకోవచ్చును. (8) ఈ ప్రకటన వేలం/ బిడ్డింగ్‌లో పాల్గొనుట ద్వారా కొనుగోలుకు ఆఫర్ చేస్తూ ప్రజానీకము నుండి ఆహ్వానము కోరుట మాత్రమే తప్ప పైన తెలిపిన ఆస్తిపై అమ్మటకు ఆఫర్ కాదని గమనించగలరు.
తేది: 21.03.2025, ప్రదేశము: తెలంగాణ — సం/- అధీకృత అధికారి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

## పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

**దోర్నకల్/మరిపెడ మార్చ్ 20(నినాదం న్యూస్):**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండలం సూర్యాపేట రోడ్డులో గల కేజీవిబీ వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతి గృహంలో పాఠశాలలలో తగిన సౌకర్యాలు కల్పిస్తూ రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందిం చాలని, డైట్ మెనూ పక్కాగా పాటించాలని, సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లాను అత్యుత్తమ ఫలితాలను సాధించుటకు గత కొన్ని రోజుల నుండి ప్రణాళికా ప్రకారం విద్యాశాఖ ముందుకు వెళ్లిందని అందుకు అనుకూలంగా చర్యలు తీసుకొని ప్రతీ సబ్జెక్టు వారీగా విద్యాబోధనలు అందించడం జరిగిందని అన్నారు.రానున్న పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థులకు సూచించారు.వసతి గృహంలోని కిచెన్ షెడ్డు,తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు.భోజనం సిద్ధం చేసే వారు తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం వడ్డించాలని సూచించారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రం సబ్ సెంటర్లవారీగా తగిన మందులు ఓఆర్ఎస్ సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి అనారోగ్య సమస్యలు వచ్చిన వెంటనే స్పందించాలని, తీవ్రమైన ఎండల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గ్రామపంచాయతీలు మున్సిపల్ వారిగా విస్తృత ప్రచారం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.మందుల స్టాక్ రిజిస్టర్, హాజరు వివరాలను,ఇన్ పేషెంట్,ఔట్ పేషెంట్ వివరాలను తనిఖీ చేసి,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- **జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే**

**భూపాలపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్):**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకుయువత, విద్యార్థులు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్ కోసం బాటలు వేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి, డ్రగ్స్ మహమ్మారిని ప్రారంభ దశలోనే గుర్తించి, నివారించాలని, డ్రగ్స్, గంజాయి విక్రయ దారులు యువతనే లక్ష్యంగా చేసుకుని తమ కార్యకలాపాలను కొనసాగిస్తారని, యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడడం వలన క్రమేపి ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారుతుందని, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం గమనించాలని పేర్కొన్నారు. తద్వారా కుటుంబ సభ్యులు, బంధువులకు దూరమవుతారని అన్నారు. చెడు అలవాట్లకు బానిసై, యువత చెడిపోవద్దని ఎస్పి సూచించారు. దీనిపై యువత చైతన్యం కలిగి ఉండాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే చాల దుష్పరిణామాలు,



చూపుతాయని పేర్కొన్నారు. జిల్లాలో డ్రగ్స్, గంజాయి సంబధిత సమాచారం తెలిస్తే 87126 58111 నెంబర్ కు ఫోన్ చేసి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని, డ్రగ్స్, గంజాయి నిర్మూలనలో ప్రజలు భాగస్వాములు కావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్పి కిరణ్ ఖరే హెచ్చరించారు.

## పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి

- **గిరిజన విద్యార్థి సంఘ జిల్లా నాయకుడు రూబిన్ నాయక్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
ప్రతి విద్యార్థి జీవితానికి పదో తరగతి మైలురాయి లాంటిదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం తథ్యమని గిరిజన విద్యార్థి సంఘ జిల్లా నాయకులు రూబిన్ నాయక్ అన్నారు. నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో పరీక్షలు రాసే విద్యార్థులకు ఆయన ఆల్ దిబెస్ట్ చెప్పారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు. మైలురాయిలాంటి పరీక్షలను అధిగమించడానికి ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి విద్యార్థి ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి,



సమయాన్ని సద్విని యోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగ మించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని ఆయన తెలి పారు. విద్యార్థులు పది పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు.

## సికిల్ సెల్ ఎనీమియాపై అవగాహన కల్పించాలే

- కుటుంబ నియంత్రణ పద్ధతులతో వ్యాధి నివారణ
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గోపాల్‌రావు



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):**
గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనతపై గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు సూచించారు. గురువారం కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి పట్ల ప్రజలు చైతన్యవంతులైతే 2047 నాటికి సికిల్ సెల్ రక్తహీనతను అంతమొందించవచ్చని ఆయన తెలిపారు. సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింప చేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వృద్ధి కొరకు పోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితో పాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని వివరించారు. సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడాలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ రణధీర్, జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్, జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్, డెమో సంపత్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డీడియం ప్రవీణ్ నిఖిల్, డీఈవో కిరణ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పన
- 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 344 కేంద్రాల ఏర్పాటు
- రబీ మార్కెటింగ్ సీజన్ ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, మార్చి20( నినాదం న్యూస్):** రబీ మార్కెటింగ్ సీజన్‌లో ఖమ్మం జిల్లాలో రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి 2024-25 రబీధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో విజయవంతంగా ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత అంచనా ప్రకారం రబీ సీజన్‌కు సంబంధించి లక్షా 85 వేల మె ట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం, 73 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం, మొత్తం 2 లక్షల 58 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయబోతున్నామని అన్నారు. గత సీజన్‌లో ధాన్యం రవాణా అంశంలో ఎక్కడైనా చిన్న, చిన్న ఇబ్బందులు వస్తే వాటిని పునరావృతం కాకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 344 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ఉండాలని కలెక్టర్ తెలిపారు.

ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఏప్రిల్ రెండవ వారం నుంచి ధాన్యం కోతలు ప్రారంభమవుతాయని, జిల్లాలో వరి పంట కోతల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకుని వచ్చే షెడ్యూల్ పక్కాగా తయారు చేయాలని, కొనుగోలులో ఎక్కడా ఒత్తిడి లేకుండా క్రమ పద్ధతిలో ధాన్యం తీసుకుని వచ్చే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు గ్రామాల వారీగా సన్న రకం ధాన్యం ధ్రువీకరణ చేసి కొనుగోలు కేంద్రం మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ అన్నారు. జిల్లా సరిహద్దుల్లో అవసరమైన చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి మనకు సన్న రకం వడ్లు రాకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ప్యాడీ క్లీనర్, వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, మొదలగు వసతులు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు సమయంలో రైతులకు వడదెబ్బ తగిలే అవకాశాలను నివారించాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. వేయింగ్, తేమ యంత్రాల పని తీరును చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ సంచులు, అకాల వర్షాల నుంచి పంట కాపాడేందుకు వీలుగా టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ప్రతి సెంటర్ వద్ద ఉన్న గన్నీ బ్యాగుల వివరాలను నోటీసు బోర్డుపై రాయాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా సహకార అధికారి గంగాధర్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.


## మార్కెట్ కమిటీకి నూతన భవనాలు



**సత్తుపల్లి, మార్చ్ 20 (నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాద్ సచివాలయం వారి చాంబర్ నందు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి శాసన సభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నూతన భవనాలు, తనిఖీ కేంద్రాలు, కల్లూరుగూడెం గోదాములకు సిసి రోడ్లులకు అనుమతులు మంజూరు చేయగలరని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే అనుమతులు ఇస్తానని హామీ ఇచ్చారు.

## కొత్తగూడెం బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన దమ్మపేట మండల నాయకులు**



**దమ్మపేట, మార్చి 20(నినాదం న్యూస్):**ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన బీజేపీ అధ్యక్షులుగా నియమితులైన బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని దమ్మపేట మండల బీజేపీ నాయకులు బుధవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మాల వేసి పుష్పాభిషేకంతో ఘనంగా సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారితో కాసేపు ముచ్చటించారు. అనంతరం మండల నాయకులకు పార్టీ భాలోపేతానికి కృషి చేయాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల నాయకులు పల్లపు వెంకటేశ్వరావు, పసుపులేటి నాగరాజు, దొడ్డ సతీష్, బజ్జూరి శ్రీనివాసరావు, నాగుల చందు, వాసం పోలయ్య, గూడ ముత్యాలరావు, పూసి ప్రసాదు, కారం రత్నకుమారి, సూరే మల్లికార్జున్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడులు, పెన్నుల పంపిణీ




**చింతపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్)** మండల కేంద్రంలోని మాతృశ్రీ హైస్కూల్లో నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు కాన్షిరాం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు బావుండ్లపల్లి చెన్నయ్య గురువారం ఆ పాఠశాల విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజన్ గౌడ్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులకు పరీక్షల ప్యాడ్లు అందించి, శుభాకాంక్షలు అందజేసిన చెన్నయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

**చౌటుప్పల్,మార్చి19(నినాదంన్యూస్):** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సూర్యాపేట జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి వెళుతుండగ చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ,మండల పార్టీ అధ్యక్షులు గిరికటి నిరంజన్ గౌడ్ ,మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసిలు పెద్దింటి బుచ్చిరెడ్డి ,కర్నాటి వెంకటేశం బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి ,కొత్త పర్వతాలు యాదవ్ ,ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ , చిన్నం బాలరాజు కురుమ, మెట్టు మహేశ్వర్ రెడ్డి ,గుండెబోయిన వెంకటేష్ యాదవ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి ,ఉడుగు మల్లేష్ గౌడ్ ,గుండెబోయిన అయోధ్య యాదవ్, సుర్వి మల్లేష్ గౌడ్ ,మునుకుంట్ల నరసింహ గౌడ్ ,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ,అతహర్ పాషా, నలపరాజు రమేష్ ,మున్నా ,చెక్క రాములు ,చెవగోని మహేష్ ,జువ్వి శివ ,బాలగోని శ్రీనివాస్ ,బండ్ల శ్రీకాంత్ ,దోర్నాల నరేష్ పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలి

**నర్సంపేట, మార్చి 20(నినాదం ):**
నర్సంపేట మున్సిపాలిటీ సానిటరీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజుకు గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు వేసవి కాలం కాబట్టి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన కార్మికులు ఎండ దెబ్బకి గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. 40 డిగ్రీల ఎండ తీవ్రత వల్ల కండ్లు తిరుగుతూ కిందపడి పోతున్నారని ఇప్పటికే ఇద్దరు కార్మికులకు ఎండ దెబ్బ కొట్టడం వలన హాస్పిటల్‌లో చికిత్స పొడుతున్నారని అన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఒక్కపూట పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చిలపాక యశోద, హన్మకొండ మరియా, ఉమా ఉపేంద్ర, ఎల్లమ్మ, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.
నర్సంపేట మున్సిపాలిటీ సానిటరీ కార్మికులకు ఒక్కపూట పని కల్పించాలని మున్సిపాలిటీ కార్మికులు మున్సిపాలిటి సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజుకు గురువారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సానిటరీ కార్మికులు వేసవి కాలం కాబట్టి ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన కార్మికులు ఎండ దెబ్బకి గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. 40 డిగ్రీల ఎండ తీవ్రత వల్ల కండ్లు తిరుగుతూ కిందపడిపోతున్నారని ఇప్పటికే ఇద్దరు కార్మికులకు ఎండ దెబ్బ కొట్టడం వలన హాస్పిటల్ లో చికిత్స పొడుతు



న్నారని అన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు ఒక్కపూట పనిని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో చిలపాక యశోద, హన్మకొండ మరియా, ఉమా ఉపేంద్ర, ఎల్లమ్మ, ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం



**వైరా మార్చి 20 (నినాదం న్యూస్)**
వైరా మార్చి 20 (నినాదం న్యూస్) పోరాటాల ద్వారానే రైతంగా వ్యవసాయ రంగ సమస్యల పరిష్కారం అవుతాయని పోరాటాలు లేకుండా పరిష్కారం కావని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు తెలిపారు. వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కరించకుండా వ్యవసాయ రంగం సంక్షోభం వీడదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా 21వ మహాసభ గురువారం వైరాలో కమ్మవారి కల్యాణ మండపం నందు జరిగింది. మహాసభల ప్రారంభం సూచికంగా రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకులు బండారుపల్లి ముత్తయ్య ఆవిష్కరించారు అమర వీరుల స్థూపాన్ని భాగం హేమంతరావు ఆవిష్కరించగా ఫోటో ఎగ్జిబిషన్ను రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రారంభించారు. దొండపాటి రమేష్ పుచ్చకాయ వెంకటేశ్వర్లు, జక్కుల రామారావు, బానోత్ రవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ ఎన్నడూ లేని మునిపెన్నాడు లేని రీతిలో భారతదేశ వ్యవసాయరంగా సరికొత్త సవాల్ నిదురుకుంటుంది అన్నారు .75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు ,తొల్లినాళ్లలో వ్యవసాయరంగానికి ప్రాధాన్య ఇచ్చినప్పటికీ రాను రాను ప్రాధాన్యత తగ్గించారని మోడీ పాలల్లో నిర్లక్ష్యంతో పాటు మొత్తం వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్లకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు. 18 శాతంజిడిపి గల వ్యవసాయం రంగంపై కార్పొరేటర్లు కన్ను పడిందని హేమంతరావు ఆరోపించారు. లాల్ బహుదూర్ శాస్త్రి జై కిసాన్ జై జవాన్ నినాదం ఇస్తే ఇప్పటి పాలకులు జై అధని జై అంబని అంటున్నారు ,766 మంది రైతులు బలిదానం తర్వాత నల్ల చట్టం అమలుపై వెనకడుగు వేసిన మోడి ఇప్పుడు దొడ్డి దారుణ అమలు చేసే ప్రయత్నాలు చేస్తున్నాడు అన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటివరకు కేవలం 36% భూమికి మాత్రమే సాగునీరు అందిస్తున్నారని 64% భూమిలో సాగు వరసాధారం ద్వారా జరుగుతుందన్నారు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా బ్యాంకుల జాతీయకరణ జరిగిందని అవే బ్యాంకులు ఇప్పుడు రైతులకు రుణాలు ఇవ్వకపోగా కార్పొరేటర్ల సేవలో బ్యాంకులు మునిగి తేలుతున్నాయి అన్నారు 16.5 లక్షలు కోట్ల రూపాయల కార్పొరేటర్ల రుణాలను రద్దు చేశారని రైతుల రుణాలు రద్దు విషయంలో కొరికి పెట్టారని కనీసం రైతు రుణాల పట్ల ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని రైతు సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని హేమంతరావు తెలిపారు సీతారామ ప్రాజెక్టు భయం పెరుగుతుంది తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదన్నారు ప్రజల సొమ్ము గుత్తేదారుల పాలవుతుందన్నారు తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ రైతు భరోసా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు రైతుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం మనకూడా సాధించలేదు అన్నారు చైతన్య కలిగిన తెలంగాణ రైతంగం సమస్యల పోరాటాలకు సిద్ధం కావాలన్నారు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ రైతు సంఘం నాయకులు ఎర్రబాబు, మెడికంటి వెంకటరెడ్డి, జాగర్లమూడి రంజిత్, యామాల గోపాలరావు, ఏపూరి లతా దేవి, సింగ్ నరసింహారావు, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోతు రామకోటి అమర్, వీరభద్రం ముందరపు రాణి, ఏలూరు భాస్కరరావు, భాగం ప్రసాద్, కూచిపూడి రవికుమార్, బెజవాడ రవి, పగడాల మల్లేష్, ఇటికల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపయోగ పడని వస్తువులు ఇతరుల అవసరాలకు అందించాలి

- సహాయం చేయాలనుకున్న వారికి మంచి ప్లాట్ ఫాం వాల్ ఆఫ్ కైండ్ నెస్
- మీకు అవసరమైనది తీసుకోండి, అవసరం లేనిది వదిలేయండి.
- వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ ర్యాక్ లకు సేవా చేసే అవకాశంగా వాడుకుందాం
- వాల్ ఆఫ్ కైండ్ నెస్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజముల్ల ఖాన్



**ఖమ్మం, మార్చ20( నినాదం న్యూస్):**
మన ఇంట్లో మనకు అవసరం లేని వస్తువులు ఇతరులకు ఉపయోగ పడవచ్చని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ప్రధాన ఆసుపత్రి ఎదురుగా వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైన్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి వాల్ ఆఫ్ కైండ్ నెస్ కార్యక్రమం క్రింద జిల్లా ప్రధాన ఆసుపత్రికి ఎదురుగా ఉన్న గోడ వద్ద ప్రజలు తమ ఇంట్లో అవసరం లేని వస్తువులు, పాత సామాన్లు, బట్టలు వదిలితే అవి అవసరం ఉన్నవారు తీసుకొని వెళ్తారని తెలిపారు.

శుభ్రంగా ఉపయోగించదగిన, పాడైపోని దుస్తులు, బూట్లు, పుస్తకాలు, పాత్రలు, ఏదైనా ఇతర వస్తువులను వదిలి వేయాలని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ గోడ వద్ద ఎట్టి పరిస్థితుల్లో ఆహార పదార్థాలు వదిలివేయొద్దని కలెక్టర్ తెలిపారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ దగ్గర వస్తువులను వాటికి ఏర్పాటు చేసిన సెల్ఫ్ లలో ఉంచాలని, తద్వారా అవసరమైన వారు వాటిని సులభంగా కనుగొనవచ్చు అని అన్నారు. వాల్ ఆఫ్ కైండ్ నెస్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వస్తువులను నేలపై విసిరేయడం, వదిలేయడం వంటివి చేయవద్దని అన్నారు. దయచేసి మీకు అవసరమైనది తీసుకోండి అని, అవసరం లేనిది వదిలేయండి అనే నినాదంతో వాల్ ఆఫ్ కైండ్ నెస్ పని చేస్తుందని అన్నారు. దయ యొక్క గోడ వద్ద ఉన్న వస్తువులను ఎవరైనా వారి అవసరం మేరకు తీసుకొని వెళ్ళవచ్చని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పెంపు చారిత్రాత్మక నిర్ణయం

**కోదాడ/అనంతగిరి, మార్చి 20 (నినాదం న్యూస్):** బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం, చారిత్రాత్మక నిర్ణయమని అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ మాజీ సర్పంచ్, బీసీ సంఘం నాయకుడు గాదె వెంకన్న అన్నారు. బిసి రిజర్వేషన్కు ఎస్సై వర్గీకరణ బిల్లులకు సబ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన మంత్రి ఉత్తం



కుమార్ రెడ్డిని వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, గత పది ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచడం సాహసోపీత నిర్ణయమని పేర్కొన్నారు.

## నాగుపల్లిలో ఆకస్మికంగా పోలీసుల కార్డెన్ సెర్చ్



**దమ్మపేట, మార్చి 20(నినాదం న్యూస్):** నేరాలను నియంత్రించే దిశగా మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో దమ్మపేట, అశ్వారావుపేట సిబ్బంది తో కలిసి గురువారం తెల్లవారుజామున కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిలో సోదాలు నిర్వహించి ఎటువంటి ధ్రువపత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అయన మాట్లాడుతూ నేరాలను తగ్గించే దిశలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని దీని వలన నేరాలు తగ్గుతాయని ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చని తెలిపారు. అలాగే యువత గంజాయి వంటి మత్తు పదార్దాలకు దూరంగా ఉంటూ చదువుతో పాటు క్రీడలో రాణించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామంలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలిన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



**మల్హర్, మార్చి 20 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని యోధా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మల్హర్ మండలం మల్లారం గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్ , స్త్రీ వైద్య నిపుణులు, ఆర్థో డాక్టర్లు పాల్గొని వైద్య సేవలు అందించారు. అలాగే షుగర్, బీపీతో పాటు గుండెకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బ తగిలే ప్రమాదాలు ఉన్నాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరు నీటిని ఎక్కువగా సేవించాలన్నారు. బీపీ, షుగర్ పేషెంట్లు సమయానికి మందులు వేసుకోవాలని, ప్రతి మూడు మాసాలకోసారి పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ వైద్య శిభిరంలో మాజీ ఎంపీటీసీ ప్రకాశరావు, వారణాసి హరిప్రసాద్, మేకల రాజయ్య, మానపెల్లి లక్ష్మయ్య, గడ్డం లక్ష్మయ్యతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టైలరింగ్ కోర్స్ ప్రారంభం

**డోర్నకల్/మరిపెడ మార్చ్ 20(నినాదం న్యూస్)** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మరిపెడ మహిళ సాధికారత విభాగం ఆధ్వర్యంలో 30 రోజుల టైలరింగ్ సర్టిఫికెట్ కోర్సు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ టి. జీవన్ కుమార్ తెలిపారు. ఇందులో భాగంగా మరిపెడ స్థానిక మహిళలు కూడా రిజిస్ట్రేషన్ చేసుకుని టైలరింగ్ నేర్చుకోవచ్చని అన్నారు. మహిళా సాధికారత విభాగాధిపతి ఇందిరా కోర్స్ వివరాలను తెలియజేశారు.ఈ కోర్సు కళాశాల విద్యార్థులకు ఉచితమని స్థానిక మహిళలకు ప్రవేశ రుసుము 1000 రూపాయలు చెల్లించవలసి ఉంటుందని,రిజిస్ట్రేషన్ ఈనెల 20 నుండి ప్రారంభమ వుతుందని తెలిపారు.ఈనెల 25 నుండి ఏప్రిల్ 25 వరకు కోర్సు నిర్వహించబడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహిళ సాధికరత విభాగం సభ్యులు మేఘమాల మరియు డాక్టర్ జి వరలక్ష్మి పాల్గొన్నారు.



## జాతరకు గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయ ముస్తాబు

**చింతపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్)** భక్తుల పాలిట కొంగుబంగారమై వరాలనిచ్చే తల్లిగా ప్రసిద్ధి గాంచిన శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయాన్ని జాతర ఉత్సవాల సందర్భంగా సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. మండల కేంద్రం సమీ పంలో భక్తుల కోరికలు తీర్చే తల్లిగా వెలసిన శ్రీ గట్టు లక్ష్మి మైసమ్మ మాత ఆలయ ఉత్స వాలు ఈ నెల 23 నుంచి 25 వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ,వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈనెల 23న జాతర ఉత్సవాలను ప్రారంభించనున్నారు. ఈనెల 24వ తేదీన అమ్మవారికి ఫలహారపు బండ్లను సమర్పించి, భక్తులు వనవాస వేడుకలను జరుపుకోవడం జరుగుతుంది. ఈనెల 25వ తేదీన అమ్మ వారికి మొక్కులు చెల్లించి, భక్తులు తమ ప్రత్యేక పూజలను నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఆలయ పూజారి, ఉత్సవ నిర్వాహకులు గండికోట చంద్రశేఖర్ తెలిపారు. ఉత్సవాల నిర్వహణ కోసం విరాళాలు అందజేసిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## నేటి నుంచి పరీక్షలు ప్రారంభం

**- పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు**

**- జిల్లా వ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలు**

**నిజామాబాద్ ప్రతినిధి, మా ర్చి 20 (నినాదం న్యూస్)** : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లా యంత్రాంగం పదో తరగతి పరీక్షల పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లావ్యాప్తంగా 141 పరీక్ష కేంద్రాలను విద్యార్థుల కోసం ఏర్పాటు చేసింది. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 22915 విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వీరిలో 11418 బాలురు, 11239 బాలికలు ఉన్నారు. పదవ తరగతి పరీక్షలను జిల్లావ్యాప్తంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా విద్యాశాఖ అధికారి పార్శి అశోక్ తెలిపారు. పరీక్షల్లో భాగంగా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హాల్ టికెట్లు రానివారు విద్యార్థులు డౌన్లోడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. పాఠశాలకు సంబంధించిన యూనిఫామ్ ను ధరించి పరీక్ష కేంద్రానికి అనుమతించబోమని ఆయన స్పష్టం చేశారు. పరీక్ష సమయానికంటే గంట ముందు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. అనివార్య కారణాలవల్ల విద్యార్థులు ఐదు నిమిషాలు ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకున్న లోనికి అనుమతిస్తామని తెలిపారు. తప్పనిసరిగా 9.35 నిమిషాలకు పరీక్షా కేంద్రంలోకి చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో గల బుక్ స్టాళ్లను, జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలని డిఈఓ కోరారు.



## తెలంగాణ పోరు బిడ్డ ఠాణు నాయక్

**నూతనకల్ మార్చి 20నినాదం న్యూస్:** తెలంగాణ గిరిజన ఉద్యమ నాయకుడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా రజాకార్లను ఎదిరించిన ధైర్యశాలి ఠాణు నాయక్ 74వ వర్ధంతి సందర్భంగా గురువారం టిక్యతండా అతని నివాసంలో గిరిజన నాయకుడు భూక్య మహేష్ నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించరు. రామవరం దేశ్ ముఖ్ కఠారు నర్సింగరావు ఎడ్ల బండికి కట్టించి ఈడ్చుకుంటూ వచ్చి తండవాసులు చూస్తుండగా ఠాణునాయక్ ను 1950,మార్చి 20వ తేదీన కాల్చి చంపారని గుర్తు చేశారు. అలా ఠాణునాయక్ గొప్ప వీర పోరాట యోధుడుగా వీరమరణం పొందడన్నారు.



# దైవ దర్శనానికి వెళ్లి అనంత లోకాలకు

## శ్రీశైలం డ్యామ్‌లో పడి విద్యార్థి మృతి



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్):**
పుట్టినరోజు సందర్భంగా శ్రీశైలంలో గల మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్లి సాగర్ల సాయి అనే విద్యార్థి ప్రమాదవశాత్తు స్నానం చేస్తుండగా డ్యామ్ లో పడి మృతి చెందిన ఘటన జమ్మికుంటలో విషాదం నెలకొంది. మృతుడు సాయి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన సాగర్ల సుధాకర్ లక్ష్మీ దంపతుల కుమారుడు సాగర్ల సాయి తేజ(19) అనే విద్యార్థి హైదరాబాదులో పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. బుధవారం తన పుట్టినరోజు సందర్భంగా స్నేహితులతో కలిసి శ్రీశైలం దర్శనానికి వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడు. స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు డ్యాములో జారిపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సీఐ సృజన్ రెడ్డిని పరామర్శించిన

# కాంగ్రెస్ నేత తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి



**కరీంనగర్, మార్చి 20 (నినాదం న్యూస్):**
కరీంనగర్ టూ టౌన్ సిఐ కొరిపెల్లి సృజన్ రెడ్డి సోదరుడు మధుసూదన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం రోజున వారి స్వగ్రామమైన నిర్మల్ జిల్లా కేంద్రం శాంతినగర్ వారి నివాసంలో సృజన్ రెడ్డి కుటుంబ సభ్యులను స్వర్గీయ తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి పరామర్శించారు అనంతరం స్వర్గీయ మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపినారు మధుసూదన్ రెడ్డి మృతి చెందడం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు, పుల్యాల వినోద్ కుమార్, బిట్ల రాజు, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై హర్షం



**కరీంనగర్, మార్చి 20 (నినాదం న్యూస్):**
బీసీ లకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు అసెంబ్లీలో ఆమోదింప చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా కరీంనగర్ జిల్లా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్లో మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో ప్రవేశ పెట్టినటువంటి 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చేలా కేంద్రం పై ఒత్తిడీ తీసుకురావాలి ఆ బిల్లు పాస్ అయ్యే విధంగా పార్లమెంట్లో వివిధ రాష్ట్రాలకు సంబంధించిన ఎంపీలను ఒప్పించి బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించి బిల్లు అమలయ్యే విధంగా చూడాలని, అలాగే ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పించినప్పుడే పూర్తి ఫలాలు బీసీలకు అందుతాయి అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పోరాటాల ఫలితంగా వివిధ బీసీ సంఘాల కుల సంఘాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించేందుకు సహకరించిన వివిధ పార్టీలకు,అలాగే బీసీ ఉద్యమ కారులకి,కుల సంఘాల నాయకులకు బీసీ సంఘాల నాయకులకు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మనోజ్ గౌడ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మేకల పర్శరాం, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటీ స్వరూప, పెద్దపెల్లి జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్, కొమరవ్వ,పందుగ గంగా, మన్య సుమ,బోడ లక్ష్మి వివిధ జిల్లాల బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద

# 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### -కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్):**
కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి సంబంధించిన ఉత్తుర్వులు గురువారం నాడు వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

# మాదిగలు మందకృష్ణ మాదిగ మాటలను నమ్మవద్దు

### -ఆరేపల్లి మోహన్ మాజీ ఎమ్మెల్యే

**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీ పాదయాత్రలో బీసీ కుల గణన చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం రాహుల్ గాంధీ సూచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రివర్గానికి బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపు కుంటున్నా ము. రాష్ట్రంలో మాలా మాదిగ నేతకాని బుడిగజంగాలు ఈ నాలుగు జాతులే అన్ని రంగాల్లో ముందున్నాయి 1994లో మందకృష్ణ మాదిగ ఉద్యమం చేపట్టి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ద్వారా మాదిగ ఉద్యమం ఉవ్వెత్తున లేచింది ఎన్నో సందర్భాల్లో బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి చేయని సందర్భంలో చిట్టచివరికి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఏబిసిడి వర్గీకరణ చేయాలని సదుద్దేశంతో తీర్పు వచ్చిన సుమారు గంటలోపే ముఖ్యమంత్రి స్వయంగా శాసనసభలో వర్గీకరణ చేస్తాం అని చెప్పి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు కట్టుబడి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని చెప్పి దానికి అనుకూలంగా వన్ మెన్ కమిషన్ వేయడంతో పాటు అంతకుముందు సుప్రీంకోర్టులో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమమైన న్యాయ వాదులను సుప్రీంకోర్టులో నియమించి వారికి తగిన ఫీజు చెల్లించి కోర్టులో కేసు గెలవడానికి పెద్దలు రేవంత్ రెడ్డి చొరవ తీసుకున్నారు తీర్పు వచ్చిన రోజే ముఖ్యమంత్రి ఏక సభ్య కమిషన్ వేసి 34 కులాల దరఖాస్తులు తీసుకొని పరిశీలించిన మీదట కమిషన్ నివేదిక ఆధారంగా ఏబిసిడి వర్గీకరణ చేయడానికి ముందుకు వచ్చి అసెంబ్లీలో ఏకగ్రీవంగా బిల్లు పాస్ అయ్యేలా చూసినందుకు రేవంత్ రెడ్డి కి కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర రాజ నరసింహ, సహకరించిన మంత్రివర్గ సభ్యులు పొన్నం ప్రభాకర్, దుద్దిల్ల శ్రీధర్ బాబు కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ విధానం

# 1967లోనే ఉంది

### -బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్):**
వన్ నేషన్ , వన్ ఎలక్షన్ విధానం (జమిలి ఎన్నికల) 1967 లోనే ఉందని , ఆ రోజున దేశవ్యాప్తంగా లోక్ సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయని , జమిలి ఎన్నిక విధానం కొత్తేమీ కాదని , ప్రస్తుత పరిస్థితుల్లో దేశ భవిష్యత్తు కోసం జమిలి ఎన్నికలే శ్రేయస్కరమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున జమ్మికుంట బిజెపి శాఖ ఆధ్వర్యంలో వన్ నేషన్ , వన్ ఎలక్షన్ వర్క్ షాప్ ప్రోగ్రాం జరిగింది. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే భారీగా ప్రభుత్వ ధన వృధా ఖర్చులుతగ్గుతాయన్నారు.కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు పదేపదే పలుమార్లు ఎన్నికలు జరగకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు.

Chola
Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రీయల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032,టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|
| రుణ ఖాతా నెం.(లు): HL22KRM000122146 1. శ్రీ/ శ్రీమతి ముజీబ్ ఖాన్, 2. శ్రీ/ శ్రీమతి నజీయా బేగం, ఇరువురి నివాసం : ఇం.నెం.2-1334/2, పెద్దపల్లి, అంబేద్కర్‌నగర్ కాలనీ, కరీంనగర్, తెలంగాణ-505172, మరియు ఇం.నెం.2-1334/ఎఫ్/బి, సర్వే నెం.309, బందారికుంట, ప్రగతి నగర్, పెద్దపల్లి టౌన్ & జిల్లా, బందారికుంట, ప్రగతి నగర్, పెద్దపల్లి టౌన్, పెద్దపల్లి జిల్లా, తెలంగాణ-505172. | ₹ 25,00,000/- | 17.03.2025 తేది: 11.03.2025 నాటికి రూ. 26,08,368/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ఎనిమిది వేల మూడు వందల అరవై ఎనిమిది మాత్రమే) | రిజిస్ట్రేషన్ జిల్లా, కరీంనగర్ సబ్ జిల్లా పెద్దపల్లిలోపల పెద్దపల్లి జిల్లా, జిల్లా పరిషత్ పెద్దపల్లి, మండల పరిషత్ పెద్దపల్లి, పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి పట్టణంలోని బందారికుంట ప్రాంతం వద్ద గల సర్వే నెం.309లో 202.34 చ.మీ.ల విస్తీర్ణమునకు సమానమైన 242.00 చ.గ.ల విస్తీర్ణములో ఇం.నెం.2-1-334/1/ఎఫ్ ప్రక్కన గల ఖాళీ ప్లాట్ యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : 12'-0" వెడల్పు రోడ్, దక్షిణం : మహబూబ్ అలీ, మజీద్ ఖాళీ స్థలం, తూర్పు : తాటిపలి& చంద్రయ్య ఇల్లు, ఇం.నెం.2-1-334/1/ఎఫ్, పడమర : అబీద్ ఇల్లు. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేన్నట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలో తీసుకోవచ్చును.
ప్రదేశం : పెద్దపల్లి, తెలంగాణ,
తేది : 17.03.2025
సం/- అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

# ఘనంగా ఈటెల రాజేందర్ జన్మదిన వేడుకలు





- జన హృదయ నేతకు జన నిరాజనం
- మసీదుల్లో ప్రార్ధనలు రక్తదాన శిబిరాలు

**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్) :**
జనహృదయనేత మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు బిజెపి కార్యకర్తలు నాయకులు నియోజకవర్గంలో అట్టహాసంగా నిర్వహించారు. జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెపు రవి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్ ఆధ్వర్యంలో బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక పూజలు చేసి ఈటెల రాజేందర్ క్షేమంగా ఉండాలని అల్లాను ప్రార్థించారు. బిజెపి యువ నాయకుడు పసునూటి శివ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. నియోజకవర్గంతో ఈటెల రాజేందర్ దూరంగా ఉన్నప్పటికీ ఆయన మీద అభిమానం మాత్రం తగ్గలేదు. ఈటెల రాజేందర్ ఎప్పుడు నియోజకవర్గానికి వచ్చిన వేలాది మంది అభిమానులు ఆయన పిలువక ముందే ఆయన వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈటెల రాజేందర్ జన్మదిన పురస్కరించుకొని హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ చూసినా ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఆయన క్షేమంగా ఉండాలని భవిష్యత్తులో హుజురాబాద్ కు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారు పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.

# రైతులకు రాయితీపై యంత్రాలు



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్):**
వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకము కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరములో 50శాతము పై సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాల్లో బ్యాటరీ (స్ప్రేయర్స్-32, పవర్ (స్ప్రేయర్స్ -32, రోటావేటర్స్ -20 మరియు (డిస్క్ హారోస్/కల్టివేటర్స్/వీడీ ప్లవ్/కేజ్ వీల్స్)-22 పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆసక్తి మరియు అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు పత్రముతో ఒక ఫోటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ జిరాక్స్ ట్రాక్టర్ తో పని చేయు యంత్రాలకు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి ఆయా మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఇవ్వగలరని తెలిపారు.

# పది పరీక్షలు ప్రశాంతంగా రాయండి


- భయంతో కాకుండా బాధ్యతతో ముందుకు వెళ్ళండి
- పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ప్రణవ్




**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్) :**
సంవత్సరకాలం కష్టపడి చదువుకొని నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి భయాందోళనలు చెందకుండా రాసి మంచి మార్కులు సంపాదించుకోవాలని పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పి వారికి శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు. గురువారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాసే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారిలో ఉన్న భయాన్ని పోగొట్టే విధంగా వారిని మానసికంగా సిద్ధం చేసి పరీక్ష కేంద్రానికి పంపాలని ఆయన సూచించారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా ధైర్యంగా పరీక్ష కేంద్రానికి వెళ్లి పరీక్ష రాయాలని వారికి సూచించారు. మనిషి జీవితంలో గెలుపు ఓటములు సహజమని ఒకసారి పరీక్ష ఫెయిల్ అయితే జీవితంలో అన్ని ఫెయిల్ అయినట్టు కాదని ధైర్యంతో ముందడుగు వేయాలని వారికి తెలిపారు. గురువారం నుండి ప్రారంభమయ్యే 10 పరీక్షలను ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాసి మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మీరందరూ కూడా మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని మీకు మరొకసారి మా తరపునుండి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఆయన పేర్కొన్నారు.

# పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు
- పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు
- విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలిపిన ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్):**
హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు ఉంటుందని విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఒక ప్రకటనలో తెలిపారు.హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీల కు, మైకులు, డిజే లతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిస౦రాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గంలో విస్తృత పర్యటించిన ఎమ్మెల్యే గంగుల

- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయిన ప్రజలకు చేసింది శూన్యం
- ఎమ్మెల్యే గంగులకమలాకర్



**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్)** గురువారం రోజున కరీంనగర్ నియోజకవర్గం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విస్తృతంగా పర్యటించారు. మొదటగా కొత్తపెల్లి మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గంగులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాలను అందించి శాలువాతో సత్కరించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసినటువంటి సిఆర్ఆర్ నిధులు సుమారు నాలుగున్నర కోట్ల రూపాయలతో ఖాజీపూర్ నుండి బలవాని పల్లెకు వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి భూమి పూజ చేశారు. కాంట్రాక్టర్లకు అధికారులకు తగు సూచనలు చేశారు. రోడ్డును నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అక్కడినుండి కరీంనగర్ పట్టణంలోని 21వ డివిజన్ సీతారాంపూర్ కు చేరుకున్న ఎమ్మెల్యే గంగుల స్థానిక మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్ తో కలిసి, డిఎంఎఫ్టి నిధులు సుమారు 40 లక్షల రూపాయలతో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. తదనంతరం కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని గోపాలపూర్ వార్డులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు కోటిన్నర రూపాయల సిఆర్ఆర్ నిధుల ద్వారా గోపాలపూర్ నుండి మల్లికార్జున స్వామి ఆలయానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అయినప్పటికీ ప్రజలకు చేసింది, శూన్యమన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని నెలలు అయినా నియోజకవర్గానికి ఒక్క రూపాయి మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగులతో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కొత్తపెల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత- మహేష్, మాజీ కార్పొరేటర్ వంగపల్లి రాజేందర్ రావు, బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఖాజీపూర్ మాజీ సర్పంచ్లు, శేఖర్ రావు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, నాయకులు తిరుపతి, శ్రీనివాస్, లింగయ్య. లు ఉన్నారు.

## ఎన్నికల విధానంలో సమూల మార్పులు జరగాలి



**కరీంనగర్, మార్చి 20(నినాదం న్యూస్):**
భారతదేశ ఎన్నికల విధానంలో ఒకే దేశం ఒకే ఎన్నిక జమిలి ఎన్నికలు విధానం అత్యవసరమని నగర పశ్చిమ జోన్ వన్ నేషన్, వన్ ఎలక్షన్ వర్క్ షాప్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి అన్నారు.నగర పశ్చిమ జోన్ పరిధిలోని డివిజన్ల రాష్ట్ర, జిల్లా ,జోన్ల బిజెపి నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులతో వన్ నేషన్ వన్ ఎలక్షన్ వర్క్ షాప్ వెస్ట్ జోన్ కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు, సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో, పార్లమెంటుకు శాసనసభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల ఖర్చు బాగా తగ్గుతుందని, తరచుగా వివిధ కారణాలతో ఎన్నికలు జరగడం వల్ల దేశం ,రాష్ట్రం అభివృద్ధిలో కుంటు పడుతుందని, ప్రస్తుతం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానంలో ఎన్నికలు నిర్వహించాలని అన్నారు, ఇట్టి ఎన్నిక విధానంపై అన్ని డివిజన్లకూడలిలో సమావేశాలు నిర్వహించి ప్రజలకు తెలియజేయాలని అన్నారు,ఒకే దేశం ఒకే ఎన్నిక జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, నాయకులు దూబాల శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, బండ రమణారెడ్డి,ఎన్నం ప్రకాష్, వాసు, కో కన్వీనర్ ఎలకపల్లి రమేష్, తిరుమల్ రెడ్డి, పాల్గొన్నారు.

## ఘనంగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఏకత్వ 2025 వార్షికోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం 129 డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో ఘనంగా "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.అనంతరం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తో పాటు ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ పట్టుదల, ఆత్మవిశ్వాసం, స్వయం కృషితో ఎంతో ఎత్తుకు ఎదిగిన మల్లారెడ్డి విద్యాసంస్థల అధినేత చామకూర మల్లారెడ్డి నేటి యువతరానికి ఆదర్శమన్నారు. విద్యార్థులు విద్యతోపాటు వారికి ఇష్టమైన రంగాలలో రాణించేలా ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని సూచించారు. మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఈసీఐఎల్ చౌరస్తాలో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

- మహనీయుల చిత్రపటాలకు పాలాభిషేకం



**కాప్రా మార్చ్ 20 (నినాదం న్యూస్):** ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ, బిసి రిజర్వేషన్ల బిల్లును శాసనసభల్లో ఆమోదం తెలుపటాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఈసీఐఎల్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు శాసనసభల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమైందన్నారు.బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును కూడా ఆమోదించి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. ఇక రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ హామీలు పక్కగా అమలు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవరెడ్డి, కొత్త అంజిరెడ్డి, పెద్ది శ్రీనివాస్, అజీజ్, నరసింహ , కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దాహం తీర్చేందుకు చలి వేంద్రాలు దోహదపడతాయి



**మహేశ్వరం, మార్చి 20 ( నినాదం న్యూస్) :** వేసవిలో దాహం తీర్చుకునేందుకు తలకొండపల్లి లోని ప్రధాన కూడళ్లలో ఈసరి రాజు, మంతాపురం రాము వారి జ్ఞాపకార్థంతో చలివేంద్రాలు ఎంతో దోహదపడతాయని బిజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ అన్నారు. గురువారం జలమే జగతికి ప్రాణాధారం జలమే ప్రగతికి మూలాధారం తలకొండ పల్లి మండలం బి జె వై ఎం ఆధ్వర్యంలో కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాల ఏర్పాటుకు మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. రాజు మరియు రాము జ్ఞాపకార్థం తో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు తిరుమణి రవి గౌడ్, కండె జగతయ్య గుప్త, బిజెపి రాష్ట్ర నాయకులు శేఖర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సుదర్శన్ ముదిరాజ్, పోతు గంటి మహేష్, శాంత కుమారి యాదయ్య, పద్మ వెంకటేష్ ను కం రమేష్, ఈసరి నరేష్, గిరి, ప్రసాద్, నరసింహ, చెన్నయ్య, చంద్రయ్య, మంగలి పర్వతాలు, పద్మ రాము, మార్చ శివ, ప్రవీణ్, మల్లేష్ పెద్దలు అభిమానులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చుటకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగం

- కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ 127 డివిజన్ ఆదర్శ్ నగర్ లో అలవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు.
ఈ సంధర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుతో వాహనదారులు, బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చుటకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. చలివేంద్రాల ఏర్పాటుతో ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. సామాజిక సేవా కలిగిన వారు దాతలు ముందుకు వచ్చి మరిన్ని చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్, ఆదర్శ్ నగర్ కాలనీ వెల్ఫేర్ ప్రెసిడెంట్ శంకరయ్య, సౌభాగ్య నగర్ వెల్ఫేర్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, నాయకులు రవీందర్ గుప్తా, మహిళ నాయకురాలు అరుణ పాల్, నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్ మరియు అలవి హాస్పిటల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో చిల్కానగర్ డివిజన్

- కోటి రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి20 (నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం చిల్కానగర్ డివిజన్ లో సుమారు 1 కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు నియోజక వర్గం శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. బ్యాంక్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కళ్యాణపురి ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు మోటార్ పనులకు శంకుస్థాపన చేశారు. హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు. చిల్కానగర్ గుట్టపై, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, నార్త్ కళ్యాణ్ పూరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ నీ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో అటు బస్తీలలో కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరుపుతున్నామని డివిజన్ లో మౌలిక సదుపాయాలు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, సీవరేజ్ లైన్లు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అదేవిధంగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రతినిత్యం ప్రజలతో మమేకమై తిరుగుతూ కాలనీలలో బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్ లోని 80శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని ముఖ్యంగా తమ నాయకులు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో డీఈ వెన్నెల గౌడ్, ఏ ఈ రాధిక , టిఆర్ఎస్ పార్టీ నాయ కులు, మహిళా నాయకురాలు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు కాలనీలోని సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 24న పటాన్ చెరులో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు



**జిన్నారం/పటాన్ చెరు మార్చి 20 (నినాదం న్యూస్) :** రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఈ నెల 24వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పటాన్ చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత పెద్దలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఇఫ్తార్ విందు ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.... మతపెద్దల సూచనలకు అనుగుణంగా ఈ నెల 24వ తేదీన ఇఫ్తార్ విందు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులందరూ భారీ సంఖ్యలో విందుకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. గత 25 సంవత్సరాలుగా రంజాన్ పురస్కరించుకొని ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత అందించడంతోపాటు.. సొంత నిధులతో మసీదులు, ఆశిరా?నాలు నిర్మించి వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపాడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎఎంసి మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, షేక్ హుస్సేన్, అఫ్జల్, లియాకత్, హమీద్, అజ్మత్, మోసిన్, మేరాజ్ ఖాన్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షణీయం

- జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు
- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం



**జిన్నారం/ పటాన్ చెరు మార్చి 20 (నినాదం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిన్నారం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. రవీందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, వడ్డె కృష్ణ, రాజు గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ అశోక్ శ్రీనివాస్, రమేష్, యనగండ్ల నరేందర్, కొనింటి మహేష్, పట్నం శ్రీనివాస్ , పుట్టి భాస్కర్, రమేష్, భవాని, అశోక్, పంబాల గణేశ్ , ప్రవీణ్, కృష్ణ రెడ్డి, పల్నాటి భాస్కర్ కోటేష్ వెంకటేష్ వీరేందర్ మల్లేష్ బాలేష్ , శ్రీరాములు , బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- మార్చి 24న ఇందిరా పార్కు వద్ద ధర్నాలను జయప్రదం చేయండి
- సీఐటీయు జిల్లా నాయకులు ఉన్ని కృష్ణ



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి20,(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ప్రేమలత మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 10 నెలల వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. హామీ అమలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 8 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు, 3 నెలల వేతన బకాయిలు ఉన్నాయి.. బకాయిలు వెంటనే చెల్లించాలని, వంటకు అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. 24న ఇందిరా పార్క్ వద్ద ధర్నాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. 2024 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు 10,000 రూపాయల వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తున్నా నేటికీ అమలు లేదు. మధ్యాహ్న భోజన నిర్వహణలో పనిచేస్తున్న మహిళలంతా అట్టడుగు వర్గాలకు చెందినవారు. వారికిచ్చే వేతనం చాలా తక్కువ. అది కూడా నెలల తరబడి పెండింగ్ ఉంటుంది. 2025 మార్చి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనం పెంపుకై బడ్జెట్ కేటాయించి ఎన్నికల హామీ ప్రకారం ప్రతి కార్మికురాలికి రూ.10,000/-లు వారి వ్యక్తిగత ఖాతాలో వేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 8 నెలల నుండి కోడిగుడ్ల బిల్లులు, 3 నెలల నుండి వేతనాలు బకాయిలున్నాయి. ఒకపక్క వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని కార్మికులను అధికారులు ఒత్తిడి చేస్తున్నారు. ప్రభుత్వం గుడ్డుకిచ్చే బడ్జెట్తో రెండు గుడ్లు కూడా రావు. పైగా 3 గుడ్లు పెట్టాలని, గతంలో పెట్టిన వాటికి 8 నెలల నుండి బిల్లులు పెండింగ్లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పులు చేసి పెడతారు. కనుక గుడ్లను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లుగా ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్ శ్రీనివాస్, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా నాయకులలో విజయలక్ష్మి భాగ్య మంజుల మధ్యాహ్న భోజన కార్మికులుపాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సీసీ రోడ్లు సకాలంలో పూర్తి చేయాలి

- కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్) :** కుతుబుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్ వన్ వెంకటేశ్వర స్వామి గుడి వెనుక భాగంలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు పనులను బిజెపి నాయకులు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి స్థానిక పార్టీ నేతలతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిన సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్థానిక నేతలు అధికారులు పాల్గొన్నారు.



## ఎల్ఐసీ ఏజెంట్ల ప్రతినిధులతో రాహుల్ గాంధీ భేటీ



**మహేశ్వరం, మార్చి 20 ( నినాదం న్యూస్) :** పేదలకు తక్కువ ధరలకే ఇన్సూరెన్స్ అందించే అంశాన్ని తానులోక్ సభలో లేవనెత్తుతానని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చెప్పారు. పార్లమెంట్ హస్ కాంప్లెక్స్ లోని తన కార్యాలయంలో ఎన్ఐసీ ఏజెంట్ల సిబ్బందిని రాహుల్ గాంధీ కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను విన్న రాహుల్ గాంధీ ఈ విషయాన్ని తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు. ఏజెంట్ల స్థానాన్ని బలహీనపరిచే ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డీఏఐ), ఎస్ఐసీ నిబంధనలలో ఇటీవలి మార్పుల గురించి ఏజెంట్ల బృందం ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపారు. సామాజిక భద్రత లేని పేదలకు సరసమైన బీమాను అందించడమే లక్ష్యంగా 1956 లో ఎల్ ఐసీ ని స్థాపించారు. ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువతో ఘనంగా సత్కరించారు. ఎల్బీసీ లక్ష్యాలను కాపాడే విషయంలో ఈ సమస్యను తాను లోక్ సభలో ప్రస్తావిస్తానని భరోసా ఇచ్చారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు చట్టపరమైన హక్కులు, వారి పనులకు సంబంధించిన సమస్యలపై వారి ప్రతినిధుల బృందం సభ్యులతో రాహుల్ గాంధీ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్లకు ప్రతినిత్యం వహిస్తున్న నాలుగు అఖిల భారత యూనియన్ల బృందం పార్లమెంట్ హౌస్ లో ఎల్ఓపి రాహుల్ గాంధీతో సమావేశం అయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



**అల్వాల్, మార్చి 20 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన నలుగురు లబ్ధిదారులు వైష్ణవ దేవి 14.000, కిరణ్ లోయ, 60.000, శ్రీదేవి 60.00, ఎలోన్ 36.000లు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రాము యాదవ్, జగదీష్ గౌడ్, బైరు అనిల్, తదితరులు ఉన్నారు

## గంగారం పెద్ద చెరువును కార్పోరేటర్‌తో కలిసి సందర్శించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**శేరిలింగంపల్లి జోన్ ( నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం పెద్ద చేరువులో మట్టి నింపుతున్నారని పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ఇచ్చిన సమాచారం మేరకు చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి అధికారులతో కలిసి ఏవి.రంగనాథ్ సందర్శించారు. చెరువులో మట్టి నింపుతున్న ప్రాంతాలను ఏవి.రంగనాథ్ పరిశీలించారు.. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ చెరువులో మట్టి నింపుతున్న వారిపై ఇప్పటికే కేసులు పెట్టడం జరిగిందని..హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక చెరువుల్లో మట్టి నింపినవారిపై తామే నేరుగా కేసులు పెడతామని ఆయన చెప్పారు. గంగారం చెరువుకి సంబంధించి అన్ని శాఖల అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు..భూమి తమది అని చెబుతున్నవారు అన్ని పత్రాలతో హాజరు కావా లని ఆయన సూచించారు.. మట్టి డంపింగ్ కు అడ్డుకట్ట వేస్తామని ఆయన స్పష్టం చేశారు.గంగారం చెరువులో ఐదు ఎకరాలు కబ్జాకు గురైందని ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ సమాచారం మేరకు ఈ రోజు రావడం జరిగింది తేలిపారు అనంతరం చందానగర్ డివిజన్ కార్పోరేటర్ శ్రీమతి మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గంగారం పెద్ద చేరువు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చేరు వు సుందరికరణ పనులు చేపట్టడం జరిగిందని..చేరువు బఫర్ జోన్ కు సంబంధించిన సమస్యలు ఉంటే హైడ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే సమావేశంలో పాల్గొన్నాలని సూచించారు.. ఈ కార్యక్రమాంలో స్థానిక కాలని వాసులు పాల్గొన్నారు.

# రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

**- అందుకే 700 కోట్లతో భవనాల నిర్మాణం**

**- జగన్‌పై మంత్రి లోకేశ్ విమర్శలు**



**విజయవాడ, మార్చి20 (నినాదం న్యూస్):** వైసీసీ నేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు.. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేష్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ.. పైవిధంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలస్ గురించి నారా లోకేష్ మాట్లాడుతూ.. 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్.. తర్వాత అది శిశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి.. అంత విలాసవంతమై భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ.. 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శిశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించింది' అని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరిలను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయల ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

# విశాఖ, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి

- **పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ**
- **సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తాం**
- **సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి**

**అమరావతి, మార్చి 20(నినాదం న్యూస్):** విశాఖపట్నం, తిరుపతిలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి త్వరలో కొత్త పాలసీ తీసుకురాబోతున్నట్టు చెప్పారు. సినీ ప్రముఖులతో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. విశాఖపట్నంలో సినీపరిశ్రమ అభివృద్ధి, గిరిజన ప్రాంతాల్లో పర్యాటకాభివృద్ధిపై మండలిలో ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. విశాఖలో చలన చిత్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్న మంత్రి... కూటమి ప్రభుత్వం రాగానే సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన పెద్దలతో చర్చించారని, హైదరాబాద్ తరహాలో స్టూడియోలను రాష్ట్రంలో ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరినట్లు- తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్లు ఉన్నాయని, స్టూడియోలు నిర్మిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని నిర్మాతలను చెప్పినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం ద్వారా లేక పీపీపీ మోడ్‌లో స్టూడియోల నిర్మాణానికి సహకారం అందిస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియోకు గతంలో 34 ఎకరాలు కేటాయించగా.. గత ప్రభుత్వం ఇందులో 15 ఎకరాలు లేఅవుట్లు- వేసి ఇతర అవసరాలకు మళ్లించిందన్నారు. రాబోయే రోజుల్లో 34 ఎకరాలను సినీ పరిశ్రమకు వినియోగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. గిరిజన ప్రాంతాలకు సంబంధించి 1/70 చట్టాన్ని సవరించే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని, గిరిజనుల భాగస్వామ్యంతో పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# త్వరలోనే తెలుగుదేశంలో చేరుతా

- **వైకాపా మోసాలను తట్టుకోలేకే రాజీనామా**
- **ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ వెల్లడి**

**గుంటూరు,మార్చి 20(నినాదం న్యూస్):** ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీ లో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదు. అందుకే వైకాపాకు రాజీనామా చేస్తున్నా. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాతే పార్టీ మారుతున్నా. ఆత్మగౌరవం కోసమే వైకాపాను వీడుతున్నా. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా' అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

# వల్లభనేని వంశీ బెయిల్ తీర్పు నేటికి వాయిదా

**విజయవాడ,మార్చి 20(నినాదం న్యూస్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పై తీర్పు శుక్రవారానికి వాయిదా పడింది. సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన న్యాయస్థానం తీర్పు రేపు తుది తీర్పు వెల్లడిస్తామని కోర్టు తెలిపింది.మరోవైపు, గన్నవరం టీ-డీపీ ఆఫీసుపై దాడి కేసులో వల్లభనేని వంశీని ప్రశ్నించేందుకు ఐదు రోజుల పాటు- తమ కస్టడీకి ఇవ్వాలని సీఐడీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన విజయవాడ సీఐడీ న్యాయస్థానం మూడు రోజుల పాటు- పోలీస్ కస్టడీలో విచారణ చేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. కాగా, ఈ కేసులో ఆ71గా ఉన్న వంశీ ఇప్పటికే రిమాండ్ లో ఉన్నారు.


# వెలుగుబండ జలాలలతోనే సమస్యకు పరిష్కారం

**- మార్కాపురం జిల్లా హామీని నిలబెట్టుకోవాలి**

**మార్కాపురం,మార్చి 20 (నినాదం న్యూస్):** ఏడారిగా మారుతున్న పశ్చిమ ప్రకాశంలో వెలుగొండ జలాలు పారించడం ఒకటే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు పేర్కొన్నారు. దీంతోపాటు ప్రభుత్వం మెడికల్ కళాశాల నిర్మాణం ప్రభుత్వమే నిర్మించాలన్నారు. మార్కాపురం జిల్లా చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవాలన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఓట్లు సీట్లు కోసమే ఈ ప్రాంత ప్రజలను వాడుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఈ ప్రాంతంలో పర్యటించిన చంద్రబాబు ఎన్నో హామీలు ఇచ్చారన్నారు. ఆ హామీలు ఏ ఒక్కటి నెరవేర్చే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ప్రభుత్వానికి పది నెలల సమయం ఇచ్చిన చిన్న పని కూడా చేయలేదన్నారు. ఇటీవల మార్కాపురం విచ్చేసిన చంద్రబాబు ఎలాంటి ప్రకటన చేయకుండానే వెళ్లిపోయారన్నారు.

# ఎస్సీల్లో బుడగజంగం కులం చేరిక

- **ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం.. కేంద్రానికి నివేదిక**
- **దళితులకు పెద్దపీట వేసిన ఘనత టీడీపీదన్న సీఎం చంద్రబాబు**



**అమరావతి, మార్చి 20(నినాదం న్యూస్):** బుడగ జంగం కులా న్ని ఎస్సీలో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని చంద్రబాబు అన్నారు. దళితులకు పెద్దపీట గతంలో వేశామని, ఇప్పుడూ అందుకు కట్టబుడి పనిచేస్తున్నా మని వెల్లడించారు. లోక్‌సభ స్పీకర్‌గా బాలయోగిని, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతిని చేశామని, ఆ ఘనత తెలుగుదేశం పార్టీదని అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు. ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ- వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందే నని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ- అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ- వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం అని వివరించారు. లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం అంటూ.. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభాభారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదేనన్నారు. ఎస్సీ అయిన కాకి మాధవరావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటె-డ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసిందని అన్నారు. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టు-బడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా. రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటు నందించాలి. పేదరికంలో ఉన్న 30లక్షల కుటు-ంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు- చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# ఎస్సీవర్గీకరణ హీరోలు మందకృష్ణ, చంద్రబాబు

- **వారిద్దరి వల్లనే వర్గీకరణకు న్యాయం దక్కింది**
- **మందకృష్ణ గుండె ధైర్యంతో మాదిగలకు బలం**
- **ఎస్సీవర్గీకరణ చర్చలో పవన్ కళ్యాణ్**



**అమరావతి,మార్చి 20(నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నట్లు పవన్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ చేసిన చంద్రబాబుకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణతో అందరికీ మేలు జరుగుతుందని ఆశిస్తున్నట్లు- ఆయన తెలిపారు. మాదగ కులానికి వన్నె తెచ్చిన మందకృష్ణకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. అసమానతలపై ఇంకా పోరాటం చేయాల్సి ఉందన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. వర్గీకరణపై ఇచ్చిన మాట సీఎం చంద్రబాబు నిలబెట్టుకున్నారని అన్నారు.

ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు మాట్లాడుతూ.. కమిషన్ నివేదిక ప్రకారం జిల్లాల వారీగా దామాషా ప్రకారం రిజర్వేషన్ విధానం అమలు చేయాలని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు చొరవతో దళితులు అగ్రపథాన నిలిచారని గుర్తు చేశారు. దళిత వాడల్లో సంపద సృష్టి జరిగిందని వివరించారు. 800 ఎకరాలు దళితుల భూములు ఇడుపులపాయ ఎస్టేట్‌లో జగన్‌రెడ్డి కుంటుంబం ఆక్రమించుకుందని ఆయన ఆరోపించారు. టీడీపీ మరో ఎమ్మెల్యే కొండ్రు మురళీ మోహన్ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎస్సీలకు సంబంధించిన అనేక పథకాలను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ కోసం టీడీపీ మొదటి నుంచీ కట్టు-బడి ఉందని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు ఎస్సీ వర్గికరణపై ఏక సభ్య కమిషన్ నివేదికను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ఉభయ సభల ముందు ప్రవేశపెట్టారు. దీనిపై స్వల్పకాలిక చర్చ జరిగింది. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం చంద్రబాబు నాయుడితోపాటు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ తదితరులు సభలో మాట్లాడారు.

# వర్షాకాలానికి ముందే కాలువల్లో పూడికతీత

- **అధికారులకు మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆదేశాలు**

**అమరావతి,మార్చి 20(నినాదం న్యూస్):** ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాలతో మున్సిపాలిటీల్లో స్వచ్ఛతపై ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కమిషనర్లతో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభానికి ముందే అన్ని డ్రెయిన్లలో సిల్ట్ తొలగించాలి అని సూచించారు. సిల్ట్ తొలగింపుపై ప్రతి వారం నివేదికలు పంపించాలి అని తెలిపారు. చెత్త డంపింగ్ సైట్లలో ఉన్న చెత్తను పూర్తిగా తొలగించి సీసీటీ-వీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి అని పేర్కొన్నారు. ఇక, సింగిల్ యూజ్ ఎలాస్టిక్ వాడకంపై కఠినంగా వ్యవహరించాలి అని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ-లో ఖచ్చితంగా ఒక మోడల్ స్వర్ణాంధ్ర పార్క్ ఏర్పాటు- చేయాలి అని చెప్పారు. పచ్చదనం, పార్కుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి అని పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్రా ప్రచారాన్ని నిజమైన ప్రజల కార్యక్రమంగా రూపొందించాలి ఐఏఎస్ అధికారి సురేష్ వెల్లడించారు.

# పథకాల పేర్లు మార్పులు

**- రాజకీయ రచ్చ చేస్తున్న నేతలు**

**విశాఖపట్టణం, మార్చి20(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో పేర్లమార్పు వివాదం మరోసారి రాజకీయరచ్చ రేపుతోంది. మొన్న హెల్త్ యూనివర్సిటీ- ..నిన్న కడప జిల్లా..తాజాగా విశాఖ క్రికెట్ స్టేడియం..ఇలా పేర్లను తొలగించడంపై వైరాపా ఆందోళనలకు దిగుతోంది. ఇందులో విశాఖ స్టేడియం ఇప్పుడు పేరు మార్చుకుంది. గతంలో హెల్త్ వర్సిటీకి ఎన్నో ఏళ్లుగా ఎన్టీఆర్ పేరు ఉండేది. జగన్ దానిని కెటికి వైఎస్ పేరు తగిలించారు. కడప జిల్లాను కేవలం వైఎస్సార్ జిల్లాగా చేశారు. ఇక్కడ ప్రజల సెంటిమెంట్‌ను దెబ్బతీసారు. జగన్ అధికారంలోకి రాగానే కూల్చివేతలతో మొదలు పెట్టారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భవనాన్ని కూల్చారు. ఇలా ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో ఆడుకుంటున్నాయి. ఇష్టారాజ్యంగా పేర్లు మారుస్తున్నారు. దీనికి స్వస్తి పలకాల్సి ఉంది. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లాగా మార్చింది., ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరును యధాతథంగా మార్చేసింది. ప్రభుత్వం. అటు- పథకాలకు..ఇటు- కట్టడాలకు దివంగత సీఎం వైఎస్ పేరు తొలగించడంపై వైసీపీ మండిపడుతోంది... ప్రభుత్వ తీరును నిరసిస్తూ విశాఖలో ఆందోళనకు పిలుపునిచ్చింది.. దీంతో అక్కడ వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన కార్యకర్తలు వైఎస్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఇటీవలే వైయస్ఆర్ జిల్లా పేరును వైయస్ఆర్ కడప జిల్లాగా..వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ- పేరును తాడిగడప మున్సిపాలిటీగా మార్పు చేస్తూ ఏపీ కేబినెట్ నిర్ణయం తీసుకుంది... ఇప్పుడు తాజాగా విశాఖలోని డాక్టర్ వైఎస్ఆర్ ఏసీబీ వీడీసీఎం స్టేడియం పేరులో..వైఎస్ఆర్ పేరు మాయమయింది. దీంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నాగార్జున యూనివర్సిటీలో వైఎస్ విగ్రహాన్ని తొలగించారని.. బాపట్లలో వైఎస్సార్ విగ్రహాన్ని తగలబెట్టారని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.. విశాఖలోని స్టేడియంకు వైఎస్ఆర్ పేరును తొలగించడాన్నినిరసిస్తూ నేడు స్టేడియం దగ్గర ఆందోళనకు దిగారు. ఏపీలో అధికారం మారినప్పుడల్లా పేర్ల మార్పుపై రాజకీయ రచ్చ కొనసాగుతోంది. గతంలో విజయవాడ లోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ- పేరును వైసీపీ ప్రభుత్వం వైయస్సార్ హెల్త్ వర్సిటీగా మార్చింది. ఇది కావాలని చేసి లేని రచ్చను చేసింది. అధికారంలోకి రాగానే తిరిగి ఎన్టీఆర్ పేరును హెల్త్‌వర్సిటీకి పెట్టింది కూటమి ప్రభుత్వం. విశాఖ సీతకొండ హిల్‌వ్యూ పాయింట్‌ను గత వైసీపీ ప్రభుత్వం.. వైయస్ పేరు పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి అబ్దుల్ కలామ్ వ్యూ పాయింట్‌గా పేరు మార్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టీడీపీ హయాంలో అమలైన పలు పథకాల పేర్లను మార్చేసింది జగన్ ప్రభుత్వం.. జగనన్న, వైఎస్ఆర్ పేర్లతో పథకాలను అమలు చేసింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జగన్, వైఎస్ఆర్ పేర్లతో ఉన్న పథకాలకు కొత్త పేర్లు పెట్టింది. జగనన్న అమ్మఒడి పేరును తల్లికి వందనంగా మార్చగా.. జగనన్న విద్యా కానుక పథకాన్ని 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర' అని పేరు పెట్టారు. అలాగే, జగనన్న గోరుముద్దను 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం'గా మార్పు చేశారు. జగనన్న ఆణిముత్యాలును 'అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కారం'గా మార్చింది ప్రభుత్వం. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెనల పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్'గా మార్చారు. జగనన్న విద్యాదీవెన పథకం 'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'గా మార్చింది కొత్త ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పేరు కాస్తా.. ఎన్టీఆర్ ఆరోగ్య భరోసాగా మారింది. రాష్ట్రంలో వైఎస్ పేరు కనిపిస్తే కూటమి పార్టీలకు భయం పుడుతోందని..అందుకే ఇలాంటి చర్యలకు దిగుతున్నారని వైసీపీ మండిపడుతోంది.

# స్వార్థం పతన హేతువు

**తిరుమల, జనవరి24 (నినాదం న్యూస్):** స్వార్థం ఎంతటికైనా పురిగొల్పుతుంది. మాన వుడిలో పశుప్రవృత్తి కనిపిస్తుంది. మృగంగా తయారు చేస్తుంది. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. ఏ విధమైన వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు.ఆస్తి కోసం తల్లిదండ్రులను, అన్నదమ్ములను కడతేర్చేలా చేస్తుంది. తనకు మాత్రమే అన్న ధోరణి వాంఛనీయం కాదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు. కేవలం తన స్వార్థం కోసం ఆత్మీయులను కూడా చంపాలన్న యోచన ఎంత అమానుషమో భాగవతం చెబుతుంది. పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. శ్రీమహావిష్ణువే మరోచోట పుట్టి పెరుగుతున్నాడన్న సమాచారం తెలియగానే.. ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట. అతడి స్వార్థమే అతడి సర్వనాశనానికి దారి తీసింది.

# తిరుమల క్యూలైన్ వద్ద ఘర్షణ

**- పరస్పరం వాగ్వాదంలో ఒకరికి గాయాలు**



**తిరుమల, మార్చి 20(నినాదం న్యూస్):** తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అది కాస్తా ఘర్షణగా మారింది. చివరకు ఓ భక్తుడు ఆసుపత్రి పాలయ్యాడు. గురువారం తిరుమలలోని సీఆర్వో కార్యాలయం వద్ద భక్తులు క్యూ లైన్‌లో నిల్చునున్నారు. ఆ క్రమంలో తన కుమారుడిని తోసిన వ్యక్తిపై అతడి తండ్రి ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. దీంతో ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. అదే సమయంలో క్యూ లైన్‌లోని వ్యక్తులంతా కలిసి... యువకుడి తండ్రిని కొట్టారు. దీంతో ఆగ్రహించిన ఆ తండ్రి.. తన చేతిలోని గాజు బాటిల్‌తో ఎదుటి వ్యక్తిపై దాడి చేశాడు. తలకు తీవ్ర గాయం కావడంతో.. తోటి భక్తుడు ఆసుపత్రి పాలయ్యారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న టీటీడీ విజిలెన్స్ అధికా రులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ క్రమంలో జరిగిన ఘటనపై ఆరా తీశారు. అనంతరం గాజు సీసాతో దాడి చేసిన వ్యక్తిని వారు అదుపులోకి తీసు కున్నారు. అయితే దాడి కారణంగా ఆసుపత్రిలో చేరిన వ్యక్తికి ప్రాణాపాయం లేదని.. అయితే బలమైన గాయం అయితే అతడికి తగిలిందని వైద్యులు వెల్లడించారు.

# త్వరలో పోలీస్ ఖాళీల భర్తీ : అనిత

**అమరావతి, మార్చి20(నినాదం న్యూస్):** త్వరలో 10,762 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేస్తామని హోం మంత్రి అనిత అసెంబ్లీలో తెలిపారు. రాష్ట్రంలో 16,862 కానిస్టేబుల్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. త్వరలో 6,100 ఉద్యోగాల నియామకం పూర్తవుతుందన్నారు. మిగిలిన 10, 762 పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అనుమతి రాగానే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. పోలీసులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10-15 లక్షలు కుటుంబానికి ఇచ్చేందుకు ఏర్పాట్లు- చేస్తున్నామన్నారు.

# దొంగల్లాగా రావాల్సిన అవసరమేముంది

- **దొగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా**
- **సభకు రాకుండా.. సంతకాలు చేయడం సబబేనా**
- **ప్రజలు ఎన్నుకుంది ఇందుకేనా**
- **అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం**

**అమరావతి, మార్చి20 (నినాదం న్యూస్):** వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహ నం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని.. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిష్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టికలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాల నాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాథ రెడ్డి, విశ్వేశరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు. ప్రశ్నలు అడిగి కొంతమంది సభ్యులు సభలో లేకుండా వెళ్లిపోతున్నారని, దీని వలన అసలు ప్రశ్నలు అడగాల్సిన సభ్యులు అవకాశం కోల్పోతున్నారని ఆయన అన్నారు. ఇటువంటి సంప్రదాయం మంచిది కాదన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకాలు చేసిన 7 గురి ఎమ్మెల్యేల పేర్లను సభాపతి అయ్యన్న పాత్రుడు సభలో చదివి వినిపించారు. వైకాపా సభ్యులు బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, మత్స్యలింగం, విరూపాక్ష, విశ్వేశ్వరరాజు, ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, దాసరి సుధ తదితరులు సంతకాలు చేసినట్లు తేలిందని స్పీకర్ చెప్పారు. గవర్నర్ ప్రసంగం తర్వాత వీరెవరూ సభకు హాజరు కాలేదన్నారు. వేర్వేరు తేదీల్లో వీరు రిజిస్టర్‌లో సంతకాలు చేసినట్టు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. హాజరుపట్టిలో వారి సంతకాలు ఉన్నా వాళ్లు సభకు వచ్చినట్టు స్పీకర్‌గా తాను గుర్తించలేదన్నారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు తలవంపులు తేవొద్దంటూ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు.

# సిగరెట్లు మానడానికి ఇ-సిగరెట్ కాలుస్తున్నారా...

## ఎంత డేంజరో తెలుసా..?



**ధూమపానం ఆరోగ్యానికి హానికరం అనే విషయం అందరికీ తెలుసు. అయినా చాలామంది స్మోకింగ్ మానేయలేక పోతారు. సిగరెట్లకు వ్యసనంగా మారి, అవి లేకుండా ఉండలేకపోతారు. ఇలాంటి వారికి ఎలక్ట్రానిక్ సిగరెట్లు బెస్ట్ ఆల్టర్నేటివ్స్‌గా నిలుస్తున్నాయి. అయితే కొన్నేళ్లుగా ఇ- సిగరెట్లతో వేపింగ్ చేయడం కూడా క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా అమెరికాలో సిగరెట్లకు బదులు వేపింగ్‌కి ఎక్కువగా ప్రయారిటీ ఇస్తున్నారు. రెగ్యులర్ సిగరెట్లతో పోలిస్తే ఇ-సిగరెట్లు తక్కువ డేంజర్ కావడంతో చాలామంది స్మోకర్లు వీటిని కొనుగోలు చేస్తున్నారు. అయితే వేపింగ్ హ్యాబిట్ సైతం చాలా డేంజర్ అని నిపుణులు చెబుతున్నారు.**

**వేపింగ్ అంటే:**

రెగ్యులర్ సిగరెట్ల లోని పొగాకును లైటర్‌తో అంటించి పీల్చాలి. కానీ, ఇ–సిగరెట్లలో బ్యాటరీ ఉంటుంది. వీటిలో నికోటిన్, ఫ్లేవర్లు, కెమికల్స్‌తో మిక్స్ చేసిన ఓ లిక్విడ్ ఉంటుంది. బ్యాటరీ సాయంతో ఈ లిక్విడ్ వేడి అయ్యి పొగ లేదా ఆవిరి రూపంలో బయటకు వస్తుంది. దీనిని పీల్చడాన్నే వేపింగ్ అంటారు.

**వేపింగ్ వల్ల నిజంగా సిగరెట్స్ మానేస్తారా..**

సిగరెట్స్ ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి చాలా మంది ఇప్పుడు వేపింగ్ వైపి మొగ్గు చూపుతున్నారు. ఎక్కువగా టీనేజర్స్ దీనికి బాగా ఎడిక్ట్ అవుతున్నట్టు తెలుస్తోంది. ఈ వేపింగ్ గురించి వివరాలు తెలుసుకుందాం.

**వేపింగ్ అంటే ఏమిటి?**

ఎలెక్ట్రానిక్ సిగరెట్ వంటి వాటి ద్వారా వచ్చే ఆవిరిని పీల్చడాన్ని వేపింగ్ అంటారు. ఈ–సిగరెట్స్ బ్యాటరీతో పని చేస్తాయి. మామూలు సిగరెట్స్‌లో పొగాకు మండి పొగ వస్తుంది. ఈ–సిగరెట్స్‌లో పొగాకు, ఫ్లేవర్స్, కెమికల్స్‌తో నిండిన లిక్విడ్ ఉంటుంది. ఈ లిక్విడ్‌ని వేడి చేస్తే పొగ / వేపర్ వస్తుంది. ఈ పొగని పీల్చడమే వేపింగ్ అంటే.

**వేపింగ్ మంచిదేనా?**

దీనికి సరిగ్గా సమాధానం చెప్పలేం. సిగరెట్స్ కంటే వేపింగ్ తక్కువ ప్రమాదకారి. కానీ, వేపింగ్‌కి అలవాటు పడడం కూడా హెల్త్‌కి మంచిది కాదు. స్మోకింగ్ మానడానికి ఒక మెట్టుగా మాత్రమే వేపింగ్ ని యూజ్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

**వేపింగ్ వల్ల వచ్చే అనర్థాలేమిటి?**

వేపింగ్ ఊపిరితిత్తులని డామేజ్ చేస్తుంది. ఫ్రీ రాడికల్స్‌ని బాడీలోకి రిలీజ్ చేసి కాన్సర్ రావడానికి కారణం అవుతాయి. రోగ నిరోధక శక్తి బాగా బలహీన పడుతుంది. పిల్లలూ, టీనేజర్స్ లో బ్రెయిన్ డెవలప్మెంట్ ని ఎఫెక్ట్ చేస్తుంది. స్త్రీలు ప్రెగ్నెంట్‌గా ఉన్నప్పుడు ఈ–సిగరెట్స్ యూజ్ చేస్తే అబార్షన్ జరిగే ఛాన్స్ కూడా ఉంది.

**వేపింగ్ అలవాటు ఎలా మానుకోవచ్చు?**

ఏ అలవాటు మానడానికైనా స్ట్రాంగ్ విల్ పవర్ ఉంటే సరిపోతుంది. దానితో పాటూ ఇంకొన్ని పాయింట్స్ కూడా దృష్టిలో పెట్టుకుంటే వేపింగ్ సులువుగా మానేయవచ్చు.
మీరు వేపింగ్ ఎప్పుడు చేస్తున్నారు?

**ముందు మీరు వేపింగ్ ఎప్పుడు చేస్తున్నారో గమనించండి. కొన్ని కారణాలు ఇక్కడ ఉన్నాయి.**

1. స్ట్రెస్ ఫీల్ అవుతున్నప్పుడూ, బోర్ కొట్టినప్పుడూ, ఒక్కరే ఉన్నప్పుడూ
2. ఫ్రెండ్స్ తో కలిసినప్పుడూ
3. మరొకరు వేపింగ్ చేయడం చూసినప్పుడూ

ఇవి గమనించిన తరువాత వీటికి దూరంగా ఉండడం స్టార్ట్ చేయండి. మీ ఫీలింగ్స్ ఇంకొకలా డీల్ చేయడం నేర్చుకోవటం మంచిది. ఉదాహరణకి, ఒక్కరే ఉన్నప్పుడు వెంటనే సినిమాకో షాపింగ్ మాల్ కో వెళ్ళడం లాంటివి.

**ఇప్పుడు పూర్తిగా మానేయటానికి ప్రయత్నాలు ప్రారంభించండి.**

1. మీకు బాగా నచ్చిన రోజుని సెలెక్ట్ చేసుకోండి. మీ పుట్టిన రోజు కానీ, మీకు పేరెంట్స్ పెళ్ళి రోజు కానీ, ఏదైనా సరే మీరు ఈ సిగరెట్స్ వైపు09:56 PM 03-08-2020 చూడకుండా ఉండడానికి మీకు కావల్సిన స్ట్రెంత్ ఇచ్చే రోజు.
2. మీ ఇంట్లో వారందరికీ ఈ విషయం చెప్పండి. వారు ఆ రోజున మీకు కావాల్సిన సపోర్ట్ ఇస్తారు.
3. ఈ–సిగరెట్స్ ని ఇంట్లోనించి బైటికి పంపేయండి. అవి ఇంట్లో ఉంటే వాటిని యూజ్ చేయాలనిపిస్తుంది.
4. చూయింగ్ గమ్, చాక్లేట్స్ వంటి వాటిని దగ్గర పెట్టుకోండి. వేపింగ్ చేయాలనే కోరికని తట్టుకోవడానికి ఇవి సహకరిస్తాయి.
5. ఇలా కొన్ని గంటల నించీ, కొన్ని రోజుల వరకూ పెంచుకుంటూ వెళ్ళండి.
6. ఇది స్ట్రిక్ట్ గా ఫాలో అయితే మీరు త్వరలోనే ఈ అలవాటుని మానేయగలుగుతారు.
7. మరీ అవసరమనుకుంటే కౌన్సిలింగ్ తీసుకోడానికి సందేహించకండి.
8. మీ గోల్ ని మీరు విజయవంతంగా కంప్లీట్ చేశాక – అది ఒక పూటైనా సరే, కొన్ని రోజులైనా సరే – మీరే మీకొక రివార్డ్ ఇచ్చుకోండి.

ఇలా గ్రాడ్యువల్ గా కాకుండా ఒకే సారి మానేసే వారు కూడా ఉంటారు. మీకు ఏది సూట్ అవుతుంది అనుకుంటే అలా చేయండి.

**నిపుణులు ఇంకా ఏం సూచిస్తున్నారు?**

★ మామూలు సిగరెట్స్ లాగే ఈ–సిగరెట్స్ ఎడ్వర్టైజింగ్ కూడా రెగ్యులేట్ చేయాలి.
★ ఈ–సిగరెట్స్ వెబ్ సైట్స్ ని ఎడాలిసెంట్స్ యూజ్ చేయకుండా ఏజ్ వెరిఫికేషన్ కంపల్సరీ చేయాలి.
★ స్కూల్స్ లో ఈ–సిగరెట్స్ యొక్క నెగెటివ్ ఎఫెక్ట్స్ గురించి వివరంగా చెప్పాలి.
★ వేపింగ్ అలవాటు పడకుండా కాంపైన్స్ కండక్ట్ చేయాలి.

# గోధుమ గడ్డి జ్యూస్

## రోజూ తాగితే ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?



ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది రాత్రి పూట చపాతీలను తింటుంటారు. పుల్కాల రూపంలో వాటిని కాల్చి తింటారు. దీని వల్ల బరువు తగ్గడంతోపాటు ఇంకా ఎన్నో ప్రయోజనాలు కూడా కలుగుతాయి. కనుకనే డయాబెటిస్ ఉన్నవారిని కూడా రాత్రి పూట చపాతీలను తినాలని చెబుతుంటారు. అయితే గోధుమలు మాత్రమే కాదు, వాటి గడ్డి కూడా మనకు ఎంతో ఉపయోగపడుతుంది. గోధుమలను మొలకెత్తించి అనంతరం వాటిని చిన్న కుండీలో నాటితే అవి కొద్ది రోజులకు చిన్న మొక్కలుగా మొలుస్తాయి. అలా మొలిచిన మొక్కలను కాస్త కట్ చేసి అనంతరం వాటి నుంచి జ్యూస్ తీసి తాగాలి. ఇలా గోధుమ గడ్డి జ్యూస్‌ను తాగితే అనేక లాభాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**రక్తహీనతకు..**

గోధుమ గడ్డిలో ఐరన్ అధికంగా ఉంటుంది. కనుక రక్తహీనత ఉన్నవారికి ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ను సేవించడం వల్ల రక్తం తయారవుతుంది. ముఖ్యంగా మహిళల్లో వచ్చే రక్తహీనత సమస్యను తగ్గించుకోవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్‌ను రోజుకు 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తుంటే రక్తం తయారవుతుంది. గోధుమ గడ్డిలో విటమిన్లు ఎ, సి, ఇ సమృద్ధిగా ఉంటాయి. అలాగే ఈ గడ్డిలో ఐరన్, క్యాల్షియం, మెగ్నిషియం, అమైనో యాసిడ్లు, క్లోరోఫిల్ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ పోషకాహార లోపం సమస్యను తగ్గిస్తాయి. శరీరానికి శక్తిని కూడా అందిస్తాయి. కండరాలు నిర్మాణం అయ్యేలా చూస్తాయి. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. రోగాలు రాకుండా రక్షించుకోవచ్చు.

**శరీరం క్లీన్‌గా..**

గోధుమ గడ్డి జ్యూస్ సహజసిద్ధమైన డిటాక్స్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఈ జ్యూస్‌ను రోజూ సేవిస్తుంటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. ఆయా అవయవాలు ఆరోగ్యంగా ఉంటాయి. గోధుమ గడ్డి జ్యూస్‌లో జీర్ణశక్తిని పెంచే ఎంజైమ్‌లు ఉంటాయి. దీని వల్ల మనం తిన్న ఆహారాల్లో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. అలాగే కడుపు ఉబ్బరం, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. గోధుమ గడ్డి జ్యూస్‌లో అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.

**శక్తి స్థాయిలకు..**

గోధుమ గడ్డిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. ఫలితంగా క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. గోధుమ గడ్డి జ్యూస్‌ను ఉదయం సేవించడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. దీంతో రోజంతా చురుగ్గా ఉంటారు, ఉత్సాహంగా పనిచేస్తారు. ఎంత పని చేసినా అలసట అనేది రాదు. నీరసం, అలసట తగ్గుతాయి. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. ఇలా గోధుమ గడ్డి జ్యూస్‌ను సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే ఈ జ్యూస్ కొందరికి పడదు. దీంతో అజీర్తి, విరేచనాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక డాక్టర్‌ను సంప్రదించి ఈ జ్యూస్‌ను సేవించడం మంచిది. అలాగే గోధుమ గడ్డి జ్యూస్ మనకు బయట షాపుల్లోనూ లభిస్తుంది. దీని కన్నా ఇంట్లోనే ఈ మొక్కలను పెంచి ఎప్పటికప్పుడు తాజా జ్యూస్‌ను తయారు చేసి తాగితే ఇంకా మంచిది. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

# మార్కెట్

## స్టాక్ మార్కెట్‌లో లాభాల జోష్..




భారత స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. వరుసగా నాలుగో రోజు లాభాలను నమోదు చేశాయి. బ్యాంకింగ్, ఆటో, ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్లు కనిపించాయి. ట్రంప్ సుంకాల ఆందోళనలు ఓ వైపు ఉన్నా.. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ ఈ ఏడాది వడ్డీ రేట్లలో కోత విధించే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో మార్కెట్లలో ర్యాలీ కొనసాగింది. గురువారం ఉదయం లాభాల్లో మొదలైన మార్కెట్లు ఏ దశలోనూ వెనక్కి తగ్గలేదు.

కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్75,917.11 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ప్రారంభంలోనే సెన్సెక్స్ 460 పాయింట్లకుపైగా పెరిగింది. ఇంట్రాడేలో 75,684.58 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,456.25 పాయింట్లకు చేరి.. చాలారోజుల తర్వాత మరోసారి 76వేల మార్క్‌ను దాటింది. చివరకు 899.02 పాయింట్ల లాభంతో 76,348.06 వద్ద ముగిసింది. నిఫ్టీ 283.05 పాయింట్ల లాభంతో 23,190.65 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో దాదాపు 2,296 షేర్లు లాభపడగా.. మరో 1,554 షేర్లు పతనమయ్యాయి. మెటల్, మీడియా, ఐటీ, ఎఫ్ఎంసిజి, ఆటో, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ, టెలికాం వంటి అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పెరిగాయి. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో భారతీ ఎయిర్‌టెల్, టైటాన్ కంపెనీ, బజాజ్ ఆటో, బీపీసీఎల్, బ్రిటానియా ఇండస్ట్రీస్ ఉన్నాయి. ఇండస్ఇండ్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్ నష్టపోయాయి.

## కేంద్ర ప్రభుత్వంపై కోర్టుకు ఎక్కిన

# ఎలోన్ మస్క్ కంపెనీ..

అమెరికన్ పారిశ్రామికవేత్త ఎలోన్ మస్క్ సోషల్ మీడియా కంపెనీ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) భారత ప్రభుత్వంపై కోర్టును ఆశ్రయించింది. కంటెంట్‌ను తొలగించడానికి కారణాలను లిఖితపూర్వకంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని, నిర్ణయం తీసుకునే ముందు సరైన విచారణను ఏర్పాటు చేయాలని కంపెనీ తెలిపింది. కంపెనీ ప్రకారం, ప్లాట్‌ఫామ్ కార్యకలాపాలు ప్రభావితమవుతున్నాయని పేర్కొంది. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, అమెరికన్ పారిశ్రామికవేత్త ఎలోన్ మస్క్ సోషల్ మీడియా కంపెనీ 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) భారత ప్రభుత్వంపై కోర్టును ఆశ్రయించింది. చట్టవిరుద్ధమైన కంటెంట్ నిబంధనలు, ఏకపక్ష సెన్సార్‌షిప్‌ను సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టులో కేసు దాఖలు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) చట్టంపై కేంద్రం వివరణ, సెక్షన్ 79(3)(బి) వినియోగంపై 'ఎక్స్ తన పిటిషన్‌లో ప్రశ్నించారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘిస్తుందని, ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను దెబ్బతీస్తుందని 'ఎక్స్ వాదిస్తుంది. చట్టపరమైన ప్రక్రియను దాటవేస్తూ, సమాంతర కంటెంట్ బ్లాకింగ్ యంత్రాంగాన్ని రూపొందించడానికి ప్రభుత్వం సెక్షన్ 69Aని దుర్వినియోగం చేస్తోందని పిటిషన్ పేర్కొంది. ఈ విధానం శ్రేయ సింఘాల్ కేసులో సుప్రీంకోర్టు 2015 నిర్ణయాన్ని ఉల్లంఘిస్తుందని ఎక్స్ కంపెనీ పేర్కొంది. ఆ తీర్పు ప్రకారం కంటెంట్‌ను తగిన న్యాయ ప్రక్రియ ద్వారా లేదా సెక్షన్ 69A కింద చట్టబద్ధంగా మాత్రమే బ్లాక్ చేయవచ్చని తెలిపింది. మరోవైపు, ప్రభుత్వం సరైన విధానాన్ని అనుసరిస్తుందని, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు చట్టాన్ని పాటించాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ప్రకారం, సెక్షన్ 79(3)(b) కోర్టు ఆదేశం, ప్రభుత్వ నోటిఫికేషన్ ద్వారా ఆదేశించినప్పుడు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను తొలగించాలని ఆదేశించింది. ఒక ప్లాట్‌ఫామ్ 36 గంటల్లోపు నిబంధనలను పాటించకపోతే, అది సెక్షన్ 79(1) కింద సురక్షితమైన హార్బర్ రక్షణను కోల్పోయే ప్రమాదం ఉంది. చట్టాల ప్రకారం జవాబుదారీగా ఉండవచ్చు. "సేఫ్ హార్బర్ ప్రొటెక్షన్" అనేది కొన్ని సందర్భాల్లో సంస్థలు లేదా వ్యక్తులకు చట్టపరమైన రక్షణను అందించే చట్టపరమైన నిబంధన. అయితే, 'ఎక్స్ ఈ వివరణను సవాలు చేసింది. ఈ నిబంధన ప్రభుత్వానికి కంటెంట్‌ను నిరోధించే అపరిమిత హక్కును ఇవ్వదని వాదించింది. బదులుగా, ప్రభుత్వం తగిన ప్రక్రియను పాటించకుండా ఏకపక్ష సెన్సార్‌షిప్ విధించడానికి చట్టాన్ని దుర్వినియోగం చేస్తోందని ఎక్స్ కంపెనీ ఆరోపించింది. ఐటీ చట్టంలోని సెక్షన్ 69A ప్రకారం, జాతీయ భద్రత, సార్వభౌమాధికారం లేదా ప్రజా క్రమానికి ముప్పు ఉంటే డిజిటల్ కంటెంట్‌కు ప్రజల ప్రాప్యతను నిరోధించే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే, ఈ ప్రక్రియ 2009 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాల ద్వారా అమలు చేయడం జరుగుతుంది. దీని కింద, బ్లాక్ చేయాలనే నిర్ణయం తీసుకునే ముందు సమీక్ష ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది. ఈ విధానాలను అనుసరించడానికి బదులుగా, ప్రభుత్వం సెక్షన్ 79(3)(b)ని సత్వరమార్గంగా ఉపయోగిస్తోందని, అవసరమైన పరిశీలన లేకుండానే కంటెంట్‌ను తొలగించడానికి అనుమతిస్తోందని 'ఎక్స్ వాదించారు. ఏకపక్ష సెన్సార్‌షిప్‌ను నిరోధించడానికి రూపొందించిన చట్టపరమైన రక్షణల ప్రత్యక్ష ఉల్లంఘనగా ఈ వేదిక సూచిస్తుంది. హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ రూపొందించిన ప్రభుత్వ సహయోగ్ పోర్టల్‌ను వ్యతిరేకించడం వల్ల సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ చట్టపరమైన సవాలును ఎదుర్కొంది. ఇది సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు, ఏజెన్సీల మధ్య ప్రత్యక్ష పరస్పర చర్య కోసం రూపొందించడం జరిగింది.

***ఇవ్వాల్టి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. గతేడాది ఇంటర్ విద్యార్థులకు నిమిషం ఆలస్యమైనా అనుమతి లేని నిబంధనను ఈసారి ఇంటర్ బోర్డు తొలగిస్తూ ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చినట్లుగానే పదో తరగతి పరీక్షలకు అదే నిబంధనను అమలు చేస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని పరీక్షా కేంద్రాల్లో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 9:30 గంటలకు పరీక్షలు ప్రారంభం కానుండగా 9.35 వరకు కూడా విద్యార్థులకు అనుమతి ఇస్తామని అధికారులు వెల్లడించారు. అయితే పరీక్ష టైంకు అరగంట ముందే సెంటర్ కు చేరుకోవాలని అధికారులు సూచనలు జారీ చేశారు.***



# పది పరీక్షలకు వేళాయే...

## నేటి నుంచి పరీక్షలు

### 'టెన్' షన్ వద్దు - అ'టెన్'షన్ ముద్దు

- 5 నిమిషాల గ్రేస్ పీరియడ్
- రాష్ట్ర వ్యాప్తంగా 5.09 లక్షల విద్యార్థులు
- సెంటర్లలో ఏర్పాట్లు పూర్తి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**

రాష్ట్ర వ్యాప్తంగా 5.09 లక్షల మంది విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కానున్నారు. ఇందులో 2,58,895 మంది బాలురు. 2,50,508 మంది బాలికలు ఉన్నారు. వీరి కోసం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 2,650 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశారు. పరీక్షలు ఏప్రిల్ 04 వరకు జరగనున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయి.



ఫస్ట్ లాంగ్వేజ్ (కాంపోజిట్ కోర్సు) పరీక్ష ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 వరకు నిర్వహిస్తుండగా సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు నిర్వహిస్తామని అధికార వర్గాలు తెలిపాయి.

**టెన్' షన్ వద్దు....అ'టెన్'షన్ ముద్దు..**

ఇక పదో తరగతి పరీక్షలకు గంటల సమయమే మిగిలి ఉండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు పరీక్షల పట్ల భయం లేకుండా అవగాహన కల్పించాలి. ప్రతి విద్యార్థి ఎదుగుదలకు పదో తరగతే అత్యంత కీలకం. ప్రణాళికా బద్ధంగా చదివి మంచి మార్కులను తెచ్చుకుంటేనే భవిష్యత్‌కు మార్గం లభిస్తుంది. పరీక్షలు రాసే సమ యంలో భయం పెట్టుకోవద్దు. టెన్షన్ పడితే సమాధానాలు గుర్తుకు రావు. ఓపికగా ప్రశాం తంగా ప్రశ్నలు చదివి జవాబులు రాయాలి. పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో ఏ మాత్రం సమయం వృధా చేసుకోకుండా పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటే ఖచ్చితంగా ఫలితముంటుంది. పిల్లలు పరీక్షల్లో పాస్ కావడంలో టీచర్లతో పాటు తల్లి దండ్రుల పాత్ర కీలకమనే చెప్పచ్చు. పాఠశాల తరగతి గదిలో కంటే ఇంటి వద్దే ఎక్కువ సమయం గడుపుతారు. ఈ క్రమంలో పిల్లలను అన్ని విధాలా ప్రోత్సహించాలి. అయితే పదో తరగతి పబ్లిక్ పరీక్షల సందర్భంలో పిల్లలను అరగంట ముందు గానే కేంద్రాలకు చేర్చే ప్రయత్నం చేయాలి.

**పరీక్షల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం**

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే పరీక్షల నిర్వహణ కోసం 2,650 మంది సీఎస్లు, డీఓలను, 28100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను www.bse.telangana.gov.in 3 ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని సూచనలు జారీ చేశారు. నిర్ణీత సమయానికి కన్నా 5 నిమిషాల గ్రేస్ పీరియడ్ కల్పించినా విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునే హోలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. అదే విధంగా ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను అధికారులు పరిశీలిస్తూ తగు సూచనలు చేస్తున్నారు. వేసవి కాలం కావడంతో ముఖ్యంగా ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. సంబంధిత శాఖల అధికారులతో ఇప్పటికే జిల్లా కలెక్టర్‌లు సమీక్షలు నిర్వహించి విద్యార్థులకుఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



*జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో పదోతరగతి సెంటర్ ని పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్..*



## కుమార్ కుటుంబానికి పరిహారం ఇవ్వకుంటే ఊరుకోం

- మట్టి కాంట్రాక్టర్ ఇంటిముందు శాంతియుత ఆందోళన
- వారి కుటుంబానికి సంఘం అండగా ఉంటుంది
- రాష్ట్ర గౌడ సంఘం నేత సింగం



గోదావరిఖని,మార్చి 20(నినాదం): ముర్మూరు మట్టి లారీ పొట్టనపెట్టుకున్న మేర్గు కుమార్ కుటుంబానికి రాష్ట్ర గౌడ సంఘం అండగా ఉంటుందని ఆ సంఘం నేత సింగం సత్తయ్య అన్నారు.అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి చౌరస్తాలో ముర్మూర్ నుంచి మట్టి తరలిస్తున్న లారీ ఢీకొని మృతి చెందిన పెద్దంపేటకు చెందిన ఐకెపి రిసోర్స్ పర్సన్ కుమార్ గౌడ్ కుటుంబానికి న్యాయం జరిగేవరకూ తమ గౌడ సంఘాలు అండగా నిలుస్తాయని సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఫౌండర్ సత్తయ్య గౌడ్ గౌరవ సలహాదారు కోలా లక్ష్మణ్ గౌడ్ తెలిపారు.గురువారం కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అనంతరం మాట్లాడారు. ఇప్పటికే కుమార్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని మద్దతునిస్తూ గొంతు విప్పిన అందరికీ తమ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు మద్దతుగా నిలవాలని సింగం సత్తయ్య గౌడ్ కోల లక్ష్మణ్ గౌడ్ కోరారు. అతి నిరుపేద స్థితిలో ఉన్న కుమార్ గౌడుకు భార్యా ఇద్దరు పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి కడుదీనంగా ఉందని వారు పేర్కొన్నారు. కుమార్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు భార్యా పిల్లలకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వ అధికారులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా కోరారు. లేనిపక్షంలో కుమార్ మృతికి కారణమైన మట్టి కాంట్రాక్టర్ ఇంటి ముందు భార్యా, పిల్లలు కుటుంబ సభ్యులతో రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చే గౌడ సంఘాల నేతలతో శాంతియుత ఆందోళన కార్యక్రమాలు చేపట్టక తప్పదని వారు ప్రకటించారు.

## ముగిసిన ఇంటర్ పరీక్షలు

### -ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**పెద్దపల్లి,మార్చి20(నినాదం న్యూస్):** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం కెమిస్ట్రీ,కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని,ఈ పరీక్షకు 4532 మంది హాజరు కావాల్సి ఉండగా,4428 మంది హాజరు కాగా,104 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, గురువారం 97.7 శాతం హాజరు నమోదు కాగ,పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని తెలిపారు.మార్చి 5 నుంచి 20 వరకు ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ పోలీస్ శాఖ,రెవెన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది,ఆరోగ్య శాఖ, పోస్టల్ డిపార్ట్మెంట్,ఆర్టిసి,పత్రికా విలేకరులకు ఇంటర్మీడియట్ అధికారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయ అరుణ



**సుల్తానాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలి అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ దయ ఉపాధి హామీ కూలీలకు చెప్పారు. గురువారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామం లోని ఉపాధి హామీ కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల గురించి వివరించారు.అనం తరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేట ర్ దయా అరుణ మాట్లాడుతూ,లేబర్ కార్డు,సుక న్య సమృద్ధి యోజన, సురక్ష భీమా యోజన,ఆట ల్ పెన్షన్ యోజన, జీ వన జ్యోతి యోజన, మహి ళ చట్టాలపై హక్కుల గురుంచి వివరిస్తూ, మహిళ సాధికారత దిశగా ప్రతి ఒక్కరూ పయనించాలని సూచించారు.అత్య వసరసమయంలో ఉపయో గించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ల గురుంచి తెలిపారు. ఋతు క్రమం,పరిసరాల పరిశుభ్రత యొక్క ప్రా ముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అం గన్వాడీ టీచర్ కె. కృష్ణవేణి, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీమతి పి. స్వరూప, సీనియర్మేట్ నరేష్ గ్రామీణ మహిళ లు పాల్గొన్నారు.

## 23న సామూహిక గీతా పారాయణం

- 5 వేల మంది భక్తులతో భగవద్గీత విజయోత్సవ సభ
- కార్యనిర్వాహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్




**మంథని టౌన్ మార్చి 20 (నినాదం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర సనాతన ధర్మ ప్రచార సమితి, శ్రీసీతారామ సేవాసదన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంథనిలోని శివకిరణ్ గార్డెన్స్‌లో మార్చి 23న ఆదివారం భారీ ఎత్తున సామూహిక పారాయణ కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు కార్యని ర్వహక కమిటీ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ సనాతన ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంథెన శ్రీనివాస్ తో కలిసి వొడ్నాల శ్రీనివాస్ బృందం గురువారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో భగవద్గీత విజయోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటి వరకు ఎక్కడ జరగని విధంగా వేదగడ్డగా నిలిచిన మంత్రపురిలో 665 రోజులపాటు నిరంతరాయంగా 665 ఇండ్లలో గీతా పారాయణాన్ని నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈనెల 23న 5 వేల మంది భక్తులతో సామూహిక గీతా పారాయణాన్ని నిర్వహించ నున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రవచకులుగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, విశిష్ట అతిథిగా సివిల్ విజయరాజం తో పాటు పలువురు వక్తలు హాజరవుతున్నట్లు తెలిపారు. భక్తులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ఎనిమిది మంది స్వామీజీలు ప్రత్యేకంగా మంథని కి వస్తున్నట్లు వారు తెలిపారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ ఆలయం నుంచి ఉదయం 8:30 గంటలకు శోభయాత్రను నిర్వహించిన అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో భారీ సామూహిక గీత పారాయణం నిర్వహిస్తామన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని 70 ప్రాంతాలకు చెందిన గీత పారాయణ భక్తులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొత్త శ్రీనివాస్ గుప్తా, వేడగోని రాజమౌళి గౌడ్ పుప్పాల విక్రమ సింహారావు. కొండమేన అశోక్ కుమార్, బండారి సురేష్, ప్రాయాకర్ రావు కృష్ణమూర్తి, మాడిశెట్టి సత్యనారాయణ, మంథని శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఒకటో వార్డు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి



**సుల్తానాబాద్, మార్చి 20(నినాదం న్యూస్):** ఒకటో వార్డు ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చే స్తానికాంగ్రెస్ నాయకుడు దుగ్యాల సంతోష్ రావు వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం సుల్తానాబాద్ మున్సి పల్ కేంద్రంలోనిఒకటోవార్డు పరిధిలోని సుగ్లాంపల్లి, శ్రీరాముల పల్లి లో మున్సిప ల్ కమిషనర్ మహ మ్మద్ నియాజ్,కాంగ్రెస్ నేతల తో కలిసి మంచినీటి సరఫరా చేసే బావిని, డ్రైనేజీ లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు మంచినీటి పైపు లైన్ లీకేజీలను మరమ్మతులు వెంటనే చేయాలని కమిషనర్ కు చెప్పారు. అలా గే శిధిలమైన మురికి కాలువలను మరమ్మత్తు చే సి డ్రైనేజీని సిబ్బందిచే శుభ్రంచేయించాలని కో రారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ వాటర్ సప్లై, శానిటేషన్ సిబ్బందికి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు లు, డ్రైనేజీలో చెత్తాచెదారం లేకుండా శుభ్రపరచాలని సిబ్బందికి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# "గోదావరి గోస" మహాపాదయాత్రకు బ్రహ్మారథం

- ప్రజల నుండి ఆపూర్వ స్పందన
- రైతులను కష్టపెడుతున్న రెవంత్ సర్కార్ కు పతనం తప్పదు
- రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని మార్చి 20 (నినాదం న్యూస్)** రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో చేపట్టిన గోదావరి గోస గోదావరిఖని టూ ఎర్రవల్లి వరకు 180 కిలోమీటర్ల మహాపాదయాత్రకు ప్రజలు బహ్మారధం పడుతున్నారు. అడుగడునా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలనుండి ఆపూర్వ స్పందన వస్తుంది. నాలువ రోజు పాదయాత్రలో భాగంగా బెజ్జంకి నుండి ప్రారంభమైయుంది. ఈ సందర్భంగా రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ... కేసీఆర్ హాయంలో రైతులు రాజులుగా బతికారనీ రెవంత్ సర్కార్ వచ్చాకా అన్నదాతల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయన్నారు. ప్రపంచం గర్వంచేలా కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ రైతాంగ సాగునీరు కష్టాలను తీర్చరన్నారు. అబద్ధాలు హానిలతో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం గోదావరిని ఎండబెట్టి రైతులకు సాగునీరు అందించాక అరిగోస పెడుతున్నారన్నారు. కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం కులిందని నెపం మ్మెపి కాంగ్రెస్ ప్రభుత్వం బాదునాం చెసిందని కాళేశ్వరం సేప్ అని మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడారని కాళేశ్వరం సేప్ గా ఉంటే గోదావరి నది ఎందుకు ఎండిదని ప్రశ్నించారు. మెడిగడ్డలో కుంగిన ఫిల్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మరమత్తు చేయడం ల్దెదో చేప్పాలన్నారు. వృధాగా సముద్రంలో కలుస్తున్న గోదావరి జలాలను ఒడిసి పట్టి ఎంతో గోప్పగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి తెలంగాణ తొలి సిఎం కేసీఆర్ గోదావరినదికి జీవం పోస్తే అబద్ధాపు హామిలతో అధికారంలోకి వచ్చిన రెవంత్ సర్కార్ గోదావరినదిని ఎండబెట్టి రైతులను ప్రజలను అరిగొస పెడుతున్నరన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎండిన గోదావరితో రైతన్నల కన్నీళ్లు, కష్టాలను చూసి చలించిపోయిన కేసీఆర్, కాళేశ్వరం ప్రాజెక్టులో కన్నీళ్లను తుడిస్తే.. అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్‌పై అక్కసుతో కాళేశ్వరం కూలిందని నెపం మోపి నీటిని దిగువకు వదిలి తెలంగాణను ఎండబెట్టిందని విమర్శించారు. కాళేశ్వరం ఎండబెట్టడం వల్లే తెలంగాణలో రైతన్నల పంట పొలాలు ఎండుతున్నాయని ప్రజలకు వివరించే విధంగా ఈ 180కిలో మీటర్ల యాత్ర సాగుతుందన్నారు.తెలంగాణ బీల్లకు సస్యశామలం చేసేందుకు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరినదిని నిండుకుండలగా మార్చి రైతులకు సాగునీరు, తాగునీరు అందించారన్నారు. అపర భగీరథుడు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కడితే కడుపు మంటతో మేడిగడ్డ పేరుతో కాళేశ్వరాన్ని ఎండబెట్టి గోదావరి కన్నీటి గోసకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గాలను ఎండగట్టేందుకోసం చేపట్టిన గోదావరి తల్లి కన్నీటి గోస మహాపాదయాత్ర చేపట్టామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో నీళ్లను అపి రివర్స్ పంపింగ్ చేసి గోదావరి నదిని నిండుకుండలాగా మార్చలాని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో బోడ్డు రవీందర్ బండారి ప్రవీణ్ మేతుకు దేవరాజ్ నారాయణదాసు మారుతి ఇరుగులరాళ్ల శ్రావన్ కొడి రామ కృష్ణ చింటూ ఆవూనూరి వెంకటేష్ బుర్రం వెంకన్న కిరన్ జీ బచ్చాల రాములు ముద్దసాని సంధ్యా రెడ్డి జె.వి.రాజు చెలకలపల్లి శ్రీనివాస్ సత్యం రామరాజు రాజేష్ రాము రాజేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలాలు ఎండిపోకుండా అధికారులు పని చేయాలి

- ప్రతి నీటి చుక్కను సమర్థవంతంగా వినియోగించుకోవాలి
- యాసంగి పంటకు నీటి విడుదల పై సమావేశం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి,మార్చి20(నినాదం న్యూస్):** జిల్లాలో ఎస్సారెస్పీ క్రింద యాసంగి పంట పోలాలు సరిగా నీటి సరఫరా కోరకు అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ డీ 83 కాల్వ క్రింద యాసంగి పంటకు నీటి విడుదల,పై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఎస్సారెస్పీ కాల్వ క్రింద యాసంగి పంట కింద 7 తడులలో 6 తడుల నీటిని ఇప్పటికే విడుదల చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.వేసవి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగిపోవడం, ఎస్సారెస్పీ నుంచి ఆశించిన స్థాయిలో నీరు విడుదల కాకపోవడం,ఎండ తీవ్రత వల్ల ఆవిరి లో కొంత నీరు నష్టపోవడం వంటి కారణాలవల్ల చివరి ఆయ కట్టు ప్రాంతాల్లో పంట పొలాలకు ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు.ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న నీటి నిల్వలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని,ఎస్సారెస్పీ కాల్వల పై ఎక్కడా నీటి వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.కాల్వల పై అవసరమైన చోట తగు చర్యలు తీసుకుంటూ నీటిని విడుదల చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను సంబంధిత అధికారులను తెలుసుకొని వారికి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాస్,మంథని ఈ.ఈ,బాల రామయ్య,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభ్యున్నతే సమాజ అభివృద్ధి



**మంథని మార్చి 20 (నినాదం న్యూస్):** మహిళల ఆర్థిక అభ్యున్నతే సమాజ అభివృద్ధి అని ఆర్‌ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనూష, క్షేత్ర పరిశీలకులు శేఖర్ తెలిపారు. గురువారం మంథని పట్టణం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సముదాయంలోని సెర్ప్ కార్యాలయంలో ఆర్‌ఏ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఎస్ హెచ్ జి సమావేశం నిర్వహించారు. ఆర్ ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అనూష,క్షేత్ర పరిశీలకులు శేఖర్ లు మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతే ధ్యేయంగా ఆదాయాన్ని పెంచే కార్యకలాపాలైన మహిళలు అవగాహన కలిగి ఉండాలని వారు పేర్కొన్నారు. దీర్ఘకాలిక వ్యాపార అభివృద్ధి కోసం వ్యాపార నైపుణ్యాలు, లింగ సమానత్వం గురించి కార్యక్రమంలో చర్చించారు. అత్యంత విషపూరితమైన పురుగుమందులు వినియోగం తగ్గించాలని పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం పద్మ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## జిల్లా స్థాయి యువ ఉత్సవ్‌లో యువత పాల్గొనాలి

### -డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్



**ములుగు ప్రతినిధి, (నినాదం న్యూస్):** ఏటూర్ నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 25న నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ తెలిపారు. గురువారం యువజన ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లా డుతూ 25న ములుగు జిల్లాలోని యువతీ యువకులకు వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. యం గ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సంస్కృతిక జానపద నృత్యం( గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచ ప్రాన్ అనే అంశంపై పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంద ని. అయితే గ్రూప్ ఫోక్ డాన్స్, ఫోటోగ్రఫీ కాంపిటీషన్ లో పంచ్ ప్రాన్ అంశం వర్తించదన్నారు. ఉత్సాహమైన ఫోటోగ్రాఫర్లు అదే రోజు తమ చరవాణి, తెచ్చుకున్న మొబైల్ కెమెరాలతో పోటీ ప్రదేశంలో ఇచ్చిన థీమ్స్ ని ఫోటోలు తీసి చూపించడం జరుగుతుందని. దానిని వివరించాల్సి ఉంటుందన్నారు. గ్రూప్ ఫోక్ డాన్స్ లో కనీసం పదిమంది ఉండాలని, సైన్స్ మేల గ్రూప్ లో అత్యధికంగా 5 మంది మాత్రమే కలిగి ఉండాలన్నారు.

## జాటోత్ టాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలి

### - మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** తెలంగాణ విముక్తి కోసం జరిగిన పోరాటంలో జనగామ కేంద్రంగా ధర్మాపురం మొండ్రాయి దేవరుప్పుల మాదాపురం పాలకుర్తి రామవరం ప్రజలను ఏకం చేసి సాయుధ పోరాటం నడిపిన గిరిజన లంబాడి ముద్దు బిడ్డ జాటోత్ తాను నాయక్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ప్రతిష్టించాలని మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్ డిమాండ్ చేశారు. గురువారం టాను నాయక్ 76వ వర్ధంతిని పురస్కరించుకొని హనుమకొండ ఏకశిలా పార్క్ వద్ద ఉన్న టాను నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధుడికి దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని, ప్రభుత్వాలు ఎన్ని మారిన టాను నాయక్ పోరాటాన్ని వారి చరిత్రను విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర కులాల వారు తుపాకీ గొట్టానికిని ఎదురొచ్చి ప్రాణాలు కోల్పోయిన వారు మాత్రం ఈనాడు తెలంగాణ స్వతంత్ర పోరాటయోధులుగా కీర్తింపబడుతున్నారని, తమ ప్రాణాలను పణంగా పెట్టి సాయుధ పోరాటం నడిపి అనేక గ్రామాలను కాపాడిన గిరిజన ముద్దుబిడ్డకు దక్కాల్సిన గౌరవం మాత్రం దక్కడం లేదన్నారు. నాటి సాయుధ పోరాటంలో నాయకులుగా అగ్రవర్ణాలే ఉండటంతో గిరిజన బిడ్డకు చరిత్రలో స్థానం ఇవ్వలేదన్నారు. 75 సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు సైతం గిరిజనుల పట్ల తీవ్ర వివక్షతను కొనసాగిస్తూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే టాను నాయక్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, అధికార పార్టీతో సహా ప్రతిపక్షాలు కమ్యూనిస్టు పార్టీలు ప్రజాసంఘాలు, టాను నాయక్ పోరాట చరిత్రను స్మరించుకొని వారికి నివాళులర్పించాలని ఆయన హితవు పలికారు. అలా చేయకపోతే 50 లక్షల లంబాడి గిరిజనుల దృష్టిలో దోషులుగా నిలబడక తప్పదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఈరమ్మ గోపి సింగ్ నాయక్, పోరిక అర్పిత, గిరిజన ఐక్యవేదిక సమన్వయకర్త జాటోత్ కిషన్ నాయక్, బంజారా అసోసియేషన్ అధ్యక్షులు వివిఎన్ నాయక్, జాటోత్ ధర్మానాయక్, లావుడియా రాజు నాయక్, జవహర్ లాల్, వంకుడోత్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకోండి

### -యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేష్

**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 20, నినాదం న్యూస్.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకంతో యువతి యువకులు బాసట అవుతుందని, జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ ఇరికి మహేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పథకం అమలుకు సహకరించిన, ఐటి పరిశ్రమల శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కి రామగుండం శాసన సభ్యులు, రాజ్ ఠాగూర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇరికి మహేష్ మాటాడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేసుంది. 04 లక్షల వరకు అర్థక సహయం ఆయా కార్పొరేషన్ల ద్వారా అమలు జరుగుతుంది. జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తూ, దరఖాస్తులు ఏప్రిల్ 06 నుంచి మే 31 వరకు పరిశీలించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న లబ్ధి దారుల జాబితా ప్రకటించడం జరుగుతుంది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళిత నాయకుల పాలాభిషేకం



**ధర్మారం మార్చి 20 (నినాదం న్యూస్):** ఎస్సీ వర్గీకరణ తెలంగాణ అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం పొందినంద శుభ సందర్భంగా ఈరోజు కొత్తూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరుపున మందకృష్ణ మాదిగ మరియు సీఎం రేవంత్ రెడ్డి మరియు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కంపెల్లి పోచయ్య మరియు నెరువట్ల మల్లయ్య ఆలిండియా అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు చొప్పదండి మల్లయ్య ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెరువట్ల అభిలాష్ ప్రధాన కార్యదర్శి నేరువట్ల అజయ్ మరియు దళిత సంఘం నాయకులు నేరువట్ల మధు మరియు నేరువట్ల రవి , నేరువట్ల నర్సయ్య, నెరువట్ల ప్రవీణ్, కల్వల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగ నియామక పత్రాల అందజేత



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 20, నినాదం న్యూస్.**
జిఎం కార్యాలయం నందు కారుణ్య నియామకాలలో భాగంగా చనిపోయిన /మెడికల్ ఇన్ వ్యాలీడేషన్ అయినటువంటి 11 మంది మాజీ ఉద్యోగుల వారసులకు ఈరోజు ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వారికి ఆర్జీ-2 ఏరియాలో పోస్టింగ్ ఇస్తూ ఆర్డర్స్ అందజేయడం జరిగింది. వారసత్వంగా మీ తల్లిదండ్రులు అందించిన ఈ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గైరుహాజరు లేకుండా మంచి క్రమశిక్షణతో సీనియర్ ఉద్యోగుల సూచనలు, అధికారుల ఆదేశాలను పాటిస్తూ రక్షణతో పని చేయలనీ ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు, డిజీఎం (పర్సనల్) %ఽ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, పర్చేజ్ అధికారి పండరీనాథ్, డివైపిఎం వంశీధర్ మరియు మాజీ ఉద్యోగుల వారసులు తదితరులు పాల్గొన్నారు.


NINADAM CINEMA



# బ్రిటన్ పార్లమెంట్ పురస్కారం మరువలేనిది

**- సోషల్ మీడియా వేదికగా ఆనందం పంచుకున్న చిరు**

బ్రిటన్ పార్లమెంటు-లోని హౌస్ ఆఫ్ కామన్స్‌లో తనకు జరిగిన సత్కారంపై చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. ఈ ఆనందం గురించి చెప్పేందుకు మాటలు సరిపోవంటూ.. తన ప్రయాణంలో భాగమైన కుటుంబ సభ్యులు, అభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. యూకే పార్లమెంట్ సభ్యులు, మంత్రులు, దౌత్యవేత్తలు, ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో.. నన్ను సత్కరించినందుకు హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది. 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం నేను అందుకోవడం సంతోషంగా ఉంది. ఈ గౌరవం నన్ను మరింత ఉత్సాహంగా ముందుకెళ్లేలా చేస్తుందని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా సినీ రంగానికి, సమాజానికి చిరంజీవి చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకు 'బ్రిడ్జ్ ఇండియా' సంస్థ జీవిత సాఫల్య పురస్కారం అందజేసింది. టాలీవుడ్ నిర్మాణ సంస్థ యువీ క్రియేషన్స్, 'విశ్వంభర' చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపాయి. వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో చిరంజీవి నటిస్తున్నారు.




## జాక్ చిత్రం నుంచి
# కిస్ సాంగ్ విడుదల

**- బొమ్మరిల్లు భాస్కర్ దమ్మున్న దర్శకుడన్న సిద్ధూ**

సిద్ధు జొన్నలగడ్డ కథానాయకుడిగా.. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'జాక్' . వైష్ణవి చైతన్య కథానాయిక. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మాణంలో ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలోని కిస్ సాంగ్‌ను గురువారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆసక్తికర విషయాలు పంచుకుంది. ప్రతి మనిషికి ఒక గోల్ ఉంటుంది. దాన్ని ఎలా సాధిస్తామనేది ముఖ్యం. అదే ఈ సినిమాలో చూపించారు. ఆడియన్స్‌కు వినోదాన్ని పంచడమే మా ముఖ్య ఉద్దేశం. 'ఆరెంజ్' సినిమాలో ఒక పాత్రలో నటించాను. ఇన్నేళ్ల తర్వాత బొమ్మరిల్లు భాస్కర్‌తో పని చేయడం అప్పటి రోజుల్ని గుర్తు చేసిందని సిద్ధూ జొన్నలగడ్డ అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ప్రతి హీరో కెరీర్‌లో ఒక ప్రత్యేక పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. నా కెరీర్‌కు టిల్లు పాత్ర అలా గుర్తుండిపోతుంది. రామ్‌చరణ్‌తో కలిసి 'ఆరెంజ్' సినిమాలో నటించాను. భవిష్యత్తులో అవకాశం వస్తే కచ్చితంగా చేస్తాను. ఆయనంటే నాకు చాలా ఇష్టం. నేను దర్శకుడి ప్రతిభ చూస్తాను. ఆయన హిట్ సినిమాలు తీస్తున్నారా, లేదా అని నేనెప్పుడూ ఆలోచించలేదు. బొమ్మరిల్లు భాస్కర్ తీసిన ప్రతి సినిమా కొత్తగానే ఉంటుంది. ఆ నమ్మకంతోనే ఈ సినిమా చేశానని అన్నారు.

# తమన్‌ను అన్ ఫాలో అవుతున్న చరణ్

**- అదంతా ఉత్తిదే అని తేల్చిన రామ్‌చరణ్**



స్టార్ హీరో రామ్ చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో అయ్యారనే వార్త రెండు రోజుల నుంచి వైరలవుతోన్న విషయం తెలిసిందే. తాజాగా దీనిపై చరణ్ టీమ్ ఓ ఆంగ్ల మీడియాకు క్లారిటీ ఇచ్చింది. ఆ వార్తల్లో నిజం లేదని వెల్లడించింది. రామ్‌చరణ్ మొదటినుంచి సోషల్ మీడియాలో తక్కువ మందిని మాత్రమే ఫాలో అవుతున్నారు. ఆయన కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఆయన ఫాలో అయ్యే వారిలో ఉంటారు. చరణ్ సంగీత దర్శకుడు తమన్‌ను అన్‌ఫాలో అయ్యారనే వార్తల్లో నిజం లేదని తెలిపింది. దీంతో ఈ రూమర్స్‌కు చెక్ పడింది. అసలేం జరిగిందంటే.. ఇటీవల తమన్ ఓ ఇంటర్వ్యూలో 'గేమ్ ఛేంజర్' పాటల వ్యూస్ గురించి మాట్లాడారు. యూట్యూబ్‌లో ఈ పాటలకు ఎక్కువ వ్యూస్ రాలేదన్నారు. 'గేమ్ ఛేంజర్' పాటలు అనుకున్న మేర అంచనాలను చేరుకోలేకపోయాయి. ఎందుకంటే అందులోని ఏ పాటలోనూ హుక్ స్టెప్ లేదు. దీంతో ఆడియన్స్‌కు రీచ్ కాలేదు. 'రా మచ్చా..', 'నానా హైరానా', 'జరగండి జరగండి..' ఈ పాటల్లో ఒక్క దాంట్లో కూడా హుక్ స్టెప్ లేదు. అందుకే వ్యూస్ రాలేదు. ఒక్క పాటలో మంచి స్టెప్ ఉంటే ప్రేక్షకులు దానికి కనెక్ట్ అవుతారని అన్నారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి.

## మాతృత్వపు మాధుర్యం
# ఆస్వాదిస్తున్నా

**తల్లిగా షూటింగ్‌లో పాల్గొనడం సవాలే అంటున్న దీపిక**



బాలీవుడ్ నటి దీపికా పదుకొణె గతేడాది ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. తన బిడ్డతో కొంతకాలంగా సరదాగా గడిపిన దీపికా తిరిగి షూటింగ్‌లలో పాల్గొనేందుకు సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో తల్లిగా తన కుమార్తెతో సమయం గడపడం, చిత్రీకరణలో పాల్గొనడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఒక తల్లిగా చిత్రీకరణలో పాల్గొనడం అనేది ఎప్పుడూ సవాలే. ప్రస్తుతం నేను నా జీవితంలో మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తున్నాను. ఇకపై షూటింగ్‌లలో పాల్గొనేందుకు సిద్ధమవ్వాలి. నా కుమార్తెకు తల్లిగా నా బాధ్యతలను నిర్వర్తిస్తూనే చిత్రీకరణల్లో పాల్గొనాలి. ఈ విషయంలో సలహాలు ఇచ్చేందుకు ఎంతోమంది మహిళలు ఉన్నారని నాకు తెలుసు. కానీ, ఇది నాకు అతిపెద్ద సవాలుగా కనిపిస్తోంది. దీన్ని ఎలా ఎదుర్కోవాలో ఆలోచిస్తున్నాను. కచ్చితంగా దీన్ని ఎదుర్కొంటాననే నమ్మకం నాకు ఉంది. మాతృత్వం అనేది గొప్ప అనుభూతి. ఇది నేను ఎంచుకొనే సినిమాలపై ప్రభావం చూపుతుందని నాకు తెలుసు. నేను తల్లి కాకముందు కూడా సినిమాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకున్నాను. ఇకపై కూడా అలానే తీసుకుంటాను' అని దీపికా చెప్పారు. దీపికా చివరిసారిగా 'సింగం అగైన్' లో శక్తిమంతమైన పాత్రలో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు- గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.

## రజనీ స్ఫూర్తితో
# లూసిఫర్‌లో సన్నివేశం




మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'లూసిఫర్2: ఎంపురాన్. పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ముస్తాబవుతోంది. 2019లో విడుదలై బ్లాక్‌బస్టర్ సొంతం చేసుకున్న 'లూసిఫర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. తాజాగా 'లూసిఫర్'లోని ఓ సన్నివేశం గురించి పృథ్వీరాజ్ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. లూసిఫర్' సినిమా మొత్తానికి మోహన్‌లాల్ ఎంట్రీ సన్నివేశం హైలైట్‌గా నిలిచింది. ఆ సన్నివేశానికి రజనీకాంత్ స్ఫూర్తి అని దర్శకుడు తెలిపారు. 'మోహన్‌లాల్ అంటే ఎవరో చెప్పడానికి లూసిఫర్‌లో ఒక్క సన్నివేశం సరిపోతుంది. ఆ ఎంట్రీ సీన్ మొత్తాన్ని రజనీకాంత్ గురించి విన్న కథను స్ఫూర్తిగా తీసుకొని తెరకెక్కించాను. రజనీ నివాసం ఉండే పోయెస్ గార్డెన్ వీధిలో ఎప్పుడూ ఎలా ఉంటుందో ఒక వార్తా కథనంలో చదివాను. ఆ కథనాన్ని చదివిన తర్వాత రజనీకాంత్‌ని స్ఫూర్తిగా తీసుకొని ఒక సీన్ రాశాను. అదే మోహన్‌లాల్ ఎంట్రీ- సీన్. సినిమాలో దానికి మంచి ఆదరణ లభించిందని చెప్పారు. రజనీకాంత్‌కు పృథ్వీరాజ్ వీరాభిమాని అని తెలిసిందే. గతంలోనూ ఎన్నో సందర్భాల్లో రజనీకాంత్‌పై తనకున్న అభిమానాన్ని వ్యక్తంచేశారు. 'లూసిఫర్ 2' -ట్రైలర్‌ను కూడా ఆయన మొదట రజనీకాంత్‌కు చూపించారు. రజనీ ఈ ట్రైలర్ చూసి తననెంతో ప్రశంసించారని ఆ మాటలు ఎప్పటికీ మర్చిపోలేనని ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. తాను రజనీ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నట్లు- చెప్పారు. ఒకసారి ఆ అవకాశం వచ్చినా డేట్స్ సర్దుబాటు- చేయలేక డైరెక్ట్ చేయలేకపోయినట్లు- తెలిపారు.

# బాలీవుడ్‌కు ఫిక్స్ అయిన తాప్సీ



సొట్ట బుగ్గల సుందరి తాప్సీ పన్నుకు యాక్టింగ్ లైఫ్, కెరీర్ ఇచ్చిందే సౌత్ ఇండస్ట్రీ. ముఖ్యంగా టాలీవుడ్ ఆమెకు స్టార్డ్‌డమ్ ఇచ్చింది. ఝుమ్మంది నాదంతో ఎంట్రీ ఇచ్చిన ఈ ఢిల్లీ డాల్ ప్రభాస్, ధనుష్, వెంకటేశ్, గోపీచంద్, రవితేజ, మోహన్‌లాల్, అజిత్ లాంటి సౌత్ స్టార్లతో జోడీ కట్టింది. అంతలో బాలీవుడ్ రమ్మంటే అక్కడకు వెళ్లిపోయింది. ఇక అప్పటి నుండి మేడమ్‌లో ఒరిజినాలిటీ- బయటకు వచ్చింది. నార్త్ బెల్ట్‌కు వెళ్లి టాలీవుడ్‌పై నోరు పారేసుకోవడంతో స్టార్స్‌తో నటించే ఛాన్స్ పోగొట్టు- కున్నట్లయ్యింది. బాలీవుడ్ వెళ్లాక లేడీ ఓరియెంట్ చిత్రాలతో పాపులర్ అయ్యింది తాప్సీ. పింక్, నామ్ షబానా, తప్పడ్, హసీనా దిల్ రుబా, బద్లా లాంటి సినిమాలో ఆమె ఇమేజ్ ఎక్కడికో వెళ్లిపోయింది. ఈ మధ్యలో తెలుగులో సినిమాలు చేసింది కానీ అవి పెద్దగా ఆడలేదు. ఆనందో బ్రహ్మ తర్వాత చేసిన ఏ తెలుగు సినిమా హిట్ కాలేదు. 2022 తర్వాత మిషన్ ఇంపాజిబుల్ చేశాక టాలీవుడ్ వైపు తొంగి చూడలేదు సొట్టబుగ్గలసుందరి. పూర్తి సేవలు బీటౌన్‌కే అందిస్తోంది. కెరీర్ స్టార్ట్ చేసిన దశాబ్దం దాటిన నార్త్ బెల్ట్‌లో త్రీ ఖాన్స్‌లో కేవలం షారూఖ్‌తో జోడీ కట్టింది తాప్సీ. సీనియర్ల కంటే జూనియర్లే బెటర్ అనుకుందేమో ఎక్కువగా యంగ్ హీరోలతో యాక్ట్ చేసింది. ప్రస్తుతం ఆమె చేతిలో రెండు ప్రాజెక్టులున్నాయి. ప్రతీక్ గాంధీ సరసన హో లడకీ హై కహాన్. ఇస్వాక్ సింగ్‌తో గాంధారీ చేస్తోంది బ్యూటీ. రీసెంట్లీ- గాంధారీ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. త్వరలో నెట్ ఫ్లిక్స్‌లో ప్రసారం కానుంది. మరీ బాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న తాప్సీ.. ఇక టాలీవుడ్ కు టాటా చెప్పేసినట్లేనా..అన్న ప్రచారం సాగుతోంది.

# బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కేసు..

## రీతూ చౌదరి విచారణ



డబ్బులకు ఆశపడి బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్స్ మెడకు కేసుల ఉచ్చులు బిగుసుకుంటున్నాయి. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన పలువురు తెలుగు ప్రముఖ నటులు, ఇన్ఫ్లుయెన్సర్స్ పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో కేసులు నమోదుకాగా.. వారంతా విచారణను ఎదుర్కొంటున్నారు. కాగా గురువారం నటి విష్ణుప్రియను పంజాగుట్ట పోలీసులు 3 గంటలపాటు విచారించగా.. అనంతరం మరో యూట్యూబ్ స్టార్ రీతూ చౌదరీని పోలీసులు విచారించారు. విచారణ అనంతరం రీతూ చౌదరీ ఓ వీడియోను విడుదల చేశారు. తెలిసో తెలియకో తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి తప్పు చేశానని ఒప్పుకున్నారు. అయితే అవన్నీ గతంలో చేశానని.. బెట్టింగ్ యాప్స్ ను ఎవరూ నమ్మకండి అంటూ చెప్పింది. వాటిని నమ్మి ఎవరూ డబ్బులు మోసపోవద్దని రీతూ వీడియోలో పేర్కొంది. కాగా ప్రముఖ నటులు, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్స్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఫణీంద్ర శర్మ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు 11 మంది సెలెబ్రెటీలపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో తవ్విన కొద్దీ మరింతమంది టాలీవుడ్ టాప్ హీరోలు, హీరోయిన్ల పేర్లు బయటికి వస్తున్నాయి. కాగా వీరందరికీ పోలీసులు నోటీసులు పంపేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం.


# నిహారిక కొణిదెల రెండో సినిమా..



ఎవరికైనా విజయం గొప్ప ఉత్సాహాన్ని ఇస్తుంది. అయితే ఆ విజయానికి పొంగిపోకుండా మరింత క్రమశిక్షణతో, నిబద్ధతతో ముందుకు సాగాల్సి ఉంటుంది. విజయం ఇచ్చిన ఊపుతో తడబడకుండా ఆచితూచి అడుగులు వేయాలి. నాగబాబు కుమార్తె నిహారిక కొణిదెల కూడా ఇప్పుడు అదే పనిచేస్తోంది. గత యేడాది ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రం చక్కని విజయాన్ని అందుకుంది. అంతేకాదు... చిన్న చిత్రాల నిర్మాతలలో కొత్త ఆశలు రేపింది. ఆ వెనుకే వచ్చిన 'ఆయ్' చిత్రమూ మంచి విజయాన్ని అందుకోవడంతో ఆ బాటలో మరిన్ని చిన్న చిత్రాలు జనం ముందుకు వచ్చాయి. 'కమిటీ కుర్రోళ్ళు' విజయం ఇచ్చిన స్ఫూర్తితో నిహారిక కొణిదల మరో సినిమాకు త్వరలోనే శ్రీకారం చుట్టబోతోంది. ఈ సినిమా ద్వారా ఆమె మానస శర్మ ను వెండితెరకు పరిచయం చేయనుంది. ఇప్పటికే మనస శర్మ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లోనే 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' అనే వెబ్ సిరీస్ ను డైరెక్ట్ చేసింది. ఇది జీ 5లో స్ట్రీమింగ్ అయ్యింది. అలానే మానస శర్మ రూపొందించిన 'బెంచ్ లైఫ్' వెబ్ సిరీస్ సోనీ లివ్ లో వచ్చింది. ఈ రెండు కూడా మేకర్ గా ఆమెకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాయి. దాంతో మానస శర్మతోనే నిహారిక కొణిదల తన రెండో సినిమాను నిర్మించబోతోంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్ లో 3వ ప్రాజెక్ట్ గా రాబోతున్న మరిన్ని వివరాలను త్వరలోనే తెలియచేయనున్నారు.

# ఆర్టీసీ బస్సులో జాతిరత్నాలు బ్యూటీ

**- ఆమెను అలా చూస్తే జనాలు ఊరుకుంటారా..**



ఫరియా అబ్దుల్లా.. పేరు చెబితే గుర్తు రాకపోవచ్చు కానీ జాతి రత్నాలు చిట్టి అంటే మాత్రం గుర్తుపట్టని వారు ఉండరు. జాతి రత్నాలు సినిమాలో పద్ధతిగా అమాయకంగా కనిపిస్తూ ప్రేక్షకులు దగ్గరైంది ఈ బ్యూటీ. మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ఈ చిత్రంలో కోర్టులో వాదిస్తూ సీరియస్ సీన్లను సైతం కామెడీగా చేసి కడుపుబ్బా నవ్వించింది. ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ గా నిలిచినా ఆ తరవాత మాత్రం పెద్దగా అవకాశాలు రాలేదు. జాతి రత్నాలు తరవాత ఫరియా బంగార్రాజు, లైక్ షేర్ సబ్ స్క్రైబ్, రావనాసుర, ఆ ఒక్కటీ అడక్కు సినిమాలతో పాటూ గతేడాది మత్తువదలరా సినిమాలోనూ నటించింది. కానీ ఈ సినిమాలలో ఒక్కటి కూడా ఆశించిన విజయం సాధించలేదు. దీంతో చిట్టికి జాతిరత్నాలు తప్ప మరో సూపర్ హిట్ సినిమా లేకుండా పోయింది. సినిమాల్లో పెద్దగా అవకాశాలు లేకపోయినా ఫరియా మాత్రం ఎక్కడా తగ్గటం లేదు. సోషల్ మీడియా ద్వారానో టీవీ షోల ద్వారానో ప్రేక్షకులకు దగ్గరగానే ఉంటోంది. అంతే కాకుండా ఎక్కడ కనిపించినా జాతిరత్నాలు సినిమాలో చేసినట్టుగా సందడి సందడిగానే కనిపిస్తుంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741